బెదిరిన మనుషులు

(నవల)



రచన :
టి. వి. శంకరమ్

ప్రకాశకులు :
వరూథినీ గ్రంథమాల
95, ట్రస్టుపురము, కోడంబాకమ్
మద్రాసు-24

ప్రథమ ముద్రణము
1000 ప్రతులు
డిసెంబరు, 1959

వెల రు. 2-50

హిందీ ప్రచార ప్రెస్, మద్రాసు-17

III IPLA123B160

పరిచయం

"టి. వి. శంకరమ్" ఎవరని కొంతమంది అడిగారు. అది నా మారు పేరని కొందరు అనుకుంటున్నారు. సాహిత్యం రచించటం "హాబీ"గా ఉన్న ఈ దేశంలో, పబ్లిషర్లు నమూనా కాపీలుకూడా గ్రంథకర్తలకు పంపటానికి బద్ధకించే ఈ కాలంలో ఏ రచయిత కూడా మారుపేరు పెట్టుకో వసరం లేదు. అందుచేత "టి. వి. శంకరమ్" నా మారుపేరు కాదు; ను సృష్టించిన ఒక పాత్ర.

పాత్రలను ఎందుకు సృష్టిస్తామో అది మా యిష్టం! వాటిచేత మా యిష్టం వచ్చిన పని చేయించటం మా జన్మహక్కు. అనేకమంది తాము సృష్టించిన పాత్రలను కథానాయకులుగా పెట్టి, కథలూ, నవలలూ చెప్పిస్తారు. నేను టి. వి. శంకరమ్‌చేత కథలూ, నవలలూ రాయిస్తున్నాను; అంతే తేడా!

అయితే తాము సృష్టించిన పాత్రలు ఏనాడూ తమను సృష్టించిన వారి అదుపాజ్ఞల్లో ఉండవు—ఈ సంగతి ప్రతి కథకుడికీ తెలుసు. "డిటెక్టివ్ కేయాస్" అనే వెర్రివాడి కథలు రాయటానికి పుట్టిన టి. వి. శంకరమ్ అక్కడితో ఆగిపోక "కేయాస్" వంటి ఇతర అస్వాభావిక పాత్రలను పరుకువచ్చి పెద్ద కథలు రాస్తున్నాడు. సీతప్పా, సత్యమూ, సోమిదేవమ్మా మొదలయిన "బెదిరిన మనుషులు" అటువంటి పాత్రలే. అందుచేత ఈ ఈ నవలలోని పాత్రలు కేవలం కల్పితాలని వేరే చెప్పనవసరంలేదు—మీదు మిక్కిలి అవి ఒక పాత్ర కల్పించిన పాత్రలు; అందుచేత నిజమైన మనుషులకు కట్టుకథల్లో పాత్రలు ఎంత విలక్షణంగా ఉంటాయో, వాటికి ఈ పాత్రలు అంత విలక్షణంగా ఉంటాయి.

టి. వి. శంకరమ్ రచనలు నచ్చనివాళ్ళ కొక్క విషయం మనవి చెయ్యాలి. ఇతడిమీద నా కెటువంటి అధికారమూ లేదు. ఇతడికి దొరికే పాత్రలు నేను సామాన్యంగా ఏరుకునేవి కావు; చాలాచోట్ల ఇతడి భాష కూడా నాది కాదు. అందుచేత టి. వి. శంకరమ్ దోషాలు చూసి నన్ను నిందించకండి. అతడికి ఖ్యాతి వస్తే నేనందులో వంతు కోరను. ఇది అభాంష విరక్తి కాదనుకుంటాను.

"బెదిరిన మనుషులు" నాలుగేళ్ళక్రితం, "తెలుగు స్వతంత్ర" మద్రాసునుంచి ప్రచురిత మవుతున్న కాలంలో, అందులో సీరియల్‌గా వచ్చింది. ఇప్పుడు దీనికి అట్టమీది బొమ్మ వేసి ఇచ్చిన "బాపు" గారి నేనెంతో కృతజ్ఞుణ్ణి.

—కొడవటిగంటి కుటుంబరావు

సీతప్ప మార్కెట్టునుంచి రొప్పుతూ వచ్చి, వరండా మెట్ల మీద కాలు పెడుతూనే తన నీడ చూసుకుని దడుసుకున్నాడు.

ఆయనను ఎప్పు డెవరు చూసినా తొందర పనిమీద ఉన్నవా డల్లే కంగారుగానే కనిపిస్తాడు. ఎవరో తరుముతున్నట్టు ఆయన మనస్సు ఎప్పుడూ దౌడుమీద ఉంటుంది. అందుచేత ఆయనను ఇంట్లోగాని, బయటగాని స్థిమితంగా ఉండగా చూసినవారు లేరు. పొద్దున్నే లేవగానే ఆయనకు ఆఫీసు జ్ఞాపకం వస్తుంది. ఏరోజు కారోజు ఆయనకు ఆఫీసుకు పోలేనేమో నన్న భయమే:

టైముకు ఆఫీసుకు పోకపోతే ఇంకేమన్నా ఉందా? చయనుల్ని చూడరాదూ? రోజువిడిచి రోజు ఆఫీసుకి ఆలస్యంగా వస్తాడు. ఒక రోజు యజమాని అడిగాడు, "ఏమండీ చయనులుగారూ, అందరూ ఆఫీసుకు వేళకు వస్తారే, మీ రెందుకు రాలేరు?" అని.

"సంసారం గదండీ? పిల్లలు గలవాణ్ణి! ఇల్లంతా ఒక్కత్తె చూసుకోవాలి. వేళకు తిండి వండలేకపోతుంది!" అన్నాడు చయనులు: ఎంత తప్పూ! యజమానితో అనవలసిన మాటేనా?

"అదేమిటయ్యా? అయితే సంసారమే చూసుకోరాదూ? ఈ ఉద్యోగం దేనికి?" అని యజమాని ఫెడీమని అడిగేశాడు. అడగడూ మరీ? వంట వేళకు అవుతుంది, కాదు! ఆ పూటకు తిండిగీత లేదనుకుని వెళ్ళవలసిందే గాని, ఆఫీసుకు ఆలస్యం కావటమా?

ఆపాటి చయనులు గ్రహించలేకపోయాడు. అందుకే అతని ఉద్యోగం పోయింది. అంతకు మునుపు అయిందేదో అయింది, యజమాని హెచ్చరించినాక కూడా చయనులు ఆఫీసుకు వేళకు రాలేక పోయాడు. శానా తప్పు!

తరువాత, "ఏమిటండీ, చయనులుగారూ, అలా చేశారూ?" అని అడిగితే, "చావనా? అసలే ఒంటిపూట భోజనం! ఉదయం రెండు మెతుకులు నోట వేసుకోకుండా వచ్చి ఏం పని చేస్తాను? ఇచ్చే అర్వై అయిదు రూపాయల్లో కాఫీహోటళ్ళకు కూడా ఎక్కడ పొయ్యను?" అన్నాడు. నిజమే, కాని ఇప్పు డేమయిందీ? ఆ ఉద్యోగం కాస్తా పోతే అసలుకే మోసం రాలా?

సీతప్ప ఒక్క రోజు ఆఫీసుకు ఆలస్యం కాలేదు. ఒక్క రోజు సెలవు పెట్టలేదు. యజమాని చాలసార్లు అన్నాడు, "సీతప్పగారూ, అందరూ మీలాగా ఆఫీసుకొస్తే ఎంత బాగుండును!" అని.

"చిత్తం, చిత్తం! తప్పుతుందాండి మరి? ఎంత పని, ఏమిటి కథ! అందరూ సరిగా వేళకు రావటం, వేళకు పోవటం ఉంటేనే మరి ఆఫీసు అందం, ఆఫీసు చందం—"

"ఈ వేళకులేచిపరుగెత్తేవాళ్ళన్నా నాకు చెడ్డ మంట! పని పూర్తిచేసుకుని నిశ్చింతగా వెళ్ళాలి. నాలుగు డబ్బులు వచ్చే పని ఇక్కడుందిగాని ఇంటిదగ్గర కాదుగా? ఓగంట ఆలస్యంగా వెళితే కొంప మునిగిపోయే దేముందీ? చక్కగా పని పూర్తి చేసుకుని ఆడుతూ పాడుతూ పోవచ్చునే!" అన్నాడు యజమాని.

"తమరు సెలవిచ్చినట్లు, పని అన్నతరువాత పనే! అవసర మయితే తెల్లవార్లూ ఆఫీసులో ఉండయినా పని ముగించుకుని ఇంటికి పోవటమే మంచిది. పని పేరపెట్టటమంటే నాకు మహా చిరాకులెండి!" అన్నాడు సీతప్ప.

యజమాని మెచ్చుకున్నదగ్గర్నించీ సీతప్పకు ఆఫీసుకు ఆలస్యమవుతానేమోనన్న దడ మరింత జాస్తి అయింది. లేచింది మొదలు గడియారం చూసుకుని, "అమ్మో! అప్పుడే ఆరూ ఇరవయ్యే? ఏమేవ్, వేగిరం! వేగిరం!...అప్పుడే ఏడే? ఏమేవ్, పొయి రాజేశావుగదా? బయటికి పోవలసిన పని ఉంటే వేగిరం చెప్పు!" అని స్వగతంకాకుండా, ఇతరులతో మాట్లాడుతున్నట్టూ కాకుండా జంజాటన పడతాడు.

ఇంటో గడియారాన్ని చూస్తే సీతప్పకు గౌరవమేగాని, దానికి ఆయనమీద కొంచెమైనా గౌరవం లేదు. అది ఇప్పుడా, ఇరవై ఏళ్ళక్రితం, సత్యం ఏడాదివాడై ఉండగా కొన్న గడియారం. ఆడుతూనే ఉంది. కాని ఒక రోజు అయిదు నిమిషాలు ముందు పోతుంది. ఒక రోజు పది నిమిషాలు వెనక్కు పోతుంది. ఒక రోజు అసలే ఆగిపోయింది. రామకోటి రాసుకుంటున్న సీతప్ప గడియారంకేసి చూసి ఎనిమిదింబావే అయిందని మళ్ళీ రాసుకోసాగాడు. మరో పేజీ పూర్తిచేసి గడియారంకేసి చూస్తే ఎనిమిదింబావే అయి ఉంది. సీతప్పకు కలిగిన గుండెదడ వర్ణనాతీతం! "ఏమేవ్? వంట అయిందిటే? ఒరే, సత్యం? గడియారం ఆగిపోయిందిరా! టైమెంతో? పది అయుండదుగదా కొంపతీసి? వేగిరం! వేగిరం!" అని తందనాలు తొక్కాడు. ఆ శ్రీరామచంద్రమూర్తి కరుణా కటాక్షంవల్ల ఆ రోజు ఆయన ఆఫీసుకు టైములో చేరగలిగాడు.

గడియారం మీద ఆధారపడటం అంత క్షేమం కాదని సీతప్ప నీడ చూసి టైము తెలుసుకోవటం అలవాటు చేశాడు. కాని అదేం కర్మో, ఆ నీడ ఎప్పుడు చూసినా ఉంటుందనుకున్నదానికన్నా పొట్టిగా ఉండటమూ, సీతప్ప దాన్ని చూసి ఉలిక్కి పడటమూ పరిపాటి అయింది.

సీతప్ప వరండా మెట్లమీద తన నీడను చూసుకుని, ఉలిక్కిపడి, "ఒరే, సత్యం! అప్పుడే ఏడున్నర అయిందిరోయ్!" అని కేక పెట్టాడు. ఆయన ఈ విధంగా కేక పెట్టడంలో ఏమీ అర్థం లేనట్టు పైవాడికి తోస్తుంది. కాని అది పూర్తిగా పొరపాటు. ఆ కేక పెట్టడంవల్ల తాను వచ్చినట్టూ, తొందరలో ఉన్నట్టూ తన భార్యకు తెలుస్తుంది. ఒకవేళ తన కొడుకు ఇంకా ఏడున్నరకాలేదనే భ్రమలో ఉంటే, ఆ భ్రమ వదిలించినట్టూ అవుతుంది, ఏడున్నర అయినందు వల్ల తనకన్న తన కొడుకుకే తొందర జాస్తి అని తన అంతరాత్మలో నమ్ముతున్నట్టూ అవుతుంది. ఇన్ని ప్రయోజనా లున్నాయి.

తనలో కలిగే వికారాలను ఇతరులలో చూసే అలవాటు సీతప్పకు మొదటినుంచీ ఉన్నది. ఎవరితోనైనా ఘర్షణపడి తనకు కోపం వచ్చినపుడు, "మీరు కొంచెం తొందరపడకండి! కాస్త నింపాదిగా మాట్లాడండి!" అంటాడు. అంతదాకా నింపాదిగానే మాట్లాడుతున్నవాళ్ళకు ఆ మాటతో చిర్రెత్తుకొస్తుంది. ఒకసారి సీతప్పగారి భార్య రావమ్మగారు వంటింటి గూట్లో దాచాననుకున్న పదణాలన్నర డబ్బులూ గూట్లో కనిపించకపోయేసరికి, "ఏవండీ, ఈ చిల్లర డబ్బులు మీరుగాని తీశారేవిటి?" అని అడిగింది.

"ఎంతా?" అన్నాడు సీతప్ప.

"ఎంతేం? పదణాలన్నరా!" అన్నదావిడ.

వెంటనే సీతప్ప దడదడలాడిపోతూ, "ఒసే, నువ్వు కంగారు పడకు! అవి ఎక్కడికిపోతై? ఎక్కడో ఉంటై! నే చెప్పాగా, నువేం కంగారుపడకు!" అంటూ మతిపోయి ఇల్లంతా తిరిగాడు. తరువాత అవి దేవుడిపెట్టెలో దొరికాయి. సీతప్ప తరహా అదీ!

ఒకవిధంగా ఆ మానవుడు అదృష్టవంతుడు. ఎందుచేతనంటే ఆయన భార్యా, కొడుకూ కూడా ఆయన రంగు మనుషులే. కాక

పోతే ఆయన చెవులకు వాళ్లు ఏనాడో పిడకలు కట్టి వుందురు! కాని ఆయన చేసుకున్న పురాకృత పుణ్యంచేత ఇంటి నాలుగు గోడలమధ్య ఆయనకు స్వక్షేత్రమూ, స్వజనమూనూ.

పొద్దున్నే లేచి ఆయన కంగారుగా, "ఏమేవ్, అయిదూ ఇరవై దాటిందేవ్?" అనగానే ఆ యిల్లాలు, "దాటిందా? నా యిల్లు బంగారంగానూ!" అనేది. తరవాత ఇంకో ముప్పావుగంటకు ఆ పెద్దమనిషి ఎందుకో తనకే తెలీకుండా, "ఏమేవ్, వేగిరం! వేగిరం!" అంటే ఆవిడ తడువుకోకుండా, "ఆ, వస్తున్నా! వస్తున్నా!" అనేది.

రావమ్మగారిలో వస్తుతహా దడా, కంగారూ, తత్తరబిత్తర ఉన్నదీ లేనిదీ చెప్పలేంగాని నిజమైన పతివ్రతలాగా, మంచి అద్దంలాగా ఆవిడ భర్తయొక్క దడనూ, కంగారునూ, తత్తరబిత్తరనూ చక్కగా ప్రతిబింబించేది. అంతవరకూ వా రిద్దరిది ఆదర్శప్రాయమైన దాంపత్యమే అనాలి.

కొడుకు సత్యనారాయణ వరప్రసాదుకూడా ఆ పొదలో పువ్వే. తండ్రికన్న ముప్ఫైనాలుగేళ్ళు చిన్నవాడైనందుకు, అతడు తన తండ్రిని పల్లవుల కాలపు శిల్పంకింద పరిగణించదలిస్తే అవకాశాలు లేకపోలేదు. కాని అటువంటివేమీ అతను వినియోగించుకొనే వాడు కాడు. అయిదేళ్ళ పిల్లాడప్పుడు తన తండ్రి సర్వజ్ఞత్వంలో ఎంత విశ్వాసం కనబరిచేవాడో ఇరవై ఒకటోయేట అంత విశ్వాసమూ కనబరుస్తూనే ఉన్నాడు.

ఇది కేవలం పురాకృత పుణ్యమే ననటానికి వీల్లేదు. ఎందుచేత నంటే తన కొడుకు తనవంటివాడే కావటానికిగాను సీతప్పగారు ఇరవైఏళ్ళ కృషి చేశారు. అడుగడుగునా, అవకాశం దొరికినప్పుడల్లా ఆయన, వాడు "అచ్చు" తానే అనే అభిప్రాయం వాడి

తలలో నాటాడు. జబ్బుల విషయం వస్తే, "వాడిది అచ్చు నా తత్వమే. ఏమీ తేడా లేదు. నాకూ ఇలాగే పప్పు పదార్థాలు పడవు. ఎంతసేపూ ఆకు కూరలూ అవీ చెప్పండి, ఎంత తిన్నా వికటించదు!" అనేవాడు. చదువు విషయం వస్తే, "అచ్చు నాలాగే, మిగిలిన సబ్జక్ట్సు ఏమి కానివ్వండి, లెక్కల్లో ఫస్టుమార్కు పడితీరవలసిందేనూ! తప్పితే సెకండ్ మార్కు! దానికి తగ్గటానికి వీల్లేదు," అనేవాడు.

కొడుకును పెంచటంలో సీతప్ప చూపిన ఓర్పు చాలమంది తండ్రులు చూపలేరు. ఏ పరీక్షలోనైనా తక్కువ మార్కులు వచ్చాయని చెబితే, "వారం రోజులు ఖాయిలా పడ్డావుకాదురా? అది దెబ్బ తీసింది! అంతకన్న మరేంలేదు. ఏమిటనుకున్నావో, ఒక్క క్లాసు మిస్‌చేస్తే చాలు ఆ ఎఫెక్టు మరిపోదు. ఈసారి పరీక్షలో ఈజీగా మేకప్ చేసేస్తావు! చెయ్యకపోతే అప్పు డడుగు!" అనేవాడు.

తండ్రికి అంతకన్న ఎక్కువ తెలుసుననే నమ్మకంతోబాటు, సత్యానికి ఆయన మాట నిజం చెయ్యాలని ఉబలాటం కూడా ఉండేది.

ఇన్నాళ్ళూ సీతప్ప అచ్చగా ఇదే పంపిణీమీద కొడుకును పెంచలేదు. క్రమక్రమంగా తన సర్వజ్ఞత్వం తన కొడుక్కు సంక్రమించనట్టు ఆయన గుర్తిస్తూ వచ్చాడు. తన కొడుకు పెద్దవాడవుతున్న సమయంలో వాడుకూడా తనకేదో తెలిసినట్టు చెప్పినప్పుడు సీతప్ప ఒక్కోసారి, "బాగా కనిపెట్టావురోయ్!" అనేవాడు. ఒక్కోసారి "వెర్రివాడా, అందులో అసలు కీలకం నువ్వింకా గమనించలేదు. అందులో రహస్యం ఏమంటే——" అని తనకు తెలిసినది చెప్పేవాడు. సత్యం ఇంకా పెద్దవాడయాక అదికూడా మానేసి వాడు చెప్పినది వేదవాక్యంగానే వినటం ప్రారంభించాడు.

కిందటేడే సత్యం బి. ఏ. పాసయ్యాడు. వెంటనే ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిలో పేరు ఇచ్చేశాడు. ఇవతల తండ్రికూడా సత్యం ఉద్యోగానికి ప్రయత్నాలు చేస్తూనేఉన్నాడు. కాని ఈ ప్రయత్నాలు ఫలించలేదు.

"ఉద్యోగాలు మాటలా? ఎంతమంది గ్రాడ్యుయేట్లు! ఎంత రద్దీ? నీ కెందుకూ? వాచ్‌మన్ కావాలని ఒక్క పేపర్లో వేసిచూడు, వందలు వేల సంఖ్యలో బియ్యేలు ఎగబడిపోతారంటే! అమ్మో, చాలా హార్డ్ డేస్! చాలా హార్డ్! ఎక్కడా ఉద్యోగమన్నది లేదు! జనం అల్లాడిపోతున్నారనుకో!" అనేవాడు సీతప్ప.

కాని సత్యానికి రెండు మూడు టెంపరరీ ఖాళీలు దొరికాయి. జీతం డబ్బులు కళ్ళచూశాడుకూడా.

ఇంతలో ఒక పత్రికాఫీసులో ఖాళీ ఉన్నట్టు తెలిసింది. సీతప్ప కాలు కాలిన పిల్లిలాగా తిరిగి అనేకమందిని చూశాడు.

"ఈ ఉద్యోగ మయితే మావాడుకూడా ఒక ఒడ్డున పడిపోడండీ? ఆ తర్వాత నేను హాయిగా కృష్ణా రామా అంటూ కూచోవచ్చు. మీరుకూడా వీలు చిక్కినపుడు ఒక మాట వెయ్యండి. పిల్లాడు మహా బుద్ధిమంతుడులెండి మరి. కూచోమంటే కూచుంటాడు, నుంచోమంటే నుంచుంటాడు. చిన్నప్పట్నించీ వాడి కిచ్చిన ట్రెయినిం గెటువంటిది? సామాన్యమయిందా? అబ్బో!" అన్నాడు.

ఎట్లాగైతేనేం సత్యానికి ఆ పత్రికాఫీసులో పని దొరికింది. సీతప్ప పెద్ద నిట్టూర్పు విడిచాడు.

"ఒరే, ఇక నీ చాకచక్యమంతా ఈ ఉద్యోగం నిలబెట్టుకోవటంలో ఉంది. ఓర్పు, అంతే! ఏమొచ్చేదిగాక, ఓర్చుకో! నిన్నెవరూ కదపలేరు. నోరు మంచిదైతే ఊరు మంచిదౌతుంది. అంతా మనలోనే ఉందనుకో! మనం ఒకరి జోలికి పోకపోతే ఒకరూ మన

జోలికి రారు. అంతే! మొదట్లో కొంచెం పని అర్థమయిందాకా కాస్త కంగారుగా ఉంటుంది. కాని నువ్వేమీ కంగారు పడకు! ఓర్పు, అంతే! తరువాత అంతా నీకే తెలిసిపోతుంది! పని దొరకటం మహా కష్టంసుమా! ఆ శ్రీరామచంద్రమూర్తి అనుగ్రహంవల్ల దొరికిం దనుకో," అని సీతప్ప, తన సంతోషమూ, జాగర్తా, తాత్వికదృష్టీ, కీడెంచి మేలెంచే మెళుకువా ఉట్టిపడేలాగ కొడుకును హెచ్చరించాడు.

కొడుక్కు ఉద్యోగం దొరకడంతో సీతప్ప ఇంటి ఆదాయం సగానికిపైగా పెరిగింది. కాని దానితోబాటే సీతప్ప కంగారు కూడా పెరిగింది. అదివరకు తన ఉద్యోగం ఒకటి పోతుందనే ఆయనకు భయం ఉండేది. ఇప్పుడు పోయే ఉద్యోగాలు రెండున్నాయి.

తన ఉద్యోగం పోతుందేమోనన్న భయం సీతప్పకు ఉద్యోగం దొరికిన మర్నాటినుంచీ ఉన్నది. నిజాని కిది ఆయన చేసే మొదటి ఉద్యోగం కాదు. చాలా ఉద్యోగాలు చేశాడు, పోగొట్టుకొన్నాడు. ఆయనకున్న ఒక్క గర్వమూ దేనికంటే ఒక్క ఉద్యోగం కూడా ఆయన తానైనై మానలేదు. ప్రతి ఉద్యోగంనుంచీ తీసేయించు కున్నాడు. చేసేచేసే ఉద్యోగం మానుకోవడం, ఎట్టి పరిస్థితులలో నైనా, అమిత అశుభమని ఆయన నమ్మకం. వాళ్లు తీసేస్తారూ, ఆ ధారి వేరు. దానికి మనము చెయ్యగలది కించిత్తు కూడా లేదు.

నిజంగా తనకు ఉద్యోగాలు పోయినప్పుడు సీతప్పకు పెద్ద కంగారు కలగలేదు. ప్రత్యక్షమైన ఆపదలను సహించడానికి అవసర మైన వేదాంతం ఆయన కున్నది; కాని ఊహించుకునే కష్టాలను తట్టుకొనే వేదాంతమే ఆయనకు లేదు. కేవలం తన ఎడతెరిపిలేని జాగ్రత్త వల్లనే తన ఉద్యోగం ఇంతకాలం దక్కినట్టూ, ఏ క్షణాన తాను కాస్త ఏమారినా అది పోయేట్టూ నమ్మినవాడులాగా ఆయన ప్రవర్తించేవాడు. అందుచేతే ఆయనకు ఉద్యోగం పోయిన బాధ

కంటె పోతుందన్న బాధ చాలాజాస్తిగా ఉండేది. ఈ కారణం చేతనే ఇంకెవరికి ఉద్యోగం పోయినా, పోయిందని తెలిసినా సీతప్పకు భరించనంత దడ పుట్టేది. " ఆ తీసేసినది నన్నే అయిఉంటే! అమ్మయ్యో, ఇంకేమన్నా ఉందా ?" అనుకునేవాడు.

దాదాపు ప్రతిరోజూ ఆఫీసుకు బయలుదేరుతూ, ఆఫీసులో అడుగు పెడుతూ, "దారితప్పి ఖర్మ కలిసిరాక ఇదే ఈ ఆఫీసులో నా ఆఖరు రోజయితే ?" అని అనుకునేవాడు. ఒక్కొక్కసారి ఈ ఆలోచన చిలవలూ పలువలూ వేసేది. తనను యజమాని పిలిచి నానా చీవాట్లూ పెట్టినట్టూ, తనను ఉద్యోగం నుంచి నిజంగానే తీసివేసినట్టూ అల్లుకునేవాడు. యజమానితో తాను అనదల్చుకున్న మాటలన్నీ కష్టపడి రిహార్సల్ చేసేవాడు. కొన్నికొన్ని వాక్యాలు కొట్టిపారేసి వాటి స్థానే ఇంకా మంచి వాక్యాలు-చచ్చేదాకా యజమాని మరిచి పోవడానికి సుతరామూ వీల్లేనివి-అల్లేవాడు. తాను చెప్పేమాటలలో ఉన్న నిండూ, నిబ్బరమూ, ఓర్పూ, గాంభీర్యమూ చూస్తే తనకే కళ్లు చెమ్మగిల్లేవి. కాని ఆ మాటలకు యజమాని కరిగేదీ, లేనిదీ చచ్చినా స్పష్టంగా తెలిసేదికాదు. ఇదిమాత్రం సీతప్ప చెప్పగలు-ఆ మాటలకు యజమాని కరగటమే జరిగితే మరి జన్మలో తనను ఆయన డిస్మిస్ చెయ్యడు, చెయ్యలేడు! అంతే!

సీతప్ప ఇటువంటి కలలు కంటూన్న తరుణంలో యజమాని వద్దనుంచి కబురు వచ్చినట్టయితే క్షణంపాటు నిలువునా కొయ్యబారి పోయేవాడు. తరువాత గుండె దడపట్టుకునేది. ఆ మీదట యజమాని తనతో నవ్వుతూ మాట్లాడితే సీతప్పకు కలిగే పరమానందం వర్ణనాతీతం! అప్పుడు యజమాని అనే ప్రతిమాటకూ చాలా ఉత్సాహంతో 'చిత్తం! చిత్తం!' అంటాడు. యజమాని ఎవరిమీదనన్నా ఆగ్రహంగా ఉన్నట్టు కనబడితే, సీతప్పకు అదే మనిషిమీద రెట్టింపు

ఆగ్రహం కలుగుతుంది; "నిజంగా, ఆ మనిషికి, అదేమిటో, కొంచె మన్నా జ్ఞానం లేదండీ! అసలామనిషి తీరే అంతండీ!" అంటాడు. యజమాని ఏ విషయమైనా సంకోచంగా, భయపడుతూ కనిపిస్తే, "మీరేం భయపడకండీ! అంతా సవ్యంగానే అవుతుందండీ! మేమంతా లేముటండీ-మీ ఉప్పు తింటూనూ? అలా ఒక్క నాటికి జరగనివ్వ మనుకోండీ!" అనేస్తాడు.

అటువంటి సమయాల్లోనే సీతప్పకు తన యజమానిలాటి ఉదారుడూ, దయామయుడూ, నౌకర్లపట్ల వాత్సల్యంగలవాడూ ప్రపంచంలో లేడన్న విశ్వాసం కలిగేది.

సీతప్ప యజమానిచేత ఎన్నడూ చివాట్లు తినలేదనికాదు, కాని అవి ఆయనకు ఉద్యోగధర్మంలో ఒక భాగంగా ఉండేవి. "సీతప్ప గారూ, ఖామందు మిమ్మల్నేదో కేక లేస్తున్నట్టున్నారే?" అని ఎవరన్నా అడిగితే, "పెద్దవాళ్లు అనటమూ, మనం పడటమూ ధర్మమేగదండీ?" అనేవాడు. యజమాని తనకన్న ఇరవైయేళ్ళు చిన్నవాడైనప్పటికీ, "అసలు వారి హృదయం నే నెరుగుదునుగా? అందులో కల్మషం ఏమీలేదు లెండి! ఎవరో ఏదో అంటారు. దాన్ని వారు అపార్థం చేసుకుని ఇలా చేస్తారు. నిజం నిలకడమీద తెలుస్తుంది. ఏదైనా దాగుతుందిగాని నిజం దాగదు సుమండీ! నన్ను గురించి ఆయన అపోహ పడ్డారన్న బాధ తప్ప విడిస్తే, ఆయన అన్నారని నాకే విచారమూ లేదు. ఎందుకూ విచారం? ఆయన మెచ్చు కున్నప్పుడు ఉబ్బి తబ్బిబ్బయ్యాం గనకనా? రెంటికీ అతీతంగానే ఉంచేనే మనిషి!" అని సీతప్ప తేల్చేవాడు.

తనను యజమాని ఎదురుగా తిడితే ఇంత నిశ్చలంగా ఉండ గలిగిన సీతప్ప, ఆ యజమానే ఇంకెవరి దగ్గిరో తనను విమర్శించినట్టు తెలిస్తే చాలు పిచ్చివాడులాగా అయిపోయేవాడు. ఏ పనీ చెయ్యా

లేక పోయేవాడు. తన సీటులో నిమిషంసేపు కూచోలేక పొయ్యే వాడు. యజమాని ఎదట పడడానికి ఏ అవకాశం దొరుకుతుందా అని చూసేవాడు, కాని ఎదటపడితే ఏం ముంచుతుందోనన్న భయంతో కూడా బాధ పడేవాడు. మళ్ళా యజమాని కనిపించి మామూలుగా మాట్లాడిందాకా ఎప్పటి మనిషి కాలేకపోయేవాడు.

సీతప్పకు తెలియదుగాని, ఆయన ఉద్యోగం పోవడానికి తగిన కారణాలు ఏమీలేవు. ఆయన పనిచేసే ఆఫీసులో మేక ఎవరన్నా ఉంటే ఆయనే. తెలివిగల పనికి పనికి రాడేమోగాని, బండపని చెయ్యటానికి సీతప్పను మించినవాడు లేడు. యజమానిని దేవుడల్లే చూడడాని కైతేనేం, ఇచ్చే జీతం రాళ్లు దేవుడి ప్రసాదమల్లే కళ్లకద్దుకుని తీసుకోవటానికైతేనేం, కాస్త పొగడితే యితరుల గుట్టుమట్లు యజమానికి చెప్పెయ్యటానికైతేనేం, తనమీద చిన్న కుక్కపిల్లను వేసినా దాని అధికారాన్ని మారుమాటాడకుండా స్వీకరించడానికైతేనేం, ఎన్నేళ్లు జరిగినా ఒక్క కానీ జీతం పెంచమని అడగకుండా ఉండటానికైతేనేం, సీతప్పను మించినవాడు, కనీసం ఆయనకు ఈడొచ్చే వాడు, ఆ ఆఫీసులో లేడు ; బహుశా చాలా ఆఫీసులలో ఉండడేమో కూడా !

సీతప్ప కిప్పుడు యాభై అయిదో ఏడు జరుగుతున్నది. ఇరవై ఏళ్ళక్రితం పట్నంలోవచ్చి పడ్డాడు. ఈ ఇరవై ఏళ్ళలోనూ ఆయన తెలిసి చేసిన దుర్వ్యయం ఇరవై రూపాయలు కూడా ఉండదు. చాలా బీదగా బతకటం, బీదగా మాట్లాడటం అలవరుచుకున్నాడు. ఏడెనిమిది వేల రూపాయలు పోగుచేశాడు. ఆయన తన అంతరాత్మలో తనజన్మ నిరర్థక మయిందని ఏనాడూ అనుకోలేదు, సార్థక మయిందనే అనుకున్నాడు.

ఒకసారి ఆయన కొడుకుతో "ఒరే, నా కింకేం కావాలి? ఇదే గవర్నమెంటు సర్వీసైతే ఈ పాటికి నేను రిటైరయిపోతూండ వలసిందేగదా? ఆ సర్వీసులో నా కింతరాబడి రావడానికి అవకాశం లేదుగదా? చూద్దాం, ఇంకో అయిదారేళ్ళు ఉద్యోగం చెయ్యలేక పోతానా? అదే ప్రాప్తి అనుకుందాం! నువ్వుకూడా ఉద్యోగంలో ప్రవేశించావు గదా; చూస్తూండు, ఇలాగే వెళ్ళి పోతుంది!" అన్నాడు.

"మా మేనేజరు బొత్తిగా నోరుదురుసు మనిషి, నాన్నా!" అన్నాడు సత్యం.

"ఏం?" అన్నాడు సీతప్ప.

"ప్రతివాణ్ణీ, 'నీకేం బుద్ధిలేదటయ్యా?...నువ్వెక్కడో ఫూల్ లాగున్నావే?' అంటాడు. చాలామందికి ఆయనను చూస్తే అమిత అసహ్యం. ఇద్దరు ముగ్గురు చేరినప్పుడల్లా ఆయన్ని తిట్టుకుంటారు."

"అదే పొరపాటు! నువుమాత్రం అటువంటి జోలికీ సొంటికీ పోబోకు. వాళ్లుమాత్రం ఉత్తినే ఎందుకంటార్రా? ఏదో తప్పుచూసే అంటారు. వాళ్ళు అనటమూ సహజమే, మనం పడటమూ సహజమే! ఓర్పు! వాళ్ళు మాట అన్నారే అని మధనపడుతూ కూచుంటే మనం నేర్చుకునే దెప్పుడూ? 'ఈ పెద్దమనిషి మనని ఇలా అనటానికి కారణ మేమిటి?' అని ఆలోచించాలి. అది ఫస్ట్ స్టెప్. తరువాత ఆ లోపం మనవల్ల ఇంకోసారి కలక్కుండా చూసుకోవాలి. నెక్స్ట్ స్టెప్! నే చెప్పేది సబువేనంటావా?"

"అవుననుకో! తన కిష్టంలేని వాళ్లని గురించి మాట్లాడి నప్పుడు 'ఆ లంజాకొడుకు' అని తప్ప అనడు, నాన్నా!"

"నోటి తీరురా, నోటి తీరు! కాకరకాయ చేదుగా ఉంటుంది. తినడం మానేస్తామా? చూశావోలేదో, అలా మాట్లాడేవాళ్ళ

పోర్టుంది చూడూ, గోల్డ్! బంగారమనుకో! తియ్యతియ్యగా కబుర్లు చెప్పేవాళ్లే లుచ్ఛాలు—రాస్కెల్స్! వాళ్లని మనం నమ్మగూడదు. మా యజమాని ఉన్నాడే కోపంవస్తే కడిగేస్తాడంతే! ఒక్క పిస్సరైనా లోపల ఉంచుకోడు. గోల్డ్! గోల్డ్!"

"నువ్వన్నది నిజమే, నాన్నా! బోళా మనుషులంతా అలాగే ఉంటారు," అన్నాడు సత్యం.

"బాగా కనిపెట్టావురా! నువ్వన్నది నిజం!" అన్నాడు సీతప్ప. తన కొడుక్కు అతని మేనేజరుమీద కలిగిన దురభిప్రాయాన్ని తుడిచివేసినందుకు సీతప్ప తనను తాను చాలా అభినందించుకున్నాడు.



రెండు

"ఏమేవ్, సోమిదేవి ఉత్తరం రాసింది!" అన్నాడు సీతప్ప ఆదరాబాదరా దొడ్లోకి వస్తూ.

"అమ్మాయి ఉత్తరం రాశిందా? అల్లుడూ వాళ్ళంతా కులాసాయేగదా? వాళ్ళ పార్వతికి కనే రోజులు కామోసు, ఆ భోగట్టా ఏమయినా రాసిందా? చిత్తుగాడు బాగా అల్లరి చేస్తూంటాడు!" అన్నది రావమ్మ.

"నువు తొందరపడకు! మరేం ఫరవాలేదు!" అన్నాడు సీతప్ప తత్తరబిత్తరగా.

రావమ్మ గుండెల్లో రైళ్లు పరుగెత్తసాగాయి.

సోమిదేవమ్మ సీతప్పగారి కుమార్తె. సత్యంకన్న పదెనిమిదేళ్ళు పెద్దది. ఆవిడ పెళ్ళి సత్యానికి జ్ఞాపకంలేదు. ఆవిడ భర్త భద్రాచలం పదేళ్ళక్రితం రెండో పెళ్ళాన్ని చేసుకున్నాడు. పార్వతి ఆవిడే. ఈ పెళ్ళి చాలా రహస్యంగా జరిగింది. సోమిదేవమ్మ దీక్షితుల్ని కడుపుతో ఉండి పుట్టింటికి వచ్చేసింది. ఆ సందున పెళ్ళి కాస్తా అయిపోయింది.

పెళ్ళి కాగానే ఆ విషయం వార్త వచ్చింది. సోమిదేవమ్మ శోకాలు పెట్టింది.

"ఊరుకోవే, తల్లీ! బాలింతరాలవు, శుభమాని-కంట తడిపెట్టరాదు! ఎన్ని జరిగేది, ఏమి జరిగేద్రి, ఆడది మొగుణ్ణి నమ్ముకునుండ

వలసిందేనూ! అంతగా అయితే, అతను నిన్ను ఏలకపోయినప్పటి మాటగద ?” అన్నది తల్లి.

“మీరేం కంగారుపడకండి! ఇది నిజమో, ఉత్తుత్తి పుకారో మొదట తేలనివ్వండి! ఏం భయంలేదు, నే చెప్పాగా!” అంటూ సీతప్ప వొాణీకిపోయాడు.

భద్రాచలం రెండో పెళ్ళి గాలి కబురన్నది అబద్ధమయింది. అతను మామగారికి ఉత్తరం రాశాడు. కొన్ని పరిస్థితులలో తాను రెండో పెళ్ళి చేసుకోవలసివచ్చిందనీ, సోమిదేవమ్మను విచారించవద్దని చెప్పమనీ అతను ఆ ఉత్తరంలో తెలిపాడు.

పార్వతి సోమిదేవమ్మకన్న ఆట్టే చిన్నదికాదు. ఆ పిల్ల తండ్రి రజస్వలానంతర వివాహానికి సిద్ధపడ్డాడు. పార్వతికి పెళ్ళి కుదిరే లోపునే ప్రేమ కుదిరింది.

భద్రాచలం జీవితంలో కోరికలు కలవాడు. ప్రతి చిన్న సుఖాన్నీ కష్టించి సాధించి అనుభవించాలనే దృష్టి కలవాడు. అట్లాగే జీవిస్తూ వచ్చాడు. కాని అతని భార్య సోమిదేవమ్మ అతని సిద్ధాంతాల కన్నిటికీ గొడ్డలిపెట్టుగా దాపరించింది. ఆవిడ పుట్టింటినుంచి వెంట పెట్టుకువచ్చిన మాటతీరూ, సాంఘిక దృక్పథమూ అతనికి భయం పుట్టించాయి. మనుషులంతా “వాడి” చేతులో కీలుబొమ్మ లయినట్టూ, జీవితంలో ప్రతీదీ కష్టమే, బాధే అయినట్టూ, మనం చేసేది ఏమీ లేనట్టూ సోమిదేవమ్మ మాట్లాడుతుంది. చచ్చినా పోట్లాడదు. కాస్తపాటి సంఘర్షణ పడవలసొచ్చినా తల వొంచేస్తుంది. పోనీ గొప్ప సహనం గల మనిషా అనుకుంటే, ఇంటో ఆవాలు అయిపోయినా సరే, ‘రాసిపెట్టుంటే అలాగే అవుతుంది! తప్పుతుందా?’ అనేది. చంద్రమతీదేవికి వచ్చిన కష్టాల్లాటివాటిని చంద్రమతికన్న ఎక్కువ సహనంతో ఎదుర్కొంటున్న దాని వైఖరి అవలంబించేది.



"ఇది మనిషి కాదు! నేను శవంతో కాపరం చేస్తున్నాను!" అని భద్రాచలం ఎన్నోసార్లు అనుకున్నాడు.

చవి చచ్చి ఉన్నవాడికి మాగాయిటెంక దొరికినట్టుగా భద్రాచలానికి పార్వతి తటస్థపడింది. అతనిలాగే పార్వతికికూడా జీవితం మీదా, సుఖంమీదా వల్లమాలిన ఆశ ఉన్నది. అతి స్వల్ప సుఖాలను కూడా ఆసాంతం అనుభవించగల మనిషి. సోమిదేవమ్మను శవంతో పోలిస్తే, పార్వతిని బాంబుతో పోల్చాలి. ఆవిడ భద్రాచలం జీవితంలో ఎంత చైతన్యం తీసుకువచ్చిందో అతనికి ఒక్కడికే తెలుసు. వాళ్లిద్దరికీ పెళ్లి సీతప్ప అనుకున్నంత రహస్యంగా జరగలేదు. పార్వతికి నెల తప్పిందని తెలియగానే భద్రాచలం పళ్లిగ్గా పెళ్ళాడేశాడు. ఆ సమయానికి సోమిదేవమ్మ పుట్టింట ఉండటం కాకతాళీయంగా జరిగింది.

తన అల్లుడి రెండోపెళ్ళి సమస్యకు సీతప్ప సులువైన పరిష్కారం చెప్పేశాడు.

"జరిగింది జరగకుండా చెయ్యలేంగదా? ప్రపంచంలో ఇద్దరేసి భార్యలను చేసుకున్నవా రెంతమంది లేరూ? ఇదుగో, అమ్మాయ్, నువ్వయినా సామాన్యమైనదానివి కావు—పిల్లడి తల్లివి. నీకుండే హోదాను ఎవరూ కాదనలేరూ! ఆ పిల్ల దారిన ఆ పిల్ల ఉంటుంది! నీ దారిన నువ్వుండూ! ఆపైన భగవంతు డుండనే ఉన్నాడు! అందుచేత మనం విచారించాల్సిన పనిలేదు. విచారించి ప్రయోజనమూ లేదు! ఏమీ జరగనట్టు మాట్లాడక పడుండండి. నరజన్మ ఎత్తింది పడుండటానిక్కాకదేమిటి? అబ్బో, మన బాబుల్లాటి వాళ్ళు పడ్డారు కష్టాలు! మనవో లెక్కా, జమా! ఏమిటో!"

అంతే, అది మొదలు ఇంటిల్లిపాదీ పార్వతిమీద భద్రాచలానికి కూడా లేని ఆపేక్ష నటించారు. ఇది 'పోజు' కాదు. ఎవరూ లేనప్పుడు గూడా, తమలో తాము మాట్లాడుకునేప్పుడు కూడా

పార్వతిని గురించి ఎక్కడలేని ఆప్యాయతా తెచ్చిపెట్టుకుని మాట్లాడేవారు.

సోమిదేవమ్మనూ, "చిత్తు"గాణ్ణీ భద్రాచలం తీసుకువెళ్ళిన కొద్ది రోజులకే సీతప్పతో ఎవరో పెద్దమనిషి, "హయ్యో, ఎంతపని జరిగిపోయిందండీ. మొదట నేను నమ్మలేకపోయినాను సుమండీ! మీ అమ్మాయి గతి, పాపం, ఏమయేట్టు?" అని అడిగాడు.

"అనుకోగూడదులెండి. అంతా అలా జరిగి వెళుతుంది! వెనక జన్మలో ఏంచేసుకున్నామో మనకైతే తెలీదుగదా, ఇహ ఈ జన్మలో నైనా ఉండవలసిన తీరుగా ఉంటే ముందుజన్మ కింత కద్దు, లేకపోతే లేదు. అన్నింటికీ సాక్షీభూతుడు 'వాడు' ఉంటూండగా మధ్యని మనం, ఒకరు తప్పు చేశారనిగాని ఒప్పు చేశారనిగాని తీర్పు చెప్పడ మెందుకు? పిల్ల భర్తదగ్గరకి వెళ్ళిపోయింది. అది ఒక్కటే చెప్పే సింది: 'నాన్నా, ఆయన ఏంచేసినా సరే, నేను ఆయనదగ్గర ఉండవల సినదాన్ని తప్ప విడిచి మరోటి అనుకోనుకూడా రాదు! అందుచేత నన్ను పంపెయ్యండి!' అన్నది. బరువు మోసేది అదీ!" అన్నాడు సీతప్ప.

అవతలి పెద్దమనిషి ముక్కుమీద వేలేసుకుని, "అయితే నున్నూ మీ పిల్లది అంతమాట అన్నదిటండీ! కలియుగం అంటామే గాని, ఇది కలియుగమటండీ? కలియుగంలో ఇటువంటివా ళ్ళెక్క డుంటారండీ? ఇదే ఇంకోరైతేనండీ, హాత్తెరీ, ఇంకో పెళ్ళి చేసుకుం టూడా అవటా అని ఆపళంగా కోర్టు కీడ్చిపారెయ్యరుటండీ?" అన్నాడు ఉద్రేకంతో.

"ఎందుకు చెబుతారులెండి? మా సోమిదేవి అసలీ యుగంలో పుట్టవలసిన మనిషేకాదు! దానికి మరి జన్మ ఉండదు. నాకు తెలుసు," అనేశాడు సీతప్ప, పూర్తి విశ్వాసం...

" సోమిదేవి "కి భవిష్యత్తులో జన్మరాహిత్యం సంగతి ఏమైనా, వర్తమానంలో ఒక మగనలుసుండటం లీగలుగా మంచి బలమైన పాయింటని సీతప్ప ఎరుగును. కీడెంచి మేలెంచే సంప్రదాయంలో పార్వతికూడా ఒక మగనలుసును కంటుందనే అనుకున్నాడు. కాని అయిదో నెలలో పార్వతికి గర్భస్రావ మయింది. అది లగాయతు చాలా కాలం ఆవిడకి గర్భ చిహ్నాలే లేవు.

పార్వతికి గర్భం పోయిందని వార్త వచ్చినప్పుడు సీతప్పా, రావమ్మా చాలా విచారం వెలిబుచ్చారు.

" గర్భం పోవటమంటే మాటలా ? అందులో అయిదో నెలని ! " అన్నాడు సీతప్ప.

" కాదుటండీ ? " అన్నది భార్య, తన భర్త కనిపెట్టిన గొప్ప సత్యాన్ని ఇట్టే గ్రహించేసినదానిలాగా !

" కాకరపాదులాంటిది మేక తినేస్తే మనకు ప్రాణం చివుక్కుమంటుందే ! " అన్నాడు సీతప్ప నిట్టూరుస్తూ.

" కాదుటండీ ? " అన్నది భార్య మళ్ళా.

" పోనీ ఒక్కసారి అక్కాయిని చూసొస్తావేట్రా ? " అన్నాడు సీతప్ప కొడుకుతో—గర్భం పోయింది తన కూతురికేనన్నట్టు.

" నాకూ అదే అనిపించింది, నాన్నా ! " అన్నాడు సత్యం.

" పోనీ, మరికొన్నాళ్ళకి పోదుగానిలే ! " అన్నాడు సీతప్ప.

" ఇప్పుడే వెళ్ళటం ఏమంత బాగుండదులెస్తురూ ! " అన్నది రావమ్మ.

పై సంభాషణలో ఆఖరిభాగం పార్వతి గర్భస్రావానికి ఎంత మాత్రం సంబంధించినది కాదు. సోమిదేవమ్మ భర్త దగ్గరికి వెళ్ళాక పరిస్థితి ఎట్లా ఉన్నదీ తెలియరాలేదు. పార్వతి గర్భస్రావం గురించి ఉత్తరం రాస్తూ ఆవిడ తన సి[illegible]గా ఉన్నదీ తెలపలేదు.

కాని నిజానికి సోమిదేవమ్మ స్థితిలో మార్పేమీ లేదు. ఆవిడ వెళ్ళేటప్పటికి పార్వతి అక్కడ లేదు. పుట్టింటనే ఉన్నదని తెలిసింది. అందువల్ల సోమిదేవమ్మకు కలిగిన లాభంగాని, నష్టంగాని ఏమీ లేదు. ఎందుకంటే పార్వతిని ఆవిడ అదివరకే ఎరుగును. రెండు మూడు సార్లు పార్వతి వాళ్ళయింటికి వచ్చింది. తనతో ముచ్చి మూడు మాటలు మాట్లాడింది. వాళ్ళిద్దరికీ విహితమూలేదు, విరోధమూలేదు. ముందుకూడా అట్లాగే ఉండబోతుంది.

భద్రాచలం భార్యతో చాలా మితంగా మాట్లాడేవాడు. ఇప్పుడూ అట్లాగే ఉన్నాడు. పిల్లవాణ్ణి గురించికూడా ఆట్టే పట్టించుకోలేదు. ఇంకో పెళ్ళాన్ని చేసుకున్నందుకు తాను క్షమించినట్టు అతనికి తెలియగలందులకుగాను సోమిదేవమ్మ "పిల్లణ్ణి సరిగా చూసినట్టయినా లేరు! చూడండి!" అని వెళ్ళిన రోజే చూపించబోయింది.

"చూశాను! పసిగుడ్డును చూడటాని కేముంది?" అన్నాడు భర్త.

సోమిదేవమ్మ వచ్చిన మర్నాడు సాయంకాలం పార్వతి చుట్టపు చూపుగా వచ్చింది.

"ఏమండీ, పార్వతిగారూ? మీరుకూడా యిప్పుడు మాలో ఒకరయ్యారు." అన్నది సోమిదేవమ్మ.

పార్వతి నిర్ఘాంతపోయి "అవును!" అన్నది.

"ఇదుగో పిల్లాడు, చేతి కివ్వనా?" అన్నది సోమిదేవమ్మ.

పార్వతి భద్రాచలంకేసి ఒకసారి చూసి పిల్లాణ్ణి అందుకుంది.

"మెడకింద చెయ్యి! భద్రం" అన్నది సోమిదేవమ్మ.

పార్వతి పిల్లాడికేసి వింతగాచూస్తూ ఇంగ్లీషులో ఏదో అన్నది. భద్రాచలం ఇంగ్లీషులోనే [illegible]బిచ్చాడు. ఇద్దరి మాటలూ

సోమిదేవమ్మకు అర్థం కాలేదు. తరువాత పార్వతి పిల్లాణ్ణి తిరిగి ఇచ్చేసింది. వాళ్ళిద్దరూ బయటికి వెళ్ళిపోయారు.

"ఏం మనిషి!" అన్నది పార్వతి భద్రాచలంతో.

"నీకు ఆశ్చర్యంగా ఉందా?" అన్నాడు భద్రాచలం.

"ఆశ్చర్యం కాదు, గాభరాగా ఉంది! షాకింగ్! కొంచెమైనా ఫీలింగ్స్ ఉన్నట్టు కనబడదేం?"

"ఉంటేకద కనబడటానికి?"

"మే మిద్దరం ఒకచోట ఎట్లా ఉంటామో నా కర్థంకావడం లేదు. ఎట్లా కాపరం చేశారండీ, అటువంటి—అటువంటి—"

"జీవచ్ఛవంతో!" అని భద్రాచలం పూర్తిచేశాడు.

"ఒక విధంగా జాలిపడవలసిన మనిషి!" అన్నది పార్వతి చూస్తూ చూస్తూ క్రూరంగా ఉండలేనిదానిలాగా.

"ఆ గోతిలో నువుకూడా పడకు! ఎందుకంటే నేను పడ్డాను. అమాయకురాలనీ, తప్పుడు వేదాంతం వంటబట్టి అట్లా అయిపోయిం దనీ అనుకున్నాను. జీవితంమీద ఆశ పుట్టిద్దామని చాలా ప్రయత్నిం చాను. చివరకు ఓడిపోయాను. నీ జాలీ, నా జాలీ ఆ మనిషికి అక్కర్లేదు. ఆ మనిషిలో లోపం జీవితంమీద తగినంత ఆశ లేక పోవటం కాదు. జీవించటానికి చేసే ప్రయత్నాలన్నిటిమీదా విము ఖత! నువ్వెవరు? నీ మనస్సు ఏమిటి? అది ఎలా పని చేస్తుంది? ఏమంటే, ఏంచేస్తే అది ముడుచుకుపోతుంది? ఏమంటే వికసిస్తుంది? అవేమీ ఆ మనిషికి అఖ్కర్లేదు. ఈ క్షణాన మనమంతా శాపం తగిలి రాళ్ళయిపోతే ఆ మనిషి జీవితానికి ఏమీ మార్పుండదు. మనల్ని అదివరకే రాళ్ళకింద కట్టేసింది! మనం పెళ్ళి చేసుకున్నామని తెలిసి వీసం కూడా చలించని మనిషిని ఇంకొకతెను నువ్వూహించ గలవా?"

ఆవేశంతో అంతదూరం మాట్లాడేసినాక భద్రాచలానికి బాధ కలిగినట్టయింది. పైకి అననిది అతని మనసులో ఇంకా చాలా వుంది. అని ప్రయోజనం లేదు.

కాని పార్వతిమటుకు ఎట్లాగైనా తన సవతిలో ఏదైనా మంచి చూడటానికి కంకణం కట్టుకున్నదానిలాగా, "ఆవిడ తన మనసులో బాధ పడుతున్నదేమో! దాన్ని దాచుకుంటున్నదేమో, ఎట్లా చెప్పగలం?" అన్నది.

"నీ మనసులో బాధ కలిగితే నువ్వయితే ఏం చేస్తావు?"

"ఇష్టమైన వాళ్ళుంటే బయట పెట్టుకుంటాను. లేకపోతే లోపల దాచుకుంటాను."

"నా ప్రశ్న నీ కర్థం కాలేదు. నీకు బాధ కలిగించే మనిషిని గురించి ఏం చేస్తావు?"

"పోట్లాడతాను."

"అట్లా చెప్పు! ఆ మనిషి నాతోనూ, నీతోనూ ఎందుకు పోట్లాడదు?"

"విశాలహృదయమేమో!" అన్నది పార్వతి, ఆట్టే నమ్మకం లేకుండా.

"ఖాళీగా ఉన్న హృదయా లన్నీ విశాలంగానే ఉంటాయేమో?" అని భద్రాచలం ఎదురు సవాలు వేశాడు.

పార్వతికి అతను చెప్పేది నిజమే ననిపించింది. తనలాగా అతను తన మొదటి భార్యను గురించి ఊహించవలసిన అవసరం లేదు. అత నామెను చాలా కాలంగా ఎరుగును. ఐదేళ్ళు కాపరం చేశాడు ఆమెతో.

"నాగరికత గలవాడు చెయ్యకూడని పని చేసి ఇద్దరు పెళ్ళాలను చేసుకొన్నాను. చిత్ర మేమిటంటే ఒకతెకు అసూయపడటం



చేతకాదు. రెండోదానికి అసూయపడే అవసరం లేదు!" అన్నాడతను.

"అవసర మంటేమటుకు రెండోది ఏం చేస్తుంది? దానికి అసూయపడే అధికారం లేదు!" అన్నది పార్వతి.

"అసూయపడటానికి అధికారం ఉండాలని నాకు తెలీదే?" అన్నాడు భద్రాచలం నవ్వుతూ.

తరువాత ఇద్దరూ కాస్సేపు మాట్లాడలేదు.

"మనుషులు అట్లా ఎందుకవుతారో?" అన్నది పార్వతి.

"జీవిత మంటే భయపడి! కాస్త తెల్ల చొక్కా వేసుకున్న వాళ్ళందరికి వొంగి దణ్ణాలుపెట్టేవాళ్ళు అట్లా ఎందుకవుతారు? భయం! ఆ భయం వెంట ఒక వేదాంతం పుడుతుంది. అది మనుషులను జీవచ్ఛవాలుగా చేస్తుంది. నా మొదటి భార్య మొదటితరం జీవచ్ఛవం కాదు. అంతవరకు రూఢిగా చెప్పగలను. మా మామగారు ఇదే రకం. ఆయనకు వెనక ఇంకెన్ని తరాలున్నాయో నాకు తెలియదు."

మళ్ళీ ఇద్దరూ ఏదో ఆలోచనలో పడ్డారు. చివరకు పార్వతి బలవంతాన నవ్వుతూ, "నన్ను చూస్తే నాకే సిగ్గేస్తున్నది!" అన్నది.

"ఏం?"


"నేను కాపరానికి వస్తే ఆవిడకు చీమకుట్టినట్టన్నా ఉండేట్టు లేదు. ఆవిడ ఉన్న ఇంట్లో నేను ఉండాలంటే ఏదో భయంభయంగా ఉంది."

"భయపడవలసిన మనిషి కాను!" అన్నాడు భద్రాచలం.

కొన్ని ఇబ్బందులు ప్రత్యక్షంగా అనుభవించవలసి వస్తే ఉండే దానికన్న ఊహిస్తే ఎక్కువ భయంకరంగా కనిపిస్తాయి పార్వతికి సోమిదేవమ్మతో సహజీవనం ఇట్లా తోచలేదు. అది ఆమె ఊహించిన

దానికన్నా చాలా భయంకరంగా పరిణమించింది. పార్వతికి తన సవతిమీద అసూయ అనికాదు, భద్రాచలం చెప్పినట్లు అసూయకు అవకాశమే లేదు. అదే పార్వతికి ఒకపెద్ద పరీక్ష అయింది. సవతులైనందుకు ఇద్దరూ పోట్లాడుకున్నా, అది అనాగరికంగా ఉన్నప్పటికీ, కనీసం స్వాభావికంగా ఉండును. పోట్లాడటం లేనేలేదు. పైగా సోమిదేవమ్మ తనమీద వొల్లమాలిన సఖ్యమూ, ఆపేక్షా వొలకబోయ సాగింది. నిజమైన ఆపేక్ష అయితే సంతోషంగా పార్వతి స్వీకరించి ఉండును. సోమిదేవమ్మ ఆపేక్షలో "చీమూ, నెత్తురూ" లేవు! అది పరమ కృత్రిమం, అర్థరహితం, ఒక్కొక్కప్పుడు హాస్యాస్పదం. ఒక రకం బుద్ధిహీనుల దృష్టిలో తాను ఎట్లా ప్రవర్తిస్తే, "ఆహా మనిషికాదు, దేవత" అనిపించుకొనేటందుకు అవకాశం ఉందో, అట్లా ప్రవర్తించసాగింది సోమిదేవమ్మ. ఎందుకు ప్రవర్తించ గలిగిందంటే ఆ మనిషికి హృదయం ఉండవలసినచోట గాలి వుంది గనక! కనీసం తన ప్రవర్తన ఇతరులమెప్పు సంపాదిస్తున్నదా అనే విషయం ఆలోచించేటందుకు కూడా ఆ మనిషికి మెదడులేదు! లేకపోతే అటువంటి ప్రవర్తనచూచి మెచ్చుకొనేటంత అమాయకులూ, బుద్ధిహీనులూ ఈ ప్రపంచంలో ఎవరన్నా ఉంటారా?

ఒక్కొక్కసారి పార్వతికి తన సవతిమీద పట్టరాని ఆగ్రహం వచ్చేది. "ఈ మనిషితో ఇంకొక్కరోజు గడిపితే నాకు మతిపోతుంది!" అనుకొనేది. అంత కోపం వచ్చినప్పుడల్లా ఆ వెంటనే జాలీ వచ్చేది. "ఏమైనా సాటి ఆడది! ఆవిడ స్థానం కాజేశానని ఎంత ఈర్ష్య ఉండొచ్చు? అదేమీ లేకుండా మంచిగా ఉంటున్నది. నేను కృతజ్ఞతగా ఎందుకుండ గూడదు?" అనుకునేది పార్వతి. ఐతే అంతలోనే సోమిదేవమ్మ అర్థమూ, సందర్భశుద్ధీలేని "మంచి" మాటలేవో అనేది. దానితో పార్వతికి మళ్లీ కంపరం ఎత్తుకొచ్చేది.




దీక్షితులుకు నాలుగో నెల జరుగుతూండగా పార్వతికి గర్భం పోయింది. ఇరుగుపొరుగువాళ్ళు పార్వతిని పరామర్శించిన దాని కంటే సోమిదేవమ్మను ఎక్కువ పరామర్శించవలసి వచ్చింది. ఒక్క పడవటం మినహా ఆవిడ మిగిలిన హాంగామా అంతా చేసింది. "అయ్యో అయ్యో! ఎంత అన్యాయం! బిడ్డ కడుపులో పడినప్పట్నుంచీ అచ్చట్లూ ముచ్చట్లూ ఆలోచిస్తామాయిరి. గర్భం పోవటమంటే బిడ్డ పోవటమేగా! ఆ బాధ అందరికీ అర్థంకాదులెండి మరి! కన్న కడుపుకు తెలియవలసిందేగాని! ఐదు నెల్లు! ఇంకేముందీ, సహం మోసేసింది. ఇంకొక్క నాలుగునెల్లు ఆగితే పండులాంటి కొడుకును కనేసును! ఏ క్షణాన ఏ మొచ్చేదీ చెప్పలేం గదా! అందులోనూ తొల్చూలు! మరోటీ మరోటీ కాదు!" ఈ ధోరణిలో సోమిదేవమ్మ వసపోసిన పిట్టలాగ మాట్లాడుతుంటే పార్వతికి జెర్రులు పాకినట్టయింది. "నోరు మూస్తావా ముయ్యవా?" అని తన సవితి నెత్తిన బరువైన చెంబుతో ఒక్కటి పెడదామనిపించింది.

ఇదంతా జరిగి తొమ్మిదేళ్ళు దాటి పదో ఏడు. ఇంతకాలమూ పార్వతికిగాని, సోమిదేవమ్మకుగాని గర్భంలేదు.

"ఇద్దరిదీ ఒకటే జాతకంగా ఉంది. ఐతే మనసోమిదేవికొక నలుసున్నాడు. పాపం, ఆ పిల్లకి అదీలేదు," అనేది రావమ్మ.

"ప్రాప్తం ఉండొద్దూ?" అనేవాడు సీతప్ప.

"అటే వొద్దుగాని, ఇద్దరికీ చెరోమగపిల్లడూ ఉంటే సమంగా ఉండును."

"ఒకరి జీవానపడి ఒకరు పడవకుండా!"

"ఎలాగైనా మన సోమిదేవికున్న అంతస్తు ఆ పిల్లకి రానే రాదూ! దానికితోడు పిల్లలు కూడా లేకపోతే అడిగారూ?"



"నిజమే మరి! అయినా ఆ పిల్లవాడు కూడా అంత భేదబుద్ధి కలవాడు కాదులే!"

వీళ్ల సంభాషణలో పిల్ల అంటే ముప్ఫై పళ్ళు చేరబడుతున్న పార్వతి, పిల్లవాడంటే ముప్ఫైఅయిదు దాటటానికి సిద్ధంగా ఉన్న భద్రాచలం. ఈ సంభాషణలో నిగూఢంగా దాగిఉన్న మూఢవిశ్వాస మేమంటే, తమ మాటల ప్రభావం చేతనైనా "సోమిదేవి" అంతస్తు పార్వతి అంతస్తుకన్న పెరిగితే పెరగవచ్చుననీ, భద్రాచలానికి భార్యలమధ్య భేదబుద్ధి లేదనేసరికి తథాస్తు దేవతలు "తథాస్తు" అనేస్తారనీనూ!

వాస్తవ పరిస్థితులు వాళ్లెరగరు. పార్వతి వచ్చాక భద్రాచలం తన మొదటి భార్యను ముట్టుకుని ఎరగడు. ముట్టుకోరాదని పంత మేమీ లేదు. పార్వతికి అన్యాయం జరుగుతుందని అంతకన్నా కాదు. అతనికి సోమిదేవమ్మ మీద విముఖత్వం ఆనాటికానాడు పెరుగుతూ వచ్చింది. తాను ఆమె శరీరాన్ని కామించినప్పుడల్లా ఆమె దృష్టిలో తాను హీనుడై పోయినట్టుగా అతను అనుమానించ సాగాడు. ఆ అనుమానం చాలసార్లు రుజువు చేసుకున్న మీదట రూఢి చేసుకున్నాడు. ఆడదైతే మాత్రం చేసుకున్న మొగుడి దగ్గిర తనకు గల శరీరవాంఛ ఎందుకు దాచాలో అతనికి బోధపడలేదు. ఆమెను పరీక్షకు పెట్టాడు. మూడు నెలలు ఆమె జోలికి వెళ్లలేదు. సోమి దేవమ్మ రాయిలాగా కూచుంది. జాలిపడి తనకుతానై పరీక్ష మానే శాడు. "ఈ పిచ్చి పోయిందిగదా అనుకున్నా, మళ్ళీ వచ్చిందే?" అన్నది.

భద్రాచలానికి మొహంమీద ఫెడీమని కొట్టినట్టయింది. కాని పైకి ఏమీ అనలేదు. తరువాత అతనికి అకస్మాత్తుగా అనుమానం కలిగింది—తన భార్యకు శరీరబాధ లాటిది లేదేమోనని! "లేకుండా

ఎట్లా ఉంటుంది? అసంభవం!" అనుకున్నాడు. కాని కాలం గడుస్తున్న కొద్దీ అటువంటిది సంభవమేనని అతనికి తోచింది. "శవంతో కాపరం చేస్తున్నా!" అన్న నినాదం సృష్టించుకున్నాడు. ఆ సమయంలో పార్వతి అతని జీవితంలో ప్రవేశించింది.

ఇంతా జరిగినా అతను సోమిదేవమ్మను వెలిగా ఉంచదలుచుకో లేదు, కాని వెలిగా ఉండటానికి ఆమె కెట్టి అభ్యంతరమూ ఉన్నట్టు కనబడలేదు, అతను ఆమెను అలాగే ఉండనిచ్చాడు...

"నువు తొందరపడకు! మరేం ఫరవాలేదు!" అన్నాడు సీతప్ప తత్తరబిత్తరగా.

రావమ్మ గుండెలో రైళ్ళు పరిగెత్త సాగాయి.

"అమ్మాయి ఏం రాసిందేమిటండీ?" అన్నదావిడ.

"పార్వతికి కొడుకు పుట్టాట్ట! మొన్న తెల్లారగట్ట మూడు ఇరవైకి!" అన్నాడు సీతప్ప.

"పుట్టాడుగద! పోనీండి పాపం! ఆ పిల్ల కడుపు చల్లగా! ఈసారి కూడా గర్భం పోతుందేమోనని మహా ఇదైపోయా! చిత్తు గాడి తరువాత పదేళ్ళకి! ఈసారి మన అమ్మకడుపున ఒక్క ఆడ నలుసు కూడా పుడితే—"

"ఎందుకు పుట్టదూ, నీ వెర్రిగానీ? ఆగుతుందా ఏమిటే?" అన్నాడు సీతప్ప, తాను ఏమంటున్నదీ, ఎందుకంటున్నదీ తెలీకుండా.

మూడు

"అమ్మయ్యో, అప్పుడే ఆరు ముప్పావే? ఒరే, సత్యం—ఏమేవ్, ఆరు ముప్పావయిందర్రోవ్! వేగిరం, వేగిరం!" అంటూ సీతప్ప రామకోటి రాయడానికి కూచున్నాడు. పదహారో శ్రీరామ రాస్తూండగా బయట "బాబాయ్!" అని కేక వినిపించింది.

సీతప్ప కలం కళ్లకద్దుకుని పక్కనపెట్టి లేస్తూ, "ఎవరూ? ఓరి నువ్వురా, శేషూ? వచ్చావూ? నిజంగానే? రా, లోపలికి రా మరీ? ఏమేవ్, వచ్చాడే! మన శేషూయే! మాశివ అన్నయ్యకొడుకు, రెండోవాడు!...ఏమిట్రా, శేషూ? ఇదేనా రావటం? అన్నయ్య కులాసా? వదినెకు కాళ్లవాపు కాస్త నింపాదిగానే వుందిగదా? మా పెద్ద మామయ్య భార్య ఖాయిలా పడిందన్నారు. పథ్యంగిత్యం పెట్టారుగదా!" అని దండకం ప్రారంభించాడు.

"సత్యం ఉన్నాడా? నేను మొన్న వచ్చాలే!" అన్నాడు శేషు.

"ఓరి! ఇక్కడికి రాలేదూ? మరెక్కడి కొచ్చావ్?"

"మా పిన్ని కొడుక్కి ఇక్కడ ఉద్యోగంగా, వాళ్ళింట దిగాలే."

ఇంతలో రావమ్మగారు వచ్చి, "ఏం నాయనా? ఇదేనా రావటం? కాళ్లుకడుక్కో ముందూ! తరవాత కబుర్లు మాట్లాడుకోవచ్చు!" అన్నది.

"వాడు మొన్ననే వచ్చాట్టే! వాళ్ల పిన్నికొడుకింట దిగాట్ట, వాడి పింతల్లికొడు కీ వూళ్లోనేగా వుంటా?...అబ్బీ, నీ చదువు మాటేమిటి? పూర్తి అయిందా? ఉద్యోగం సద్యోగం చెయ్యవూ మరీ?"

"అందుకేవచ్చా, బాబాయ్."

"అలా చెప్పుకురా మరీ!...ఈ ఊళ్ళో ఉద్యోగాలకేంరా? కొల్లలు కొల్లలు."

"మంచిదిగా చూసి ఒకటిప్పిస్తావా మరీ?"

"ఒరే, శేషూ! నేనొకటి చెబుతావిను! నువు తొందరపడకు! కాస్త శ్రద్ధగా వెతకాలి అంతే! ఫస్టు క్లాసయిన ఉదోగ్యం దొరికి తీరుతుంది. ఓర్పు! అదుండాలి. తొందరపడి ఏదో ఒక దానిలో కాలెట్టేశామా, ఇక పీక్కోవలసిందేనూ. దొరికిన ఉద్యోగం వొదలటం బ్రహ్మాతరం కాదనుకో! అంచేత నువు తొందరపడకు. ఉద్యోగ మంటే మాటలా? ఎన్నో చూడాలి. ఎన్నో చెందాలి! అలా అలా అల్లాటప్పగా అయేపని కాదురోయ్! అందులో ఇప్పుడు ప్రతి ఉద్యోగానికి ఒకటే శిఫార్సులు! రెకమండేషన్ ఉంటే చాలు, ఠకీమని అయిపోతుంది. అంతా రికమండేషన్‌లో ఉంది!"

మాట్లాడుతున్న కొద్ది సీతప్ప కంగారు హెచ్చిపోతున్నది. ఇది ఆయనకు నిత్యమూ ఉండే కంగారులాంటిది కాదు. ఇదొక స్పెషల్ "తరతర." దానికి కారణం లేకపోలేదు. సీతప్ప పనిచేస్తున్న ఆఫీసులోనే ఒక ఖాళీ వచ్చింది. యజమాని సీతప్పతో ప్రత్యేకంగా చెప్పాడు. కుర్రాడెవరన్నా ఉంటే వేసుకుని పని నేర్పుదామని. జీతం ఆటే వుండదు, అరవై మాత్రమే.

న్యాయంగా ఆ ఉద్యోగానికి శేషును తీసుకుపోతే యజమాని వెంటనే ఒప్పుకుంటాడు. కాని [illegible] పని చెయ్యటం ఎలా? వాడు తన



అన్న కొడుకేనని తెలియక తప్పదు. దాచటానికి వల్లగాని విషయం. అది తెలిశాక యజమాని, "ఔరా, మనిషిని తెమ్మన్నదే వ్యవధిగా తగుదునమ్మా అని తన అన్న కొడుకునే తెచ్చి వేస్తాడా ఈ పెద్ద మనిషి ?" అనుకునిపోతే? ఇంకేమున్నా ఉందా? ఎంత తప్పు! ఎంత అప్రతిష్ఠ!

వెనక పార్వతీశం ఇట్లాగే తన బావమరదిని తెచ్చి గుమాస్తాగా వేశాడు. మూడేళ్ళయినా తిరక్కుండానే పార్వతీశం ఉద్యోగం కాస్తా ఊడింది. "నీ బావమరదిని తెచ్చి ఆఫీసులో పెట్టావు కనుక నువు నడు!" అని యజమాని అనలేదు, నిజమే. కాని అలా అనటానికి ఆయనేం పిచ్చివాడా? అవకాశం కోసం మూడేళ్లు కనిపెట్టుకుని చివరకు పార్వతీశాన్ని దొరకపుచ్చుకున్నాడు. ఉద్వాసన మంత్రం పఠించి ఊరుకున్నాడు. అమ్మో, ఫస్టు క్లాస్ బుర్రగాని మరోటా?

మనస్తత్వవేత్త ఎవడైనా సీతప్పను అర్థంచేసుకోవటానికి పూనుకుంటే ఆయనలో విడ్డూరంగా కనిపించే అంశ మేమిటంటే, మనిషిలో ఎంతో సంక్షోభం ఉన్నప్పటికీ కొంచెమైనా సంఘర్షణ లేక పోవటం. సుడిగాలిలో కొట్టుకుపోయే పులి విస్తరాకుకు సంక్షోభం తప్ప సంఘర్షణ ఏముంటుందీ? జీవిత సుడిగుండంలో సీతప్ప కూడా అంతే!

శేషుకు తమ ఆఫీసులో ఉద్యోగం చూడకుండా ఉండటానికి సీతప్ప నిశ్చయించుకున్నాడనటం అతిశయోక్తి అవుతుంది. ఎందుకంటే, నిశ్చయించుకొనటానికి కూడా మనసులో కొంత ఘర్షణ జరగాలి. సీతప్ప ఎన్నడూ ఏదీ నిశ్చయించడు. "ఓహో, ఇలా జరగబోతోందిగదా!" అనుకుంటాడు.

ఇప్పుడూ ఆయన ఆ పనే చేశాడు—శేషును తాను తన యజమాని దగ్గరికి తీసుకుపోబో[illegible]ని ఆయన తెలుసుకున్నాడు.

"వీడు మా అన్న కొడుకేనండి. మీరు ఒక మనిషిని వేసుకుందా మన్నారే, మీ కభ్యంతరం లేకపోతే వీణ్ణి వేసుకోవచ్చు," అని తాను యజమానితో అనబోవటం లేదు! అసలు శేషుతో తాను, "అన్నట్టు ఒరే, మా ఆఫీసులో ఒక ఖాళీ ఉందిరోయ్!" అనికూడా అన బోవటం లేదు.

నైతిక సంఘర్షణ ఉండవలసినచోట లేకపోవటం ఆధ్యాత్మిక రుగ్మతను సూచిస్తుంది. స్వయాన తన అన్న కొడుకు, పొట్ట చేతబట్టు కుని ఇంత దూరం వచ్చాడు. తమ ఆఫీసులో వాడికి పనికివచ్చే ఖాళీ ఉంది. దానికి ఎవరినన్నా చూడమని యజమాని తనతో నోరుచేసుకుని అన్నాడు. యజమానికి తనమీద ఎంత ఆదరం ఉందో ఆఫీసులో అందరికీ తెలియగలందులకుగాను తాను ఈ సంగతి ఒకటికి రెండు సార్లు "మాటల సందర్భంగా" అని వున్నాడు. ఆ ఖాళీలో వెయ్యా దగినవాడు తన దృష్టిలో ఇంకెవరూ లేరు—అటువంటప్పుడు సీతప్ప ఏ సంఘర్షణా పడకుండా, నిస్సంకోచంగా శేషును ఆఫీసుకు పట్టుకు పోయి తన యజమానికి శిఫార్సు చెయ్యవచ్చు. మరెవరైనా ఆ పనే చేస్తాడు. అనేకమంది ఇంతకన్నా గడ్డుపరిస్థితుల్లోనే ఆ పని చేసి ఉందురు. శేషు విషయంలో చేతులు కట్టుకుని కూచోవటానికి సీతప్ప ఏమాత్రమూ సంఘర్షణ పడలేదంటే అది నిజంగా జబ్బే.

ఎందుకంటే సీతప్ప తన అన్నకు చాలా రుణపడి ఉన్నాడు.

సీతప్పకన్న శివుడు పదేళ్లు పెద్దవాడు. ఆయన ఆట్టే చదువు కోలేదు. మెట్రిక్యులేషన్ పాసయ్యాడు. వెంటనే తృణమో పణమో ఆర్జించసాగాడు. మనుషులతో వ్యవహరించే జ్ఞానమూ, లోకాను భవమూ ఆయనకు పూర్తిగా లభించాయి. క్రమంగా ఒకదానికంటే ఒకటి మంచిపని సంపాదిం దొరల మందుల కంపెనీకి

సేల్స్‌మన్ అయాడు. ఇందులో ఆయన ఎంత చురుకుగా పనిచేశాడంటే, దొరలు ఆయన పనిచూసి ముచ్చట పడ్డారు. మద్రాసురాష్ట్రమంతా ఆయనకింద పెట్టారు. మంచి జీతమూ, భత్యమూ ఏర్పాటు చేశారు. భత్యఖర్చుల కిందనే వందలకు వందలు సంపాదించాడు.

సీతప్ప చదువు ఖర్చూ, పెళ్లి ఖర్చూ శివుడే భరించాడు. ఆ దొరల కంపెనీలోనే సీతప్ప మొట్టమొదటగా ఉద్యోగంలో ప్రవేశించాడు. శివుడు సీతప్పను వెంటబెట్టుకుపోయి దొరకు పరిచయంచేస్తూ, “వీడు నా తమ్ముడు. ఉద్యోగం కోసం వచ్చాడు. మన కంపెనీలో పనికిరాని పక్షంలోనే ఇంకోచోట ప్రయత్నిస్తాడు,” అన్నాడు. దొర నవ్వి, “ఓ, మనకు తప్పక పనికివస్తాడు!” అన్నాడు.

శివుడి అదృష్టదీపం వెలిగి వెలిగి ఒక్కసారిగా ఆరిపోయింది. డిప్రెషన్‌కు కొంచం ముందుగా దొరల కంపెనీకి అమ్మకాలు పడిపోయాయి. దానికి కారణం ఇతర కంపెనీల పోటీ. తరువాత డిప్రెషన్ రానే వచ్చింది. ఇంగ్లండునుంచి ఇంకోదొర దిగాడు. కాన్ఫరెన్సులు పెట్టాడు. కొంత గలాటా చేశాడు. పర్యవసానంమటుకు లేకపోయింది. దొర మతిపోయిన వాడిలాగా ప్రవర్తించాడు—తాగాడు, రేసులకు వెళ్ళాడు, ఆంగ్లోఇండియన్ అమ్మాయిలను వేటాడాడు. చిన్నచిన్న గుమాస్తాలను పిలిచి ఆచోకీ తీయగా శివుడు బాగా సంపాదించుకున్నాడని తెలిసింది. దొర శివుణ్ణి పిలిచి రెండు వేలు చేబదులిమ్మన్నాడు. నెలాఖరుకు తిరిగి ఇస్తానన్నాడు. శివుడు ఇచ్చాడు. మూడు నెల్లయినా ఆ డబ్బు తిరిగి రాలేదు. శివుడు దొరకు జ్ఞాపకం చేశాడు.

“హెల్! నాదగ్గిర డబ్బులేదు. నీ దగ్గిర బోలెడంత ఉంది—నాకు తెలుసు! ఎందుకంత గిలగిల్లాడుతావు?” అని దొర అడిగాడు.

ఇంకో మూడు నెల్లాగి శివుడు దొరను మళ్లీ డబ్బడిగాడు. శివుడి ఉద్యోగం కాస్తా పోయింది. ఇతర కంపెనీలు చూశాడు. కాని అంతటా మనుషులను తీసేస్తున్నారు. జీవితం ముడుచుకుంటున్నది. శివుడు స్వగ్రామానికి తిరిగి వెళ్లిపోయాడు. నిలవేసిన డబ్బంతా క్రమంగా తరిగిపోయింది. ధరలు పడిపోయినప్పుడు రెండెకరాల పొలం కొనుక్కున్నాడు. దానిమీద వచ్చే గింజలు ఇంత తిండి ఇచ్చాయి. పెద్ద కొడుకు సంపాదన ప్రారంభించేదాకా శివుడు గిజగిజ లాడాడు. తరువాత కాస్త ఊపిరి సలిపింది. కాని ఇంతలో వాడి సంసారం పెరగసాగింది: శేషు రెండోవాడు. వాడిమీద శివుడు చాలా ఆశలు పెట్టుకున్నాడు. అవేవీ ఫలించలేదు. కనీసం వాడి చదువన్నా సాగలేదు. ఇంటరు పూర్తి అయింది, అంతే. ఉన్నఊళ్లో ఉద్యోగం చేసే ఆశకూడా అడుగంటింది. శివుడు శేషును పట్నం పంపాడు.

శివుడికిప్పుడు అరవై అయిదో ఏడు. తన తమ్ముడివల్ల ఏమీ ప్రయోజనం ఉండదని ఆయన ఏనాడో తేల్చుకున్నాడు. భార్య వైపు బంధువులే ఆయనతో ఎక్కువ కలుపుగోలుగా ఉంటూ వచ్చారు. శేషు తన తల్లివైపువాళ్ళనే బంధువుల్లే చూసేవాడు. అందుకే వాడు ఊళ్లోకివచ్చిన మూడోరోజు దాకా సీతప్పను చూడలేదు.

"అంతేరా, శేషూ! ముందు మనం చూడవలసింది మాంచి రికమెండేషన్! తరువాత ఉద్యోగం మాటంటావూ? అబ్బో, కొల్లలు కొల్లలు!" అన్నాడు సీతప్ప దడగా.

"చెట్టంత రికమండేషన్, నువ్వున్నావుగా, బాబాయ్?" అన్నాడు శేషు నవ్వుతూ.

"చెప్పక చెప్పక నా సంగతే చెప్పు! నాదేముంది? నిమిత్త మాత్రం—తామరాకుమీద నీటిబొట్టు—రికమండేషనంటే పేరు చెప్పే సరికి ఠకీమని పని అయిపోవాలి. టంకం పోడిలాగా! బెబ్బేరిక మండేషన్లతో పనికాదు—వేస్ట్—శుష్కదండుగ." కంగారు హెచ్చిన కొద్దీ మాటలు అయోమయంగా ఉండజుట్టటం సీతప్ప అలవాటు.

"అదేమిటి, బాబాయ్? మీ ఆఫీసులోనే ఖాళీ లున్నా యటగా?" అన్నాడు శేషు.

"మా ఆఫీసులోనా? అలాగా? నిజంగానా? ఎవరన్నారు?" అన్నాడు సీతప్ప, కంగారుతో.

"లక్ష్మణమూర్తన్నయ్య చెప్పాడు."

"అయితే విచారింతాం! తప్పేం? తలగొట్టి మొలేస్తారా? ఇష్టమైతే ఇస్తారు, కష్టమైతే మానేస్తారూ! అంతేగాదురా?"

"విచారించటం కాదు. ఇప్పించాలి. విచారించటం ఎవరన్నా విచారిస్తారు. ఇప్పించటం మటుకు నీ వంతు!"

"నావల్ల ఏ మవుతుందిరా? మా మేనేజరు దగ్గిర నాకేమో పెద్ద పలుకుబడి ఉందని లోకమంతా అనుకోవటమేగాని, వట్టిభ్రమ. మన దేష్మీ లేదు!"

"అట్లా అంటే తప్పుతుందనుకున్నావా ఏం? నీకిది తప్పదు," అన్[illegible]డు శేషు.

"ఏం, శేషూ? నీక్కూడా బియ్యం పోసేస్తున్నాను మరి," అన్[illegible]ది రావమ్మగారు వంటింటో నుంచి.

"ఈపూట కాదులే. వాళ్ళు నాకోసం అన్నం వండుతారు," అన[illegible]డు శేషు.

"అలాయితే వాడికి బియ్యం పొయ్యకేవ్! ఏమన్నా చెర[illegible]య్యచ్చుగాని అన్నం ఉట్టి[illegible]య్యగూడదు! అసలే కరువు

కాలం! గుప్పెడు గింజ కనిపించకుండా ఉంది. జనం తిండిలేక అలో లక్ష్మణా అని అల్లాడి పోతున్నారు! ఎక్కడ చూసినా వరదలు! ఇళ్ళకుఇళ్ళు కొట్టుకుపోతున్నాయి, ఏమిటనుకున్నావోనూ! అబ్బబ్బ్హా, చెప్పటానికి వీల్లేదు!" అంటూ సీతప్ప "అదురు" దండకం సాగించాడు.

ఇంతలో సత్యం స్నానంచేసి తడి తువాలు చుట్టుకు వచ్చాడు. "ఏంరా, శేషూ? ఎప్పుడు రావటం? నేను జ్ఞాపకం ఉన్నానా, మరచిపోయావా?" అన్నాడు.

"ఎందుకు మరచిపోవటం? నువు నన్ను గుర్తుపట్టటమేం— నేను నిన్ను మరచిపోవటమేం? ఈ మధ్యలో నాకేం సిరి ఎత్తుకో లేదే?" అన్నాడు శేషు. సత్యం అయిదు నిమిషాలు మాట్లాడితే శేషుకు చిరాకెత్తటం పరిపాటే. కాని యువకులకు తమ వయసు వాళ్లదగ్గిర సహనం చాలా ఉంటుంది. అంచేత శేషు సరిపెట్టు కుంటూ ఉండేవాడు. ఈసారి సత్యం నోరు తెరుస్తూనే చిరా కెత్తించాడు.

"ఏదో పేపరు ఆఫీసులో పని చేస్తున్నావుటగా? బాబాయి పని చేసేచోటే నువ్వూ చేయక పోయావా?" అన్నాడు శేషు మాట మారుస్తూ.

"ఒరే, శేషూ! అటువంటి పనులు నాకు సుతరాం ఇష్టం లేదు. సత్యాన్ని తీసుకుపోయి మా యజమానికి చూపించి, 'ఏ[illegible]ండీ, వీడు మా అబ్బాయి. వీడికి ఉద్యోగం కావాలి. మన ఆఫీసులో [illegible]దని పించుకునిగాని మరోచోట ప్రయత్నించదలచలేదు! ఏమంట[illegible]రు?' అంటే మహారాజులా, కళ్ళకద్దుకొని ఉద్యోగం పారెయ[illegible] లేక పోయారా? నేనాపని చెయ్యేం లేదు. నేచెప్పేదీ, ఎందుకొచ్చి[illegible]ంది? మొహమాటం కొద్దీ ఇచ్చే[illegible]కో, ఇచ్చిందగ్గిర్నుంచీ, [illegible] వీడి

కింతమేలు చేశాం గదా,' అని లోపల అనుకుంటూనే ఉంటారు. నేచెప్పింది సబువే నంటావా ?" అన్నాడు సీతప్ప.

శేషు మందహాసం చేసి, కావచ్చునన్నట్లు తల ఆడించాడు. సీతప్పకు ఉద్యోగం ఇప్పించినప్పుడు తనతండ్రి దొరతో సరిగా ఇలాగే మాట్లాడినట్టు శేషు అదివరకు పదిసార్లయినా విని ఉంటాడు. ఉద్యోగం ఇప్పించడానికది తారకమంత్రం అనుకున్నందుకు శేషుకు నవ్వొచ్చింది, కాని ఈవంకపెట్టి ఆయన తనకు తొంటచెయ్యి చూపటంకూడా శేషు గ్రహించాడు. ఒక సంగతి శేషుకు తెలీదు. సీతప్ప పనిచేసే ఆఫీసులో యాభై, అరవై దాటిన ఉద్యోగాలు లేవు. ఎక్కడా ఉద్యోగం దొరకనివాళ్ళు అక్కడికి చేరతారు. అదొకరకమైన అనాధాశ్రమం.

ఒకవేళ పెద్ద ఉద్యోగాలుంటే సీతప్ప తన కొడుకుకోసం ప్రయత్నంచేసి ఉండేవాడని కాదు! సీతప్పను గురించి ఈ విషయం తెలుసుకోనివాళ్లు, సీతప్పను ఎరగరని చెప్పాలిసిందే!

కాస్సేపు కూచుని అదీ ఇదీ మాట్లాడి, "అమ్మయ్యో! అప్పుడే ఎనిమిదిన్నర అయిందర్రోయ్!" అని సీతప్ప పెడబొబ్బ పెట్టగానే శేషులేచి వెళ్ళిపోయాడు. "ఏమర్రోయ్, వేగిరం! వేగిరం!" అని ఆయన అనటం ఆ కుర్రాడికి వినిపించింది. తన బాబాయి ధోరణి చూస్తే మతికాస్త చలించిందేమోనని శేషుకు అనిపించింది. కాని ఆవిషయమై అతను ఆటే బాధపడలేదు.

శేషు మళ్ళీ సీతప్పగారి ఇంటికేసి రాలేదు. మర్నాడూ, ఆ మర్నాడూ గడిచాక నాలుగోనాడు అకస్మాత్తుగా సీతప్పకు శేషు జ్ఞాపకం వచ్చి, "అన్నట్టు, శేషూ ఏమయాడూ ?" అని తననుతాను అడుక్కున్నాడు. తరువాత కొడుక్కేసి తిరిగి, "ఏరా, శేషు మళ్ళీ కనపళ్ళేదుగా ?" అని అడిగాడు.

"ఆ మాటే నేనూ అడుగుదామనుకుంటున్నా, నాన్నా!" అన్నాడు సత్యం.

"ఏమిటండీ అదీ? శేషూయే? మళ్లీ కనపడ్డేలేదూ? పాపం!" అన్నది రావమ్మ వంటింటో నుంచి, చాలా చెడ్డవార్తవిన్న దాని గొంతుపెట్టి.

"చాలా చిత్రంగా ఉందే!" అన్నాడు సీతప్ప, తన డిటెక్ష నంతా పాడైపోయిందని గ్రహించిన షర్లాక్ హోమ్స్‌లాగా. సత్యం కూడా దీర్ఘంగా ఆలోచించాడు.

"సోమిదేవిని ఎప్పుడు తీసుకొస్తామా అని!" అన్నాడు సీతప్ప, చాలా సేపట్నుంచి అదే తేలక కొట్టుకుంటున్న వాడల్లే.

"పెద్ద పండక్కి అమ్మినీ ఆ పిల్లవాణ్నీ కూడా రమ్మంటే సరి!" అన్నది రావమ్మ.

"ఉత్తరం రాయటం కాదులేవమ్మా! వెళ్ళి తీసుకురావాలి! నే పోనా, నాన్నా?"

"దానికేం? మహారాజులా వెళ్ళొచ్చు. నీకు శలవు పుట్టాలే గానీ!"

ఇదంతా ఉత్తుత్త చర్చ. నాలుగు నెల్ల కోసారి ఈ విషయం చర్చిస్తూనే ఉంటారు. తీర్మానాలు చేస్తూనే ఉంటారు. తమకూతురు అవతల మొగుడితో అందరిలాగే కాపరం చేస్తున్నదనే భ్రమను [illegible]ఢ పరుచుకోవటానికి ఈ చర్చ పనికొస్తూంటుంది. అయితే సీతప్ప [illegible]టి నాలుగుగోడల మధ్య ఏ చర్చకూడా కేవలం ఒకే ప్రయోజనం క[illegible]సం జరగటానికి వీల్లేదు గనక, ఇప్పుడీ "సోమిదేవి" చర్చ శేషు సమ[illegible]కు ఉద్వాసన కొట్టటంకోసం తీసుకురాబడింది.

అయితే శేషు అంత సులువుగా ఉద్వాసన కాలేదు. ఆ[illegible]ాట సీతప్ప ఆఫీసులో అడుగు[illegible] యజమాని పిలుస్తున్నా[illegible]డని

చెప్పారు. సీతప్పకు ముచ్చెమటలు పోశాయి. "పిల్చారా? నన్నే? మరొకర్ని కాదుగదా! నువ్వేం కంగారు పడకు! ఇదుగో ఇప్పుడే వెళుతున్నా!" అంటూ సీతప్ప, తనవల్ల ఏ లోపం జరిగి ఉండడానికి వీలుంటుందా అని శరవేగంతో మూడు లోకాలూ ఒక్కసారి తిప్పి చూసుకున్నాడు.

తీరా వెళ్ళాక యజమాని తనచేతిలోనున్న ఓ కాగితంకేసి చూసి, "పి. శేషగిరిరావు మీ వాడేట గదూ?" అన్నాడు.

"నాకా విషయం అంత బాగా తెలీదండీ! వాకబుచేసి చెబుదునా? పేరేమన్నారూ?" అన్నాడు సీతప్ప బ్రహ్మాండంగా అదురుకుంటూ.

"వాకబు చెయ్యటమేమిటయ్యా, వెర్రి బ్రాహ్మడా? ఉద్యోగానికి దరఖాస్తు పెట్టాడు. ఇంతకుముందే వచ్చి చేతికిచ్చి వెళ్ళాడు. మీ అన్నకొడుకునని చెప్పాడు."

"చిత్తం, చిత్తం! మావాడా? శేషూ! వచ్చాడాండి? ఇచ్చాడాండి? మొన్ననేగాదూ—మొన్నెలా?-అటు మొన్నో, ఆటుమొన్నో కనిపించి, ఉద్యోగంకోసం వచ్చానవటాని—"

"కుర్రాడు చురుగ్గానే కనబడ్డాడు—"

"చురుకేవిటండీ? మాంచి ఇదైనవాడులెండి! ఒకటే ఫస్టు మార్కులు!"

"కాలేజీ చదువు చదివి ఉండవలిసింది!"

"చిత్తం, చిత్తం! యూనివర్సిటీ ఫస్టున వచ్చునండి! ఎంత తెలివి, ఎంత ఇదీ!"—

"కాని డబ్బులేక చదువు మానేశాట్ట! అన్యాయం."

"అన్యాయం కాదుటండీ మరీ? ఘోరంలెండి! వాడి చదువంతా తగులడిపోయిందనుకోం! బూడిదలో పోసిన పన్నీరయిపోయింది! అడివిగాసిన వెనె[illegible]ండి!"

"మనకు పనికొచ్చేట్టున్నాడు. వేసుకుందా మంటారా?"

సీతప్ప పెదిమలు నొక్కుకుని, "ట్రై చేసి చూడదగినవాడే నండి!" అన్నాడు.

"ఏదో అనుమానంగా చెపుతున్నారే?"

"అనుమానమాండీ? అనుమానం దేనికండీ? కొన్నాళ్ళు శాంపిల్‌గా చూస్తే రంగు తెలిసిపోతుందిలెండి."

"మీ పూచీమీద తీసుకుందామనుకుంటున్నాను."

సీతప్పకు వణుకు పుట్టింది.

"వాడు పని చేసుకుపోయే ధోరణి చూశాక ఎవరి పూచీ అక్కర్లేదండి! అన్నమంతా పట్టిచూడాలా? అందులోనూ తమబోటి అనుభవజ్ఞులు ఇట్టే వాసన పట్టెయ్యగలరాయెనూ!" అన్నాడు సీతప్ప.

"రేపు ఆదివారం. ఎల్లుండినుంచీ పనిలోకిరమ్మని చెబుతారా?"

"నే కబురుచేస్తాలెండి!"

"కబురు చేస్తారా? మీ ఇంటో ఉండటంలేదా?"

"వాడి దగ్గిరబంధువు లున్నారులెండి."

"మీకన్న దగ్గిర బంధువులా?" అన్నాడు యజమాని ఆశ్చర్యంతో.

"చిత్తం, చిత్తం! నా ఉద్దేశం వేరులెండి. నేను సయ[illegible]ా పింతండ్రినే అయినా, రావటం పోవటం తక్కువలెండి. వస్తా, పోతూంటేనే గదండి బంధుత్వాలూ! వాడి తల్లివేపు బంధువుల[illegible]తా దగ్గిర్లో ఉన్నారాయె. నేను విసిరేసినట్టు దూరాన ఉంటిని. అంత[illegible]చే మరేమీ లేదండి."

"జీతం ఎంత వెయ్యా[illegible]?"

"నేను తమకు చెప్పేపాటివాణ్ణాండి?"

"అరవైమీద ప్రారంభించి చూద్దామని ఉంది."

"ఓ కొల్ల! చాలునండి. యాభైమీద రమ్మన్నా వస్తాడు లెండి! పెళ్ళి అదీ యింకా కాలేదాయెను. ఒంటరిగాడు. ఎక్కు విచ్చినా సినిమాలకనీ, దానికనీ తగలేసుకుంటాడే తప్ప సవ్యంగా ఉపయోగపడదులెండి."

"ఇంటికి తాను డబ్బు పంపాలిసిన పరిస్థితికూడా ఉందన్నాడే?" అన్నాడు యజమాని.

"పంపిస్తే ఇంక లేందేవిటండీ?"

"పంపించే మచ్చుకాదా ఏమిటి?"

"ఎందుకు పంపడులెండి! పంపక తప్పుతుందా ఏమిటి? తండ్రా, మరొకడా? కష్టం వచ్చినపుడు పిల్లలు ఆదుకోకపోతే మరెవరు ఆదుకుంటారు చెప్పండి!"

"అందుకనే అరవైమీద వేసుకుందామనుకున్నా!"

"అలాగే చెయ్యండి! దానికేంభాగ్యం!"

యజమానితో మాట్లాడటం పూర్తిచేసి సీతప్ప తనసీటులో వచ్చి కూచుంటూ, "ఎలాగైతేనేం, శేషును ఓ వొడ్డున వేశాం. ఈకబురు విని అన్నయ్య చాలా సంతోషిస్తాడు. సంతోషించడూ మరి? అరవై రూపాయలంటే మాటలా. ఏదో వేణ్ణీళ్ళకి చన్నీళ్ళు తోడూ!" అనుకున్నాడు. శేషుకు ఉద్యోగం కావటంలో తాను నిర్వహించిన పాత్రను గురించి ఆలోచిస్తున్నకొద్దీ తన చాకచక్యం తలచుకుని తనకే ఆశ్చర్యమైంది. ఆ భోగట్టా అంతా తన భార్యకీ, కొడుక్కీ ఎలా చెప్పాలో వివరంగా ఆలోచించి పెట్టుకున్నాడు సీతప్ప.

ఇంటోకి పోతూనే ఆయన, "ఇదిగో, విన్నావుటే?" అన్నాడు.

“ ఏమిటండీ ?” అన్నది రావమ్మ ఆత్రంగా.

“ ఐపోయింది ! ఉద్యోగం ఐపోయింది !”

“ ఎవరికీ ?”

“ నువు తొందరపడకు ! ఇంకెవరికి ? శేషుకే.”

“ చెప్పరేం ? ఎక్కడా ?”

“ ఇంకెక్కడోనా ? మా ఆఫీసులోనే !”

“ ఇంకేం ? సాధించారన్నమాటా ! ఆమాత్రం ఉపకారం చెయ్యొచ్చులెండి.”

“ తప్పుతుందా ఏమిటి ? పాపం, అవతల శివుడన్నయ్య ఎటువంటి స్థితిలో ఉన్నాడో తెలుసా ?”

“ కాదుటండీ మరీ ?”

“ కాకపోయినా, అయినవాళ్ళకు చేసుకోక ఇంకెవరికి చేసుకుంటాం ?”

“ మా బాగా చెప్పారు. కొందరు ఐనవాళ్ళక్కూడా చిన్న మెత్తు సాయం చెయ్యరండోయ్ !”

“ ఉండరూ మరీ ? అటువంటివాళ్ళూ ఉంటారు.”

ఇంతలో సత్యంకూడా వచ్చాడు.

“ విన్నావురా ?” అన్నాడు సీతప్ప.

“ ఏమిటి, నాన్నా ?” అని సత్యం ఆత్రంగా అడిగాడు.

“ శేషుకి మీ నాన్న ఆఫీసులో ఉద్యోగం అయిందిట్రోయ్ !” అన్నది రావమ్మ.

“ నిజంగానా, నాన్నా ? ఎంత జీతం ?”

“ ప్రస్తుతానికి అరవయ్యే ! అదికాదు అసలు సంగతి. నేను ఎంత ట్రిక్కు చేశానో తెలుసా

"ఏమిటి, నాన్నా? ఏం చేశావేం?"

"ఒరే, నువ్వు నమ్మవుగానీ నన్ను పిల్చి మా యజమాని, 'మీ శేషున్నాడే వాడికి ఉద్యోగం ఇస్తామా ఏమిటి?' అని అడిగాడు. నేనేంచేశాననుకున్నావ్? కొంచమైనా ఆత్రం కనిపించనిచ్చాననుకున్నావా? నేను ఏమాత్రం ఆత్రమైనా చూపించి ఉందునూ, ఈ ఉద్యోగం వాడి కయేది కాదంతే! ఒరే, నువ్వు నమ్మవుగానీ మధ్యలో మా యజమానున్నాడే, 'ఏమండీ మీవాడికి ఉద్యోగం కావటం మీకు ఇష్టం లేదా ఏమిటి?' అనికూడా అనేశాడు. అటువంటప్పుడు మనం ఎంత నిర్లిప్తంగా కనిపిస్తే అంత మంచిదిరా! చాలమందికి ఈ ట్రిక్కు తెలీదు. వాళ్ళేంచేస్తారో తెలుసా? 'బాబ్బాబు, మా వాడికి ఎలాగైనా ఉద్యోగం ఇచ్చేద్దురూ!' అని బయటపడిపోతారు. వెంటనే యజమాని ఏంచేస్తాడో తెలుసా? 'చూద్దాంలెండి! ఇంకా ఆ ఖాళీలో మనిషిని వెయ్యటం గురించి ఏవీ నిర్ణయించలేదులెండి! వచ్చే నెల మరోసారి జ్ఞాపకం చెయ్యండి!' అని బిర్రబిగుసుకు పోతాడు. అ తరువాత నువు చేసేదేమీ ఉండదు. ఆ తమాషా చూశావా?"


"బాగా కనిపెట్టావు, నాన్నా!"


అంతకంతకీ ఉత్సాహం పెరిగిపోతున్నది సీతప్పకి.

"జీతం మాటొచ్చింది. అరవై వేస్తామా అన్నాడు యజమాని. ఎందుకు యాభై చాలదాండీ అన్నా. అందులో గమ్మత్తు గమనించూ! వెంటనే ఆయన 'కాదులెండి, అరవై వేద్దాం,' అన్నాడు. నే నింకో పది పెంచటానికి ప్రయత్నించానో, ఆయన ఇంకో పది తగ్గించి యాభయ్యే వేసి ఉండును. వాళ్లు మనని ఇటువంటప్పుడే ఒక పట్టు పట్టి చూస్తార్రా! మనం ఎక్కడా వెలితి కాకూడదు మరి!"

ఈ ధోరణిలో భోజనానికి లేచేదాకా మాట్లాడి సీతప్ప తన ప్రవర్తనకు వెండి బంగారాలు పులుముకోవటమేగాక, తన కొడుక్కు ప్రాపంచిక విజ్ఞానం చాలా అందించాననే సంతృప్తి కూడా పొందాడు.

తాను తండ్రినుంచి చాలా విషయాలు నేర్చుకున్నానన్న సంతృప్తి సత్యానికి కూడా కలిగింది.





నాలుగు

ఆదివారం ఉదయం పెందలాడే వచ్చి శేషు సత్యాన్ని తన వెంట తీసుకెళ్ళాడు. సరిగా ఆ సమయానికి సీతప్ప ఇంట్లో లేడు, బజారుకు వెళ్ళాడు.

"మా నాన్నను రానీ, చెప్పివస్తాను," అన్నాడు సత్యం శేషుతో. శేషు నవ్వాడు. సత్యం చిన్న బుచ్చుకున్నాడు.

"మీనాన్న బజారుకేగా వెళ్లాడూ? మనంకూడా అటే పోతున్నాం పద," అన్నాడు శేషు.

దొడ్లోనుంచి రావమ్మగారు వచ్చి శేషునుచూచి, "వచ్చావా, శేషూ? నీకోసం మీబాబాయి ఒకటే కలవరింత! ఆనాడనగా కనబడి వెళ్ళితివి. మళ్ళా ఇటుకేసి తొంగిచూడక పోతివి! అన్నట్టు నీకు మీ బాబాయి ఉద్యోగం ఇప్పిస్తున్నార్టగా?" అన[illegible]ది.

"అవును, బాబాయిని బాధపెట్టడ మెందుకని నేనే వెళ్ళి మ[illegible]గ్గాడి అప్లికేషను ఇచ్చి వచ్చాను."

"పోనీ పాపం, ఏదో ఇంత—! నువూ ఆయనా ఒకచోట ఉం[illegible]ారు!"

"అవును. ఏరా, సత్యం, మనం పోదామా? ఏవమ్మా, పిన్నీ, సత[illegible]్యన్ని ఈపూట నావెంట పట్టుకెళ్ళి పోతున్నాను. వాడు మళ్ళా రా[illegible]కే ఇంటికి రావటం!" అ[illegible]శేషు.

"అమ్మయ్యో, పిల్లడు అంత సేపూ ఒంటరిగా తిరుగుతాడా?" అన్నది రావమ్మ మాతృహృదయం ఒక్కసారిగా పొంగి పొర్లుతూ.

"ఒంటిగా ఎందుకుంటాడూ? జంటగా నే నుంటినిగా?" అన్నాడు శేషు.

"ఆఫీసున్న రోజు నన్ను విడిచి ఇద్దరూ వెళ్లిపోతారు గదా. ఎప్పుడన్నా ఇలా ఆదివారం వస్తేనే మేం ఒకచోట ఉండేది. అందుకనే వాళ్ళనాన్న ఆదివారం మటుకు ఇలా ఇల్లు విడచి అలా వీధిలోకి అడుగెట్టరు! ఆయన ఏమంటారోనూ!"

"మేంకూడా బజారువేపే వెళుతున్నాంగా. అక్కడ బాబాయి కనిపిస్తాడు. నాకూ ఆయనతో పని వుంది. ఈ ఉద్యోగం సంగతి మాట్లాడాలి," అన్నాడు శేషు.

రావమ్మ నిట్టూర్చి, "సరే వెళ్ళిరండి! ఒరే బాబూ! మీనాన్న కోసం ఆ పెద్ద అంగట్లోనూ, మార్కెట్‌లోనూ చూడు! పిల్లణ్ణి కాస్త కనిపెట్టుండు నాయనా, శేషూ!" అన్నది.

సత్యం పొట్టిచొక్కామీద మామూలు చొక్కా తొడుక్కుని, చాలా ఘోరమైన తప్పిదం చేస్తున్న వాడిలాగా బాధపడుతూ, పరపురుషుడి వెంట ఒంటరిగా తెలియని చోటుకు బయలుదేరే ఆడదానిలాగా భయపడుతూ, శేషు వెంట బయలు దేరాడు.

"నువ్వింకా ఇడ్లీ కాఫీ తీసుకోలేదుగా?" అని దారిలో శేషు సత్యాన్ని అడిగాడు.

"నేను ఎన్నడూ కాఫీ తాగలేదు. అలవాటులేదు. మొహం కడుక్కోగానే కాసిన్ని పాలు తాగుతాను. తరువాత భోజనం చేస్తాను," అన్నాడు సత్యం.

"పాలు అరుగుతాయిరా నీకూ?" అని వేళాకోళానికి అడిగాడు శేషు.

"అమ్మ పాలలో సగానికి సగం నీళ్ళు కలిపి ఇస్తుంది. అవైనా కొంచమే తాగుతాను," అన్నాడు సత్యం. కాఫీ తాగే వాళ్ళంతా ఏదో పాపంచేసే వాళ్ళేననీ, తనలాగా కాఫీ కూడా తాగనివాళ్ళు బహుకొద్దిమంది ఉంటారనీ సత్యానికి తెలుసు—వాళ్ళనాన్న చాలా సార్లు చెప్పాడు. వినగా, వినగా మనుషులకు అర్థంకాని విషయాలలో కూడా గురి కుదురుతుంది. సత్తు, చిత్తు, పరమాత్మల్లో విశ్వాసం ఉన్నవాళ్లు బోలెడంతమంది ఉన్నారు. అటువంటప్పుడు కాఫీ తాగనివాడు మహాపుణ్యాత్ముడన్న విశ్వాసం కుదరటం ఎంతసేపూ?

శేషు మాట్లాడకపోవటం చూసి, వాడికి తనమీద అదివరకు లేని గౌరవం కొంత కొత్తగా ఏర్పడి ఉంటుందనుకున్నాడు సత్యం. తననుగురించీ, తన పెంపకం గురించీ, తనను పెంచినవాళ్లను గురించీ శేషు ఏమనుకుంటున్నాడో తెలిసివుంటే సత్యం నడిరోడ్డుమీదే మూర్ఛ పోయేవాడు!

"కాఫీహోటల్‌కి పోయి తరువాత మీనాన్నని వెదుకుదాం," అన్నాడు శేషు, ఒక హోటల్ ముందు ఆగి.

"కాఫీహోటలే? నేను రాను!" అన్నాడు సత్యం.

"చాదస్తం మొగుడు వేషా లెయ్యక, రా! కాఫీహోటల్లోకి వస్తే మైలపడవులే! ఇష్టమైతే తింటావు, లేకపోతేమానావు," అం[illegible] శేషు సత్యాన్ని రెక్క పుచ్చుకుని కాఫీహోటల్లోకి లాక్కు పో[illegible]డు.

హోటల్లో చాలామంది "పాపులు" ఇడ్లీ, దోసే, వడా, పొం[illegible]ల్ మొదలైనవి—పనివాళ్ళు రుబ్బినవీ, నూరినవీ—తింటు న్నా[illegible]రు; సర్వర్లుకూడా బ్రాహ్మణులని నమ్మకం ఏమీలేదు! అందరూ కాఫీ తాగుతున్నారు!

"నువుకూడా రెండిడ్లీ తి[illegible] అన్నాడు శేషు.

"అమ్మయ్యో!" అన్నాడు సత్యం, వద్దంటే సరిపోయే దానికి.

"పోనీ ఒక్కటి తిను!" అన్నాడు శేషు, ఇంకొంచెం పడి పిద్దామని.

"ఊహూఁ!"

"మనం భోంచేసేటప్పటికి ఏవేళ అవుతుందో!"

"ఫరవాలేదు. నాకు అలవాటే!"

"సరే నీ యిష్టం!"

శేషు టిఫినూ, కాఫీ తెప్పించుకున్నాడు.

"సార్ కెన్నా వేణుం?" అన్నాడు సర్వరు సత్యంకేసి చూసి. సత్యం తల అడ్డంగా తిప్పి తనకేమీ అక్కర్లేదని చెప్పాడు.

శేషు కాఫీ ముగించి లేచాడు. ఇద్దరూ బయటికి వచ్చారు. బయట కిల్లీకొట్టులో పత్రికలు కూడా ఉన్నాయి. శేషు వాటికేసి కొంచంసేపు చూసి ఒక పత్రిక తీసుకున్నాడు.

"ఇదేమిటి? కొత్త పత్రికల్లే ఉందే?" అన్నాడు సత్యం.

"దీని పేరు న్యూ టైమ్స్, సోవియట్ వారపత్రిక," అన్నాడు శేషు.

"కమ్యూనిష్టు పత్రికా? నువు కమ్యూనిష్టు పత్రికలు చూస్తావా ఏమిటి?" అన్నాడు సత్యం ఆశ్చర్యంతో.

శేషు కళ్ళు మెరిశాయి. సత్యాన్ని గురించి అతనికున్న జ్ఞానం దీనితో సమగ్రమైనట్టు కనపడింది. అవును, సత్యం పాపాల జాబితాలో కమ్యూనిజం లేకపోతే ఆ జాబితా పూర్తి కావడానికి వీల్లేదు. తాను ఈ సంగతి ముందే ఊహించుకోలేక పోవడం తనదే పొరబాటు.

"చూస్తావా, ఏమిటి?" అంటూ శేషు తనచేతిలో ఉన్న పత్రికను సత్యంకేసి చాచాడ

"వద్దు, వద్దు!" అంటూ సత్యం ఆ పత్రికకేసి పామును చూసినట్టు చూసి, తనచెయ్యి వెనక్కు పెట్టుకున్నాడు.

"అవును, నీబోటివాళ్లు ఇటువంటి పత్రికలు చదవటం మంచిది కాదు. దీనినిండా ఖూనీలు, హత్యలూ ఉంటాయి. చదువుతుంటే భయంవేస్తుంది," అన్నాడు శేషు, బూచిని చూపి పిల్లాణ్ణి భయపెడుతున్నట్టుగా.

"నిజమేరా, డిటెక్టివు నవలలు చదువుతున్నా భయంగానే ఉంటుంది," అన్నాడు సత్యం.

"అవి చదువుతావా ఏమిటి?"

"మా ఆఫీసుకు చాలా వస్తాయి. తీరిక ఉన్నప్పుడల్లా చదువుతా. చాలా బాగుంటాయి."


"అదుగో, ఆ వచ్చేది మన బస్సే. ఎక్కేద్దాం!" అన్నాడు శేషు.

"మా నాన్నను వెతకొద్దూ?"

"పిచ్చివాడా, మీ నాన్నెక్కడికి పోతాడు! మళ్ళీ ఇంకో బస్సు రావటానికి అరగంట పడుతుంది."

శేషు బలవంతాన సత్యాన్ని బస్సులోకి తోశాడు. సత్యం మొహం చూస్తే ఏ క్షణాన బావురుమంటాడో అనిపించింది శేషుకి. అతనికి మండిపోయింది. "ఈ సత్యంగాడు నిజంగానే ఏడిచాడో, పరిగెత్తే బస్సులోంచి తోసేస్తాను! తొయ్యకపోతే నాపేరు శేషు కాదు!" అనుకున్నాడు. సత్యం మొహం చూడటం ఇష్టంలేక పత్రిక తెరిచి చదవసాగాడతను. సత్యం కిటికీలోనుంచి బయటికి చూస్తూ, పక్కగా వెళ్ళే ఒక్కొక్క ఇంటికీ, దీపస్తంభానికీ అప్పగింతలు చెబుతున్న వాడల్లే కనబడ్డాడు.

బస్సాగే చోటికి శేషు ఇల్లు ఆటే దూరంలేదు.




శేషు పినతల్లి కొడుకు లక్ష్మణమూర్తిని సత్యం అదివర కెన్నడూ చూడలేదు. అతనికి పాతికేళ్లుండవచ్చు. ఏదో గవర్నమెంటు ఆఫీసులో పని చేస్తున్నాడు. వాళ్ళ ఆఫీసింకా ఆంధ్రకు వెళ్ళలేదు. అతను వరండాలో కుర్చీ వేసుకు కూచుని పత్రిక తిరగేస్తున్నాడు. లోపల ఎవరో వీణవాయించటం వినబడుతున్నది. రేడియో అయి వుంటుందనుకున్నాడు సత్యం. మనుషులు వందలకు వందలుపోసి రేడియోలు ఎందుకు కొంటారో అతనికి ఎన్నడూ అర్థమయేది కాదు. సిగరెట్టు కాల్చటంలాగే, రేడియో కొని వినటాన్ని కూడా సత్యం పాపాల జాబితాలో వేశాడు.

"వీడేరా, మా బాబాయికొడుకు సత్యం!" అని శేషు సత్యాన్ని పరిచయంచేశాడు.

"నా గదిలోకి పోదాం," అంటూ లక్ష్మణమూర్తి లోపలికి దారితీశాడు.

ఆ గదిలోకి అడుగుపెడుతూనే సత్యం కొయ్యబారిపోయాడు. ఎదురుగా గోడకి ఒక నగ్నస్త్రీ ఫోటో ఫ్రేముకట్టి తగిలించి ఉన్నది! సత్యానికి అంత ఘాత ఎన్నడూ తగలలేదు. అతనికి కాళ్ళు వణికినట్టయింది, ఊపిరి సరిగా ఆడలేదు. సత్యం మొహం పక్కకి తిప్పేసుకున్నా, ఆ నడుమూ, తొడలూ కళ్ళఎదట ఆడుతూనే ఉన్నాయి! కళ్లు మళ్ళీ ఆ ఫోటోమీదికి పోగూడదని సత్యం చాలా గట్టిప్రయత్నం చేశాడు.

నిజానికి సత్యాన్ని అదరగొట్టింది నగ్నస్త్రీ చిత్రంకూడా కాదు. ఎవరూ చూడకుండా అటువంటి బొమ్మలు చూడటానికి సత్యానికి అభ్యంతరం లేదు. కాని అటువంటి ఫోటోలను బహిరంగంగా గోడకి తగిలించినవాళ్లను అతను అర్థంచేసుకోలేక పోయినాడు. ఏ లెక్కనా వాళ్లు "మంచి" కావటానికి వీల్లేదు. ఈ లక్ష్మణ



మూర్తి కొంపలో ఆడవాళ్లుండరూ—తల్లో, పెళ్ళామో? ఇటు వంటి బొమ్మలు వేళ్ళాడ గట్టాక వాళ్లు చెడిపోరూ? ఇంకే మన్నా ఉందా?

అతను ఈ విధంగా అనుకుంటుండగానే ఒక స్త్రీ పళ్లెంలో మూడుగ్లాసుల కాఫీ తెచ్చింది. మనిషి చాలా నాజూకుగా ఉంది. అంత నాజూకైన మనిషిని సత్యం ఎన్నడూ ఎక్కడా చూడలేదను కున్నాడు. పచ్చగా, సన్నగా ఉంది. మెడలో ఒక సన్నని గొలుసుంది. చేతులకి రెండేసి సన్నని బంగారుగాజు లున్నాయి. చివరకు ఆవిడ కట్టుకున్న చీరెకూడా సన్నగానే ఉంది.

ఆవిడ ఒక కాఫీగ్లాసు లక్ష్మణమూర్తికీ, యింకొకటి శేషుకూ ఇచ్చి, మూడోది సత్యం కివ్వబోయింది. సత్యం ఆమెవంక బెదిరిన గొడ్డల్లేచూసి చెయ్యి వెనక్కి పెట్టుకున్నాడు.

"వాడు కాఫీ తాగడులే!" అన్నాడు శేషు.

"పోనీ ఓవల్టిన్ తాగుతారా?"

"ఏమీ తాగను," అన్నాడు సత్యం జీరబోయిన గొంతుతో.

"వాణ్ణి వొదిలెయ్యవమ్మా, వదినా!" అన్నాడు శేషు నీరసంగా.

"మాకు కంపెనీగా నువ్వూ తాగరాదా?" అన్నాడు లక్ష్మణమూర్తి.

"ఆ వీణాపాణి కాఫీ తాగదా?" అని అడిగాడు శేషు.

"లలితా?" అని పిలిచింది ఆడమనిషి.

వీణ ఆగింది.

"ఏమిటే?"

"నిన్ను శేషు పిలుస్తున్నాడు."

"శేషుకూ, నాకూ, ప[illegible]?"

"అదేమిటే, లల్లీ? నాకు పనీ, నీకు పాటా!" అన్నాడు శేషు.

కాస్సేపట్లో ఇంకోపిల్ల ఆ గదిలోకి వచ్చింది. లలిత అయి వుండాలి. అంతా మొదటి ఆవిడ పోలికగానే ఉంది గాని, ఇంకా చిన్నది. పావడా, వోణీ వేసుకున్నది. జుంకాలు పెట్టుకున్నది.

"ఇంద, పత్నీభాగం!" అన్నాడు శేషు.

"ఎంగిలి చేశావా?" అని అడిగింది లలిత.

"ఎంగిలి కావాలంటే అలాగే చేస్తాను," అంటూ శేషు కాఫీ కొంచెం తాగి లలితకు అందించాడు. లలిత గ్లాసు తీసుకుని తాగటం చూసి సత్యం నిర్ఘాంతపోయాడు.

లలిత కాఫీ కొద్దిగా రుచిచూసి, "తీపి!" అన్నది, మొహం చిట్లిస్తూ.

సత్యమూ, లలితా తప్ప మిగిలిన ముగ్గురూ నవ్వేశారు.

లలిత తనను కానట్టుగా మొహంపెట్టి కాఫీ గడగడ తాగెయ్య సాగింది.

"అయ్యో! అయ్యో! అంతా తాగేస్తోంది!" అన్నాడు శేషు లబలబ లాడుతూ.

"ఎంగిలిచేసి ఇచ్చినందుకు అదే శిక్ష!" అన్నది లలిత.

"లలితా, లలితా! కొంచెం మిగుల్చు! కనీసం నీ ఎంగిలి ఎట్లా ఉంటుందో నన్ను రుచి చూడనీ!"

"నాకన్న చేదుగా తాగుతావు, ఈ పానకం నువు తాగ లేవు!" అంటూ గ్లాసులో మిగిలివున్న ఔన్సు కాఫీని లలిత శేషుకి ఇచ్చింది. అతను అది కాస్తా గొంతులో పోసుకుని, "ఇది చేదుగానే ఉందే!" అన్నాడు.

మళ్ళా ఆ ముగ్గురే

"నాతో మాట్లాడకసలు!" అంటూ లలిక లోపలికి పరిగెత్తి పోయింది.

ఇదంతా చూస్తున్న సత్యం మనస్సు స్తంభించి పోయింది. ఈ ఇంట్లోవాళ్ళకు మంచీ, చెడూ—నీతీ, నియమమూ ఏమీ లేవనీ, అన్నీ వొదిలేశారనీ అతను నిర్ణయించుకున్నాడు. ఎప్పుడు ఎలా ఈ ఇంటి నుంచి బయటపడటమా అని అతనికి పట్టుకున్నది. జేబులో డబ్బు లేకుండా వచ్చేశాడు. ఇంటినుంచి బయలుదేరేటప్పుడు తల్లి సంజ్ఞ చేసింది. మళ్ళా శేషు ఇంటిదగ్గిర దిగబెట్టినదాకా తనస్థితి ఖైదీస్థితే!

"ఈవిడే శకుంతల, మా మూర్తన్నయ్య భార్య. ఆ వీణ వాయించే దురాత్మురాలు ఈవిడ చెల్లెలు-ఎప్పటికైనా నన్ను చేసుకు తీరవలిసిందే! ఎప్పుడా అన్నదే ప్రశ్న. ఉద్యోగం లేనివాణ్ణి పెళ్ళాడ నంటోంది. ఆర్టిస్టులు ఉద్యోగాలు చెయ్యరంటే వినదు," అన్నాడు శేషు.

"నీకుద్యోగం దొరికిందిగా? ఉద్యోగం వేయించానని నాన్న అన్నాడే?" అన్నాడు సత్యం.

"తను వేయించానన్నాడా? ఎప్పుడు వేయించాట్ట?" అన్నాడు శేషు, ఆశ్చర్యంతో.

"నిన్న నాన్న ఆఫీసుకు వెళ్ళగానే యజమాని పిలిచాట్ట. నీ ఉద్యోగం విషయం మాట్లాడాట్ట. అన్నట్టు అమ్మ చెప్పలా?" అని సత్యం అడిగాడు.

"నాకు ఉద్యోగం వచ్చినట్టు తెలుసులే. నిన్ననే తెలుసు. నేను తొమ్మిదిన్నరకే వెళ్లి అరవై రూపాయల జీతంమీద ఉద్యోగం వేయించుకొచ్చా! మీ నాన్న ఎప్పుడు వేయించాడా అని నా అనుమానం. నన్ను గురించి ముందే సిఫార్సుచేశాడు గామాలు. నేను యజమానిని అడిగితే యజమాని [illegible]హం వేసి, 'సీతప్పగారు నాకు

చెప్పనే లేదే ?' అన్నాడు. మీ నాన్నో ఆ యజమానో తెలీదుగాని, ఇద్దర్లో ఒకరు అబద్ధం ఆడారు."

సత్యం మాట్లాడలేదు. అతనికీ సీతప్పకూ అదే తేడా. కంగారు పడ్డప్పుడు సీతప్ప వదరటం ఆరంభిస్తాడు. సత్యం రాయల్లే అయిపోతాడు. విషయం మార్చే నేర్పు ఇద్దరి దగ్గిరా ఉంది.

"ఆ బొమ్మ ఎవరో చేత్తో వేసిందల్లే ఉందే ?" అన్నాడు సత్యం, గోడమీద ఇంకో పక్క వేళ్ళాడుతున్న "బీచ్" బొమ్మను సూచిస్తూ.

"ఎవరో కాదురా, అన్నయ్యా ! నే వేసినదే !"

"నువు బొమ్మలు వేస్తావా ?" అని అడిగాడు సత్యం ఆశ్చర్యంతో.

"అది బొమ్మ అని నీకు తోస్తే నేను బొమ్మలు వేస్తాననే అనాలి," అన్నాడు శేషు.

"వాడు బొమ్మలు బాగా వేస్తాడు. ఆ మధ్య వాడి బొమ్మ ఒకటి ఎనభై రూపాయల కెవరో కొన్నారు," అన్నాడు లక్ష్మణ మూర్తి.

"నా బొమ్మలు చూస్తావా ?" అంటూ శేషు ఒక ఆల్బం బల్లమీదినుంచి తీసి సత్యం ముందు పెట్టాడు.

సత్యానికి సంగీతం ఎంత తెలుసో, బొమ్మలూ అంతే తెలుసు. జనం సంగీతం విని ఎందుకు తన్మయు లౌతారో, బొమ్మలు చూసి ఏమి ఆనందిస్తారో అత నెరగడు. సంగీతంలోనూ, బొమ్మల్లోనూ, పుస్తకాల్లోనూ—"మంచి," "చెడు" అనేవి ఉన్నట్టు నటించే వాళ్ళని చూస్తే సత్యానికి కొంచెం వెటకారంగా ఉండేది.

కాని శేషు వేసిన బొ[illegible] ఒక్కొక్కటే చూస్తుంటే శేషు రహస్యాలు ఒక్కొక్కటిగా [illegible]డుతున్నట్టనిపించింది సత్యానికి.

ఒక బొమ్మ బిచ్చగత్తెది. ఒక బొమ్మలో పోలీసున్నాడు. ఆ పోలీసు వెనక ఎవడో భీకరంగా కనిపించే మనిషి నిలబడి పోలీసు జేబులో నుంచి రూపాయల నోట్లు లాగేస్తున్నాడు. పోలీసువాడి కళ్ళు మూసుకు నున్నాయి. బొమ్మకింద "జేబుదొంగ" అని రాసి ఉంది.

"అరె, వీడు పోలీసువాడి జేబే కొట్టేస్తున్నాడే?" అన్నాడు సత్యం.

శేషూ, మూర్తికూడా గట్టిగా నవ్వారు. వాళ్ళు తనని చూసి నవ్వుతున్నారని అనుమానం పోయి అతను ఇంకో బొమ్మ తీశాడు. మళ్ళీ అతనికి శ్వాస ఆగిపోయింది—అదికూడా నగ్న చిత్రమే! సత్యం ఆ బొమ్మను చప్పున తిప్పెయ్యటం శేషు గమనించి, "ఏం, ఆ బొమ్మ నీకు నచ్చలేదురా?" అని అడిగాడు.

"నాకు బొమ్మల సంగతి అంతగా తెలీదు." అన్నాడు సత్యం.

ఇంకోబొమ్మలో చెట్లూ, చెట్లకింద కొన్ని గోరీలూ ఉన్నాయి. వాటిమీద సత్యం, అహింస, ప్రజాహితం అని ఏమేమిటో రాసి ఉన్నాయి.

"ఈ బొమ్మకు పేరు లేదా?" అన్నాడు సత్యం.

"ఉంది. దానిపేరు, కాటూరు - యలమర్రు!" అన్నాడు శేషు.

"అంటే నాకర్థం కాలేదు."

"అదంతా ఒక గొడవలే!"

ఆల్బం చూడటం అయిన. తరువాత శేషు తన స్కెచ్ బుక్ తీసి చూపాడు.

అందులో చాలా బొమ్మ లున్నాయి. కొన్ని కలంతోనూ, మరి కొన్ని పెన్సలుతోనూ గీసినవి. చాలా బొమ్మలలో సత్యం లలితను గుర్తించాడు. కొన్నింటిలో మూ[illegible]ని భార్యా కూడా ఉన్నారు.

మరికొన్ని జంతువులవి. ఒకటి నెహ్రూది. కొన్ని బొమ్మలను సత్యం పోల్చలేకపోయాడు. వాటిలో శేషు తండ్రి శివుడిది కూడా ఉంది.

"అది మా నాన్న. గుర్తించలేదురా ?" అన్నాడు శేషు.

"అవునురా...ఇంకెవరో అనుకున్నాను," అన్నాడు సత్యం.

ఈ ముఠా కేవలం పాపుల ముఠాయేననుకున్నాడు కాని, వీళ్ళు కమ్యూనిస్టులని సత్యానికి బల్లమీది పుస్తకాలు చూసేదాకా తెలియలేదు. అందులో కమ్యూనిజం చరిత్ర అనీ, కమ్యూనిజంఅంటే ఏమిటి ? అనీ, కమ్యూనిజంయొక్క భవిష్యత్తు అనీ ఉన్నాయి. ఒకటి రెండు పుస్తకాలమీద కార్ల్‌మార్క్స్ పేరూ, లెనిన్ పేరూ కనబడింది.

సత్యానికి ఒళ్ళు గరిబొడిచింది. అతనికి తాచుపామన్నా భయంలేదుగాని కమ్యూనిజమంటే చెడ్డ భయం.

ఉన్నట్టుండి శేషు, "లలిత ఇందాకటినుంచీ వాయిస్తుంటే మనం వినకపోవటం అన్యాయం. నేను పోతున్నాను. వినదలిచిన వాళ్ళుంటే నాతో రావచ్చు. రారా, సత్యం," అన్నాడు.

"నేను వంటపని చూడాలి బాబూ! నువు గంట మోగినట్టు మాట్లాడకుండా ఉంటే బాగానే వినిపిస్తుంది," అన్నది మూర్తి భార్య శకుంతల.

"నాకు మేత దొరికిందిగద !" అంటూ మూర్తి, శేషుకొన్న పత్రిక తీసుకున్నాడు.

శేషూ, సత్యమూ లలిత వీణ వాయించే చోటికి వెళ్ళారు. శేషు గోడ నానుకుని కూచున్నాడు. అతను లలితకేసి చూడలేదు. కాని లలిత అతనికేసి చూడటం సత్యం గమనించాడు.

సత్యం వాయింపు విననేలేదు. అతని మనసులో ఒకటే ఆలోచన: "వాళ్ళిద్దరికీ అదివరకే [illegible]ం ఉంది. ఛీ! ఏం జన్మలు! నీతి

లేకపోయాక ఇంకేముండి ప్రయోజనం? రాత్రి కాగానే ఇంటో ఉన్న నలుగురూ ఏ జంట కా జంట విడిపోతారు గామోలు! ఛీ! ఛీ!"

సత్యం కళ్ళకి లలితలో ఏమీ అందం కనపడనే లేదు—ఏదో పాపిష్టి ఆకర్షణ ఉన్నదన్నంతవరకు ఒప్పుకున్నాడు. "అందమంటే ఇంత పెద్ద కుంకం బొట్టు పెట్టుకుని, మొహానికి పసుపు పూసుకుని లక్ష్మీదేవిలాగా కళకళలాడాలిగాని, ఈ జుంకాలూ, వాలుజెడా, వోణీలూ, పావడాలూ-ఛీ, ఛీ!" అనుకున్నాడు సత్యం. అటువంటి పిల్లను తన తండ్రి తనకు చెయ్యడు, తను చేసుకోడు; అంతవరకూ ఖాయం.

అతని ప్రాణానికి నిమిషాలు జరగటం లేదు. యుగాలు జరుగుతున్నాయి. ఈ వాతావరణం చూస్తున్నకొద్దీ అతనికి తలకాయే తిరిగిపోతున్నది. బొమ్మలు వేసేవాళ్ళూ, సంగీతం వాయించేవాళ్ళూ, బూతు బొమ్మలూ, కమ్యూనిజం, ఒకరి ఎంగిలి ఒకరు తాగటం—ఏమిటి ఇదంతా? తాను డబ్బు లేకుండా వచ్చి ఇక్కడ చిక్కిపోవటం ఎంత అన్యాయం? శేషే ఈ పని చేశాడు. లేకపోతే హాయిగా నాన్నతో కాలక్షేపం జరిగిపోను. తనకోసం ఆయన ఎంత బెంగపడతాడో! ఒక ఆదివారమల్లా పాడైపోయింది. మళ్ళా రేపట్నుంచీ ఆఫీసు!

సత్యం ప్రాణానికిది దుర్దినంగా కనపడింది.

ఎప్పటికీ అయిపోదనుకున్న వీణ వాయింపు అయిపోయింది. సత్యం ఒక నిట్టూర్పు వదిలాడు. మూర్తి గదిలో గడియారం పది కొట్టింది.

"ఏమేవ్ అప్పుడే పది అయిపోయింది! వేగిరం, వేగిరం!" అని తండ్రి అనటం చెవులకు వినపడ్డట్టే అయింది సత్యానికి. కాలం గురించి ఆయన ఉద్రేకం లేకుం[illegible]ండదూ మాట్లాడడు. "అప్పుడే

ఆరయిపోయిందా? అప్పుడే 1955 లో మూడు మాసాలు ముగిశాయా?" అన్న ధోరణిలో మాట్లాడేవాడు, కాని శేషు, "లలితా, నీ వాయింపుతో ఎంత ఫూల్ చేశావు? ఇంతా చేసి పదే అయింది!" అన్నాడు.

"నేనేం ఫూల్ చెయ్యలేదు. నువే ఫూల్ అయావు!" అంది లలిత.

"కారణం లేకుండా ఫూల్ అవుతానా?" అన్నాడు శేషు.

"అన్నింటికీ నే నొక తెను దొరికానులాగుంది!"

"అన్నింటికీ ఒకచే ఉండటం క్షేమంకదా? రేపు నేను ఆర్టు డైరెక్టరునయి, ఆడ సెక్రటరీని పెట్టుకుంటే నువ్వొప్పుకుంటావా?"

"లేకపోతే నేను నీ సెక్రటరీగా ఉంటాననుకున్నావా? నేను మ్యూజిక్ డైరెక్టరునయిపోయి చాలా బిజీగా ఉంటాను. ఏమిటనుకున్నావో?"

"శ్రీ శ్రీ 'మరో ప్రపంచాని'కి కొత్తరకం ట్యూన్ పెట్టాలని ఆర్నెల్లనించీ చెబుతున్నది. మ్యూజిక్ డైరెక్టరవుతుందిట, మ్యూజిక్ డైరెక్టరు!" అని శేషు వెటకారం చేశాడు.

లలిత ఏదో జ్ఞాపకం వచ్చినదానల్లే పక్కనే ఉన్న నోటు పుస్తకం పేజీల మధ్యనుంచి ఒక కాగితం తీసి శేషు కిచ్చింది.

"ఏ రాగం స్వరాలు?" అన్నాడు.

"ఒకరాగమని అనుకోలేదుగాని, కల్యాణి స్వరాలమీద పాడి చూసుకో!"

శేషు కూడబలుక్కుంటూ, "గాగరిస-నిసరీస-నిససా-దానిసస రిరిగామ-గరిగా" అని పాడి ఏదో తట్టినవాడల్లే, "లలితా, దేశభక్తి! అవునా?" అన్నాడు [illegible]నందం కినబరుస్తూ.

"మొదట చెవికి బాగున్నట్లే ఉంటుందిగాని రెండు మూడు సార్లు పాడి చూశాక, దీన్లో ఏముంది చెత్త అనిపిస్తుంది, శేషూ. అది చించిపారేద్దామనుకునీ, నీకు చూపించి పారేస్తే బాగుంటుందని ఉంచాను. 'మరో ప్రపంచం' ఒక బాణీలో ఆరంభించాను. రెండు చరణాలు కాగానే మొండిపడింది. వాయిస్తా విను," అని లలిత వీణ తీసుకుని పంతువరాళి స్వరాలలో, "సరీగ మాదా-మదా మగారీ-గపాగరీగా-ససరీసా," అని వాయించింది.

"బాగుంది, లలితా!" అన్నాడు శేషు.


"చిన్నపిల్లలు వాయించే గీతమల్లే ఉంది! అన్నీ వరస స్వరాలే!"

"నిన్ను త్యాగరాజకృతి రాయమని ఎవరూ అడగలేదు. మొదటి ఎత్తుగడ ధైవతంలోనే నాకు పిలుపు వినిపిస్తున్నది."

"కొయ్యకు, శేషూ! నీకు వినిపించేదేదో నాకూ వినిపిస్తూనే ఉంది. ఇంకో రెండు నెల్లు ఆగి మళ్లీ ప్రయత్నిస్తాను," అన్నది లలిత.

సత్యానికిదంతా వేలం వెర్రిగానూ, తెచ్చి పెట్టుకున్న పోజు గానూ కనబడింది. అతని దృష్టిలో ఆ లలితా శేషూ కూడా యేదో అవాస్తవిక ప్రపంచంలో ఉన్నారు. లేకపోతే శేషుగాడు నాలుగు రాళ్లు సంపాదించుకునే మార్గం చూడక బొమ్మలు వేయటమేమిటి? సంగీతం పాడట మేమిటి? ఎందుకొచ్చిన గొడవ ఇదంతా? కూటికా గుడ్డకా?

ఉన్న బాధలకు తోడు సత్యానికి ఆకలి కాసాగింది. శకుంతల వంటింటోనుంచి మంచి వాసన తెప్పిస్తున్నది. రావమ్మగారి వంట ఇంత వాసనకొట్టదు. ఈ వాసనకే సత్యం జఠరాగ్ని ప్రజ్వలించి ఉండ వచ్చు.



భోజనాలకి కూర్చునేసరికి పన్నెండైంది. అందరూ ఒక్కసారే భోజనానికి కూర్చున్నారు, వడ్డించేవాళ్ళు లేకుండా! వంటకాలన్నీ మధ్యనపెట్టుకొని చుట్టూ తినేవాళ్లు కూచుని ఎవరికి కావలసింది వాళ్ళు వడ్డించుకోవడం, సత్యానికి చాలా అనాగరికంగా కనిపించింది. మారు వడ్డించడం, బలవంతాన వేయడం, మర్యాద చెయ్యటం—ఏమీలేదు.

"వీళ్ళు రోజూ ఇట్లాగే తింటారు గామాలు," అనుకున్నాడు సత్యం.

అతనికి అన్నం తిన్నట్టే లేదు. రావమ్మగారు ఏపూట కాపూట "ఏరా, నాయనా? ఈపూట బొత్తిగా మెతుకే ముట్టలేదేం? మీరూనూ! వంట బాగా కుదరలేదు కాబోలు! కొంచం తొందరే అయింది," అంటుంది.

"వంటకాలకేం? ఫస్టుగా ఉన్నాయి! చూశావో లేదో, తొం దరగా చేసినవంటే పాకాన పడుతుంది. మా రామాయమ్మ పిన్ని ఉండేదా, అరగంటలో అంతవంటా చేసిపెట్టేసేది. ఏ వస్తువు రుచి చూడు, అద్భుతం—అంతే! ఆవిడ హస్తపాకం మళ్ళీ మన సోమి దేవికే వచ్చింది!" అంటాడు సీతప్ప.

సత్యం తల్లిదండ్రులకోసం బెంగపడ సాగాడు.

ఐదు

"ఏరా, సత్యం? విన్నావురా?" అంటూ సీతప్ప కూరల సంచీతో సహా ఇంట్లో అడుగుపెట్టాడు.

"ఏమండీ? వచ్చారా? అబ్బాయి కనిపించాడా?" అన్నది రావమ్మ.

"లేదే? నేనిప్పుడేగా వస్తా?"

"బజారులో కనిపించలేదా ఏమిటీ?"

"వాణ్ణి బజారుకు పంపావా? నే వెళ్ళితినిగా?"

"అయ్యో నా తెలివి తెల్లవారా! శేషు రావటం మీరు చూడలేదుగాదూ! ఏం జరిగిందంటే, మీరలా వెళ్ళారో లేదో, శేషు యిలావచ్చి ఈపూట అబ్బిని తనవెంట వచ్చేమన్నాడు. 'మీనాన్న బజారెళ్ళారు. వెతికి చెప్పిపోరా!' అని చెప్పి పంపా. మీకు కనబడలేదన్నమాట! అన్నట్టు ఈ కబురు విన్నారా? మీరు ఉద్యోగం ఇప్పించినట్టు శేషు కింకా తెలీదుట. 'మీ బాబాయి ఆ వ్యవహారమంతా చూసి సరి చేశారులే,' ఆవటా అన్నా."

"రేపుదయం ఆఫీసు కొస్తున్నాడుగా. అన్ని భోగట్టాలూ వాడికే తెలుస్తాయి. అవునుగానీ, ఏమయిందో తెలుసా?"

"అలాగా? ఏమయిందీ?" అన్నది రావమ్మ నోరు తెరుచుకుని ఆశ్చర్యపడడానికి రెడీగా

"ఇల్లీ మార్కెటివతల సందుంది గుర్తుందా? ఆ సందు మలుపులోకి తిరిగానో లేదో, సీతాపతిగారు ప్రత్యక్షం!—"

"సీతాపతిగారంటే? ఆ కవుతార మాయినా ఏం?"

"కాదే! ఆయనపేరు కాశీపతిగదూ! సీతాపతంటే మనసోమిదేవి అత్తవారింటి కెదూరుగుండా, ముందు కొబ్బరిచెట్లు, ఎర్రగన్నేరు చెట్లూ ఉండే యిల్లుంది జూడూ—ఆ యింటివారు. మహాపెద్ద మనిషిలే మరి."

"జానికమ్మగారి పెనిమిటా ఏమిటండీ?"

"అవునేమో మరి? నేను—"

"అది పోనివ్వండిగాని, సోమిదేవీ, చిత్తుగాడూ, కులాసాగా ఉన్నారుట్నా? పార్వతి కొడుక్కేం పేరెట్టారో?"

"అమ్మీ, చంటివాడూ కులాసాగానే ఉన్నారూ! మనల్ని మరీ మరీ అడిగానని చెప్పమన్నారటా! పోతే అసలు సందర్భమేమిటంటే—"

"పార్వతి కొడుకుమాట ఓవేళ మీరడగలేదేమో?"

"అడిగే ఉందును మరి, ఇంతలో ఆయన శుభం ఒకటి ప్రస్తావించాడు!"

"ఇంకా చెప్పరేం?" అన్నది రావమ్మ ఆత్రంగా, చెప్పకుండా అడ్డొచ్చిన మనిషి తనే అని గ్రహించక.

"సీతాపతిగారి మూడో అమ్మాయికి పెళ్ళి అవవలిసుందట! అబ్బిగాడికిచ్చి చెయ్యాలనుకున్నట్టు సూచనగా అన్నాడు. వీలుంటే ఇంకో గంటలో వస్తానన్నాడు. ఎవరో ప్లీడరుతో పనుండి సలహా కోసం వచ్చాట్టలే—పని తెమలకపోతే సాయంకాలం తప్పక వస్తానని వీధీ, ఇంటి నంబరూ అవీ రాసుకున్నాడు. తీరా ఆయన వచ్చేసరికి వీడు ఎటో వెళ్ళాడే, శేషు [illegible]దేదీ నీకేమైనా తెలుసా?"

"లేదు, వాడు నాతో చెప్పాడైనా కాదు."

"ఆ శేషు వాలకం చూస్తే వాడు డబ్బు ఖర్చుచేసే దూబరా మనిషిలాక్కనపడతాడు. వాడి స్నేహంపోయి మనవాడు కూడా దగ్గిరున్న నాలుగు డబ్బులూ అయిపోగొట్టేశాడో, ఏమో!" అన్నాడు సీతప్ప.

"అబ్బి పర్సు తీసికెళ్ళినట్టు లేదులెండి."

"అబ్బా! అప్పుడే ఏడున్నర అయిందా? ఊఁ! ఊఁ! వేగిరం వేగిరం!"

"ఇదిగో, వస్తున్నా!" అంటూ రావమ్మ వంటింటోకి వెళ్లింది.

సీతప్ప రామకోటి రాసుకోవటానికి కూచున్నాడు. కాని ఆయన ధ్యాస యావత్తూ సీతాపతి మీదే ఉంది. శ్రీరామభద్రమూర్తి అనుగ్రహిస్తే అబ్బిగాడికి పెండ్లి అయిపోతుంది. కోడలు కాపరాని కొస్తుంది. పాపం, ఒక్కత్తే చేసుకోలేక సతమత మవుతున్నది. ఇద్దరాడవాళ్లుంటే పని చెరిసహం అవుతుంది. ఒకపూట ఒకరు మడిగట్టితే, రెండోపూట రెండోవాళ్ళు కడతారు...పెళ్లికి అబ్బిగాడికి తృణమో, పణమో కట్నం ముడుతుంది. ఒక్క కట్నమేనా? అత్తగారి లాంఛనాలు! ఆడబిడ్డ లాంఛనాలు! సోమిదేవికి మంచి అవకాశం. పాపం, ఆ పిల్ల కిది తప్పితే మరి అవకాశం లేదు. ఎప్పటికో చిత్తుగాడు పెద్దయి, పెళ్ళాడితే అత్తగారి లాంఛనాలందు కుంటుంది...అంతా బాగుందిగాని, సమయానికి వీడింటో లేకుండా వెళ్ళాడే, ఇదో శకునం కాదు గదా?

సీతప్పగారిని రహస్యంగా కాల్చుకు తినే భయాలలో శకునాల భయం ఒకటి. తుమ్మటం, ఒంటి బ్రాహ్మ డెదురవటం, ముగ్గురు బ్రాహ్మణులు కలసి వెళ్ళటం, ప[illegible]సువాసిని ఎదురవటం, దుర్ముహూర్తం, వర్జం, దుర్యోగాలు[illegible]క్షత్రాలూ, తిథులూ మొద

హైనవి అటుంచి, ఇంకెవరికీ తెలీని శకునాలు అనేకం పాటించేవాడు. బస్సు త్వరగా అందినరోజు ఆఫీసులో అంతా సవ్యంగా వెళ్ళిపోతుంది. అందనిరోజు ధాఖలాగా ఏదో ఒకటి జరగనే జరుగుతుంది. రూపాయి మార్చనిరోజు ఖర్చు తక్కువ, మార్చినరోజు విధిగా ఖర్చు జాస్తి, అయిదూ, పదీ రూపాయలనోట్లు మార్చినరోజు అనుకోని ఖర్చేదో తగిలిందన్నమాటే. ఇటువంటివి కనిపెడుతూండటంలో సీతప్ప చాలా ఘటికుడు.

అనుకున్నంతా అయింది. తొమ్మిదీ ఆ చాయల సీతాపతి రానేవచ్చాడు. పిల్లవాడు ఇంట లేనందుకు నొచ్చుకున్నాడు.

"మీరేం తొందరపడకండి! నే చెబుతాగా? అసలు వాడు మీ వూరురానే వస్తున్నాడు. మా సోమిదేవిని ఒకసారి చూసిరావాలని చాలా రోజులాయి అంటూనే ఉన్నాడు. సొంత అక్కే అయినప్పుడా పాటి ఉండటం సహజమే అనుకోండి! అందులో మా సత్యం మరీనూ. వాడి విషయం అడక్కండి! వాడి ఆపేక్షలే వేరు, అంతఃకరణలే వేరు. అలాటివి పుట్టుకతో రావాలి తప్ప విడిచి, నేర్పితే వచ్చేవి కావు. నిజానికి ఒక అయ్యచేతిలో పెట్టేశాక ఆడపిల్ల మనదెలా అవుతుంది చెప్పండీ? పెళ్లి అవగానే ఆ ఎడం ఏర్పడే తీరుతుంది. అయినా మావాడుందే, వాడు అవన్నీ లక్ష్యపెట్టేరకం కాదు. "సోమిదేవక్కను చూసి చాలా రోజులయింది, నాన్నా!" అంటాడు. కాదూమరీ? మా చిత్తుగాడి పుట్టెంట్రికలు—"

సీతాపతిగారు అడ్డొచ్చి, "మీవాడి కిప్పుడు జీతమెంతా?" అనడిగాడు.

"వాడికాండి? పదీ, నూట పాతికే ఇస్తున్నారు. ఈ యేడు మూడు నెల్ల జీతం బోనస్సిస్[illegible] అంటున్నారు. కాకపోయినా వాడి పరిస్థితి ఏమంత ఫరవా[illegible] ఏంచేత నంటారేమో, వాళ్ళ

మేనేజరుకు వాడంటే వల్లమాలిన అభిమానం. కాస్త ఒళ్లు దాచుకోకుండా, సిన్సియర్‌గా పనిచేసేవాణ్ణి పైవాళ్ళు ఎందుకభిమానించరు, చెప్పండీ? ఈ కాలపు కుర్రాళ్ళలో—మావాడిని గొప్ప చెప్పుకోటం కాదు కానీండి—వాడికుండే సిన్సియారిటీ ఎక్కడుందండీ? అసలు నేను వాణ్ణి పెంచిన పెంపకమే అటువంటిది లెండి. ఇరవై ఒక్క ఏడు వచ్చిందా, ఇప్పటిక్కూడా నన్ను కన్సల్ట్ చెయ్యందే—"

"సరే మీవాడు అక్కడికే వస్తున్నా డన్నారు గనుక రెండు పనులూ అక్కడే అయిపోతాయి. పిల్లవాణ్ణి మావాళ్ళూ చూస్తారు, అతను మా పిల్లనూ చూస్తాడు. ఆ తరవాత అన్ని విషయాలూ సావకాశంగా మాట్లాడుకోవచ్చు."

ఈ విధంగా ఇద్దరూ మాట్లాడుతున్న సమయంలో వచ్చి ద్వారబంధానికి అనుకుని నిలబడ్డ రావమ్మ, "అయితే అన్నగారూ? అమ్మాయికి ఎన్నేళ్లన్నారూ?" అని అడిగింది.

"వచ్చే శ్రావణానికి పదహారు వెడుతుంది."

"చదివించారా?"

"ఆడదానికి చదువేవిటి, పోనిస్తురూ? థర్డ్ ఫాం చదివించాను. వీణ నేర్పించాం. మా అయిదుగురు పిల్లల్లోకీ, నన్నడిగితే అదే అదృష్టవంతురా లంటాను. అది కడుపున పడ్డప్పట్నుంచీ నేను పట్టిందల్లా బంగారమయిందంటే నమ్మండి. తమరికి చెప్పానో లేదో, నాకు ఇద్దరు మగపిల్లలూ, ముగ్గు రాడపిల్లలూనూ. ఇది అందరికన్నా చిన్నది. పెద్దవాడు ఎమ్మే పాసయాడు. మంచి తెలివితేటలు గలవాడనిపించుకున్నాడు. కాని ఏం లాభం? వాడి[illegible] బడిపంతులుగిరీ తప్పలేదు. రెండోవా డున్నాడే-అంటే ఈ [illegible] కావలసిన పిల్లకన్నా పెద్దవాడు—వాడు స్కూలుఫైనలు [illegible] ఇంటో కూచున్నాడు. చూస్తుండండి, వీడూ నాలుగుర[illegible]ప్పుకుంటాడు."

"మీ కడగొట్టు పిల్ల పేరేమిటన్నారూ?" అని రావమ్మ అడిగింది.

"సీతారత్నం. చాలా బుద్ధిమంతురాలు. దానికెవడు రాసిపెట్టి ఉన్నాడోగాని మహాసుఖపడిపోతాడు. ఆ విషయం మీరు నిశ్చింతగా ఉండవచ్చు."

"కట్నాలూ, కానుకలూ విషయమై ఏమైనా చూచాయగా అనుకున్నారా?"

"వాటి విషయం నాదగ్గిర తేవటానిక్కూడా వీల్లేదు. నేను కట్నాలివ్వను, పుచ్చుకోను! అది నా వ్రతం. నేను నాయుడిగారి శిష్యుణ్ణి. అంచేత మా పిల్లకి రత్నం అనేది కలిపాను. వెంకటరత్నం నాయుడుగారు ఎన్ని వేలమందికి సంస్కారం పంచారో తెలీదు. వారంతా ఏమయారు? దేశంలో కట్నాలలాటి దురాచారం ఇంతగా ప్రబలటం చూస్తే నాకు తగని ఆశ్చర్యం!"

"మామూలు అత్తగారి లాంఛనాలనీ, ఆడబడుచు లాంఛనాలనీ అంటారు గదా, అవి కూడా మీకు సరిపడవా ఏవిటి?" అన్నది రావమ్మ వింతగా.

"అక్కగారూ, మీరు కూడా చదువుకున్నవారేగాని అజ్ఞానులేం కారు. మన సమాజంలో స్త్రీ లింత అధోగతిలో ఉండటానికి కారణం ఇలాటి దురాచారాలు కావుటండీ? నేను వేలకు వేలు సంపాదించాను. ఈ పదహారేళ్ల కాలంలో కట్టుకుపోయినంత ఆస్తి సంపాయించాను. నన్ను [illegible]నిగొట్టని ఎవరూ అన్లేరు. కట్నా లివ్వదలిస్తే దానధర్మాలు చేసిన[illegible] ఉండదు! కాని నా పట్టుదలల్లా కట్నాలు ఎందుకివ్వాలని. [illegible]న్నదంతా కట్టుకుపోనుగదా! అది తినేవాళ్లు నా కొడుకులూ, [illegible]ళ్లూ, అల్లుళ్లూ, కోడళ్లూ—వీళ్లేగా? మా పెద్దవాడు ఎప్పుడు క[illegible]ప్పుడు రాస్తాడు, డబ్బు పంపే

స్తాను. జీతం తక్కువని వాడేమీ బాధపడడే! మహారాజులా బతుకుతున్నాడు! మా పెద్దల్లుడున్నాడంటే, అతనో పిల్ల జమీందారు. కాని మా రెండో అల్లుడు ఎప్పుడు డబ్బు కావలసినా, నా దగ్గిరికే వస్తాడు. మరోరి దగ్గిరికి వెళ్ళి చెయ్యి చాచవద్దని నేనతనితో ఘట్టిగా చెప్పాను."

"మీరలాగన్నారు గదా, కట్నాలతో అదృష్టాలు మారతాయిటండీ, వెర్రిగానీ? పదివేలు కట్నం పుచ్చుకున్నా పొయ్యే యోగం ఉంటే అది నిలవనే నిలవదు. అంతా అదృష్టమనుకోండీ! మా అబ్బిగాడు కూడా అదృష్ట జాతకుడేనూ. వాడి పేరు చెబితే నాకు ఎక్కడలేని పరపతీ పుడుతుంది. మా ఎవరికీ ఆ అదృష్టం లేదు మరి. వాడి ఖర్చుకనేసరికి అలా డబ్బు పుట్టుకొస్తుంది. తలుచుకుంటే నాకే వొళ్లమాలిన ఆశ్చర్య మవుతుంది. మొన్న ఇలాగే ఒకనాడు——"

"మరి నాకు సెలవిప్పిస్తారా? నేను ప్లీడరుగారిని హైకోర్టులో కలుసుకోవలిసుంది. రాత్రి మెయిలుకు తిరిగిపోతాను. అంచేత మళ్లీ కనపడనేమో. మీవాడు త్వరలో అక్కడికే వస్తున్నాడన్నారుగా?"

"ఆహా! వాడికి ప్రివిలేజి లీవుంది. మేనేజరుతో ఇలా శలవు కావాలీ అని చెప్పటమూ, మంజూరు చేయించుకోవటమూనూ. తప్పకుండా ఈ మాసంలోనే మీ వూళ్ళో ఉంటాడు," అన్నాడు సీతప్ప.

సీతాపతిగారు వెళ్లిపోయాక రావమ్మగారు భర్తతో, "ఈయన కట్నాలివ్వనంటా డిదేం ప్రారబ్ధమండీ? దక్షిణలేని తాంబూలంలాగ కట్నంలేని పెళ్ళేమిటీ? అందులోన ఆడబడుచు లాంఛనం లేకపోతే, అమ్మి ఒక్కనాటికి ఈ పెళ్ళి ఎప్పుదు, నా లాంఛనంమాట దేవుడెరుగు!" అంది.

"నువు కంగారు పడకు! నే చెబుతాగా! ఓర్పు! ఇది చాలా జాగ్రత్తగా ఆలోచించి చెయ్యాల్సిన పని. తొందరపడి ఏప్పి లాభం

లేదు! ఈ సీతాపతిగారుందే, నిస్సందేహంగా పెద్దమనిషి! కట్నా లివ్వగూడదనీ, ఇదనీ ఆయన కేవో కొన్ని చాదస్తాలున్నాయి. దానికి మనమేం చెయ్యగలం? కానీ, అబ్బిని కనిపెట్టి ఉండే సమర్థతా, స్తోమతా కలవాడు. ఆమాట నువ్వొప్పుకు తీరాలి మరి!"

"అదంతా నేమటుకెందుకు కాదంటాను గాని, సోమిదేవికి ఆడబడుచు లాంఛనాలు జరక్కుండా అబ్బిపెళ్ళి కావటానికి సుత రామూ వీల్లేదు, ఇటు సూర్యుడటు పొడిచేదిగాక!"

ఈ దంపతుల జీవితంలో భేదాభిప్రాయమన్నది మచ్చుకైనా ఎన్నడూలేదు. ఆ కారణంవల్ల ఇది వాళ్ళిద్దరిమధ్యా చాలా పెద్ద పోట్లాట అని మనం అనుకోవాలి. సీతప్ప ఈ సంబంధానికి పూర్తిగా సుముఖుడైనాడు. కాని రావమ్మ తన కూతురి కట్నం దగ్గిర మొరా యించింది. తన అల్లుడు రెండోపెళ్ళి చేసుకున్నాడని తెలిసిన న్నాడైనా ఆమె మాతృహృదయం ఇంతగా రెపరెపలాడలేదు! సోమి దేవికి ఆడబిడ్డ లాంఛనాలు జరక్కుండా సత్యం పెళ్ళి జరగటమా? అంతకంటె వాడు ఆజన్మ బ్రహ్మచారిగా ఉండిపోవటమైనా మేలేగాని!

"నువు కంగారుపడకు! ఓర్పు! అన్నీ చక్కబడతాయి చూస్తూ ఉండు! నే చెప్పాగా? అన్నీ అనుకూల పడితే ఇదొక్కటీ అనుకూలపడక పోతుందా? అలా ఒక్కనాటికి జరగదు. జరగటానికి వీల్లేదు. జరగనివ్వం! సరా?" అన్నాడు సీతప్ప, సోమిదేవి కారణంగా ఇంత మంచి సంబంధం వొదిలేసుకోవాలా ఏమిటి చెప్మా అని ఆశ్చర్యపడుతూా.

రావమ్మ హృదయ[illegible] తాత్కాలికంగా ఆవరించిన మేఘాలు ఇట్టే విచ్చిపోయాం[illegible]

"మీకు నే చెప్పాలా ఏని[illegible]? అమ్మి విషయం నాకంటే మీకే ఎక్కువ ఆదుర్దా, ఆ మాటకో[illegible]కి కనిపించరుగాని, నాకన్నా

కూడా మీకు పట్టుదలెక్కువ సోమిదేవి గురించిన చోట!" అన్నదావిడ.

"అందుకు సందేహమేవిటి? మనం తొందర పడగూడదని నేను మొదట్నుంచీ అంటూనే ఉంటినిగా!" అన్నాడు సీతప్ప.

సత్యం తిరిగి వచ్చేసరికి దీపాలు పెట్టేవేళ అయింది. అతని వెంట శేషూ, లలితా వచ్చారు. లలిత తెల్ల షిఫాన్‌చీరె కట్టింది, గులాబీరంగు శాటిన్ బ్లౌజ్ వేసుకుని, కాళ్లకు ఎఱ్ఱని చెప్పులు, ఎత్తు మడమలవి, తొడిగింది. మొహాన బొట్టుకు బదులు టీకా పెట్టుకున్నది.

లలితనుచూసి సీతప్పా, రావమ్మాకూడా నిర్ఘాంత పోయారు. "ఏం కలికాలం!" అనుకున్నాడు సీతప్ప. రావమ్మ మాత్రం, "ఈ అమ్మా యెవరు, శేషూ?" అని అడిగింది.

"మా అమ్మకు కాబోయే కోడలు!" అన్నాడు శేషు. రావమ్మకు వెంటనే అర్థంకాలేదు. అర్థమైనాక, "పెళ్ళి కాకుండానే వెంటబెట్టు కొచ్చేశావా ఏమిటి, కొంపతీసి?" అంది.

"నేను వెంటబెట్టుకొచ్చే దేమిటి? వెంటబడి వస్తుంటేనూ!"

"ఊరుకో, శేషూ!" అన్నది లలిత.

రావమ్మ గుండె ఆగినంత పని అయింది. పెళ్లి కాకుండానే నువ్వంటున్నది! పెళ్లయితే 'ఒరే' అనదూ?

"అయితే, ఒరే? ఆ అమ్మాయీ వాళ్ళ దీవూరేనా?" అని అడిగాడు సీతప్ప.

"సరేలే! మా మూర్తన్నయ [illegible]రదలే!"

"అలా చెప్పూ! నిజంగానే [illegible] పెళ్ళి జరగబోతున్న దేమో ననుకున్నా!" అన్నాడు సీతప్ప.

"నిజంగానే అంటే? [illegible]మిద్దరమూ చేసుకుందామను కున్నాక ఇంకా అందులో అబ[illegible]ది?" అన్నాడు శేషు.

"మీ నాన్నకు తెలుసా? పెద్దవాళ్ళు మాట్లాడుకోవటం అదంతా జరగొద్దూ?"

"అదేమిటి, బాబాయ్! అవన్నీ పాత పద్ధతులు, ఎవరి పెళ్ళి వాళ్ళు చేసుకోవటంకంటె మంచి పద్ధతి ఏముందీ?" అన్నాడు శేషు.

"అలా అనకులే! పెద్దవాళ్ళు చూడటం, చెందటం, మంచీ చెడూ మాట్లాడుకోవటం, ఆ లాంఛనా లన్నీ లేకపోతే ఎలా?" అన్నది రావమ్మ.

"అనవసరం! రేపు సత్యం పెళ్లాడితే వాడు చేసుకునే పిల్లను మీరు నిర్ణయిస్తారా?" అని అడిగాడు శేషు.

"ఇంకా నయం! ఇవాళే సంబంధం వచ్చింది సత్యానికి. మన సోమిదేవి అత్తవారూరే! వాళ్ళ ఎదురిల్లేకూడా!" అన్నాడు సీతప్ప.

"రాజమండ్రీయే?" అన్నాడు శేషు.

"ఎవరి పిల్లో?" అన్నది లలిత.

"సీతాపతిగారనీ—" అని సీతప్ప ఆరంభించగానే, లలిత "కొంపతీసి సీతారత్నమా ఏమిటి?" అని అడిగింది.

"అవును. ఆయనకూడా అదే పేరు చెప్పాడు. నువ్వెరుగుదువా, అమ్మాయి?" అని సీతప్ప అడిగాడు.

"మే మిద్దరం కలిసి చదువుకున్నాం. మెల్లకన్ను. అదృష్ట మంటారు," అన్నది లలిత.

"పిల్ల బాగుంటుందా?" అని రావమ్మ అడిగింది.

"బుద్ధిమంతురాలేనా?" అని సీతప్ప అడిగాడు.

"బుద్ధిమంతురాలు క[illegible]!? ఎప్పుడూ ఒకరి జోలికి రాదు, ఒక పోట్లాటా లేదు. తన గొడ[illegible]మో తానేమో."

"ఆడది అలాగే ఉండ[illegible]" అన్నాడు శేషు, లలితకేసి వెటకారంగా చూస్తూ.

"చాల్లే, చుప్పనాతిమొహం!" అని లలిత శేషును దులిపింది. శేషు బిగ్గిరగా నవ్వాడు.

"వారు బాగా కలిగినవారేనా, అమ్మాయ్? నీకేమైనా తెలుసా?" అని అడిగాడు సీతప్ప.

"ఓ, ఆయన బాగా సంపాదించాడు. కాని అప్పులుకూడా ఉన్నాయంటారు. ఈ మధ్య దావాలలో మునిగి ఉన్నాడు," అన్నది లలిత.

"ఇకనేం? ఏదో దావా విషయమే ప్లీడరు సలహాకోరి వచ్చి ఉంటాడు. అయినా, నే నెరుగుదునుగా, ఆస్తి ఎప్పుడైతే ఉంటుందో దానివెంట విధిగా అప్పుకూడా ఉండి తీరుతుంది. అయితే ఆయన ఇద్దరు కూతుళ్ళకు పెళ్ళిళ్ళు చేశాట్ట. కట్నాలూ కానుకలూ ఇవ్వలేదా?"

"ఆ సంగతులు నాకంత బాగా తెలీవండీ. మొదటి పిల్లను అయినవాళ్ళలోనే ఇచ్చినట్టున్నారు. రెండో పిల్లను కొంచెం పేదవాడికే ఇచ్చారు. కట్నాలూ అవీ ఒకవేళ అంతగా ఇవ్వలేదేమో. నాకంత బాగా తెలీదు," అన్నది లలిత.

"అన్నట్టు, శేషూ, నీ ఉద్యోగం ఖాయం చేసేశాం. రేపట్నుంచీ వస్తున్నావుగా?" అన్నాడు సీతప్ప.

"వస్తున్నాను."

"నామటుకు నాకేమీ ఆనందం లేదు చెప్పొద్దూ? ఎంచేతంటావేమో, నెలకి అరవై జీతం. పెంచితే మాత్రం ఎంత పెంచుతాడు? నీతోటి వాళ్ళెవరికీ 75 మించి జీతం లే కడ!"

"ఇంకా నయం కాదా? చదివిన చదువుకు అసలు ఉద్యోగ మిచ్చే దాతే లేడే? కాకపో హా నాకెంత డబ్బు కావాలి? ఇంటి అద్దె లేదు. నెలకు ముప్పై, శతో నా ఖర్చు గడిచిపోతుంది. పాతికో, పరకో నాన్నకూ కోవచ్చు."

"ఇప్పుడు సరిపోతే సరా? రేపు పెళ్ళిచేసుకుని పిల్లలు కంటావు. అప్పుడిదేం సరిపోతుంది?"

"నేను అచ్చగా ఈ సంపాదనమీదే ఉండనులే. బొమ్మలు వేసుకుని సంపాదించగలను. లలిత సంగీత పాఠాలు చెప్పుకుని ఇంకా నాలుగు రాళ్ళు సంపాదిస్తే మాకు వెళ్ళమారిపోతుంది."

డబ్బును గురించి శేషుకు తగినంత గౌరవభావం లేనట్టు సీతప్ప భావించాడు. అది చాలా పొరపాటు! ప్రపంచంలో అన్నిటికన్నా ముఖ్యమైనది డబ్బు. సంగీత పాఠాలు చెప్పటం ఒక జీవనోపాధా? ఈ కాలపు కుర్రాళ్ళకి బొత్తిగా ప్రపంచజ్ఞానం లేదు. వీళ్ళతో పోలిస్తే సత్యం అనేక రెట్లు నయం. వాడికి ఈ లేనిపోని వికారాలు లేవు. ఏ నిమిషాన పెళ్ళిచేసినా వాడి జీవితం వాడు సరిదిద్దుకోగలడు. ఉన్నంతలో డబ్బును పొదంగా వాడుకుని వీలుంటే ఒక రూపాయి వెనకవేసుకోగల సమర్థతకూడా ఉన్నవాడే!

"ఇక మనం పోదాం, శేషూ!" అంది లలిత, శేషూ భుజాలు పట్టుకుని ఊపుతూ.

శేషు లేచాడు.

"ఇది వీణ్ణి ఒక వేళ పెళ్ళాడినా, సరిగా కాపరం చేసిందాకా నమ్మకం లేదు!" అనుకున్నాడు సీతప్ప.

రావమ్మ లలిత మొహాన ఉన్న టీకాకేసి చూసింది. ఇంటికివచ్చిన ఆడకూతురుకు ఇంత కుంకమన్నా పెట్టకుండా పంపకూడదు. కాని ఆ టీకామీద కుంకం పెట్టట ఎలాగో ఆవిడికి తెలీదు. చివరికావిడ లలితను ఒక్క క్షణం ఉండ లోపలికి వెళ్ళి కుంకంబరిణె తెచ్చి లలితచేతి కిచ్చింది. లలిత కు తీసుకుని టీకాకు కిందిగా మొహాన పెట్టేసుకుంది. తరువాత శేషు లలితా సెలవు పుచ్చుకుని వెళ్ళి పోయారు.

ఆరు

"వచ్చావురా, తమ్ముడూ? ఎన్నాళ్ళాయి నిన్ను చూసి! అమ్మా, నాన్నా కులాసాగా ఉన్నారుగదా?" అంది సోమిదేవమ్మ, తమ్ముణ్ణి చూస్తూనే.

"ఇప్పుడే రైలు దిగొస్తున్నా. అబ్బ, రైల్లో మహా తొక్కిడి! చిత్తుగాడేడీ?"

"బడి కెళ్ళాడు."

"ఓరి వెధవా! ఏం చదువుతున్నాడేం?"

"ఏం చదువులెస్తూ, మూడో క్లాసు."

"బావ కులాసాయేగదా?"

"ఏం కులాసాలే, నాయనా? మొన్నీమధ్యాని మూడు రోజులు ఎడతెగని శైత్యభారం చేసింది. ఇప్పుడు కాస్త నయమే. చెల్లికి పిల్లాడు పుట్టాడుగా, వాడికీ, పాపం, ఎప్పుడూ ఏదో నలతే!" అంది సోమిదేవమ్మ, గొంతు హెచ్చించి మేడమీదికి వినపడేట్టు. ఆ గొంతుకు సత్యం అదురుకున్నాడు. అతను రహస్యంగా, "వాళ్ళెక్కడుం టారూ?" అన్నాడు. పైన ఉంటారని అర్థమయేట్టుగా సోమిదేవమ్మ కళ్ళుతిప్పి, తల ఎగరేసింది.

"అంతా విన్నాలే. సీతాళ [illegible]రిల్లు చూశావా? అదుగో, ఆ కొబ్బరిచెట్టున్న ఇల్లే. సీత అప్పుడ[illegible]హూ వచ్చి కూచుంటూంటుంది. నామూలానే వాళ్ళు నిన్ను వెత[illegible]ంటూ వస్తా!" అంది సోమిదేవమ్మ.

"మేమంతా అప్పుడే అనుకున్నాంలే!" అన్నాడు సత్యం.

"నువ్వొచ్చినట్టు వాళ్ళ కింకా తెలీదు. ఆ పిల్లను పిలుస్తా చూద్దువుగాని!" అంది సోమిదేవి, పెద్ద నాటకం ఆడబోయే ఆనందంతో.

"ఒక్కసారి బావను చూసొస్తే బాగుంటుంది గాదూ?"

"తప్పేమిట్రా? పైకి వెళ్ళి కనిపించి, పలకరించి రా. చంటి వాడి విషయంకూడా అడుగు. బాగుంటుంది! ఆఁ?"

సత్యం సరే నన్నట్టు తల ఊపి పైకి వెళ్ళాడు. లోపల అడుగు పెడుతూనే అతను, ఋద్ధావధాన్లుచెప్పిన అభావచేష్ట ఒకటి చూశాడు. భద్రాచలం కుర్చీలో కూచుని ఏదో పుస్తకం చదువుకుంటున్నాడు. పార్వతి కుర్చీ వెనకనించి వంగి తన చెంప అందించింది. భద్రాచలం ముద్దు పెట్టుకున్నాడు. పార్వతి నిటారుగా నిలబడుతూనే, కొయ్యబారి నిలబడి ఉన్న సత్యాన్ని చూసి, "ఎవరూ?" అంది.

మరుక్షణం భద్రాచలం తల పక్కకి తిప్పి సత్యాన్ని చూసి గుర్తించి, "నువ్వా? రా! ఎంతసేపయింది వచ్చి?" అన్నాడు. తరవాత పార్వతికేసి తిరిగి, "ఆవిడ తమ్ముడు సత్యం!" అన్నాడు. పార్వతి అర్థమైనట్టు తల తిప్పి అవతలి గదిలోకి వెళ్ళిపోయింది.

"కులాసాయేనా, బావగారూ? ఈమధ్య రొంప పట్టిందట?"

దానికేమనాలో భద్రాచలానికి తెలియలేదు. "నిన్ను కిందటిసారి చూసినాక దాదాపు ఇరవై రొంపలు పట్టాయి!" అనాలి. భద్రాచలం ఏమీ అనలేదు.

"చిన్నవాడు కులాస[illegible]నా?" అన్నాడు సత్యం.

"కులాసాగానే ఉన్నా[illegible]. ఉద్యోగం చేస్తున్నావటగా?"

"అప్పుడే మీదాకా వచ్చి[illegible]ందా? చేస్తున్నాను, ఏం ఉద్యోగం లెండి?"

ఏమనాలో భద్రాచలానికి మళ్ళీ తెలియలేదు. "ఈ సజ్జుతో ఎలా మాట్లాడాలో నాకు చచ్చినా తెలీదు. వాళ్ళు ఎప్పుడు ఏమంటారో ఊహించలేం!" అనుకున్నాడు. పైకి, "ఊరికినే వచ్చావా? వేరే పనిమీద వచ్చావా?" అన్నాడు.

"మిమ్మల్నీ, అక్కనీ చూసిపోదామని వచ్చా!"

మర్యాదల కెన్నడూ లోటులేదు—పాడి మర్యాదలు! అనుకున్నాడు భద్రాచలం.

పార్వతి సత్యానికి ఒక కప్పులో కాఫీ తెచ్చింది.

"మీరు తీసుకోండి," అన్నాడు సత్యం భద్రాచలంతో.

"నాది అయింది, నువు తీసుకో!" అన్నాడు భద్రాచలం.

"ఫరవాలేదు, మళ్ళా తీసుకోండి!" అన్నాడు సత్యం.

"అంబాజీపేట సరుకు! నాయింటో నన్నే మర్యాదచేస్తాడు. కొంచమైనా ఇంగితంలేదు!" అనుకున్నా[illegible]ద్రాచలం.

"ఫరవాలేదు. మీరు తీసుకో[illegible]నకు కావాలన్నా ఇక కాఫీలేదు," అన్నది పార్వతి, చ[illegible] అణచుకోడానికి విశ్వప్రయత్నంచేస్తూ. ఆమె చాచిన చెయ్యి చాచినట్టే వుంది: కాఫీ కప్పు ఎంతకీ అందుకోడు సత్యం. ఆ కప్పు కాఫీ సత్యం నెత్తిన బోర్లించాలని ఆమెకు మహా అనిపించింది.

చివరకు ఎట్లాగైతేనేం సత్యం కప్పు అందుకున్నాడు, పార్వతి చెయ్యి తన చేతికి తగలకుండా చాలా శ్రద్ధ తీసుకుంటూ. కాఫీ తాగినాక సత్యం ఇంకా పావుగంట సే[illegible] కూచున్నాడు. భద్రాచలానికి అతనితో మాట్లాడేది ఏమీ లేదు[illegible]త్యాన్ని కంతకన్నా లేదు. అయినా మర్యాదకోసం కూచున్నాడ[illegible] సత్యం వెళ్ళి పోతాడేమో నని ఒక నిమిషం చూసి, తన దా[illegible] తాను పుస్తకం చదువుకో సాగాడు భధ్రాచలం.

మర్యాదకోసం కూర్చోవలసినంత సేపూ కూర్చున్నానని తోచాక సత్యం లేస్తూ, "కిందికి వెళుతున్నాను, బావగారూ! ఇవాళా, రేపూ వుంటాలెండి," అన్నాడు.

"మంచిది," అన్నాడు భద్రాచలం.

సత్యం కిందికి దిగేసరికి సోమిదేవమ్మ ఎవరో లావాటి పిల్లతో మాట్లాడుతూంది. ఆ పిల్లను లావు అనటం ఇష్టంలేనివాళ్లు పొట్టి అని సరిపెట్టుకోవచ్చు. ఎందుకంటే, హాస్యం చెప్పినట్టు, ఇంకో పది అంగుళాలు ఎత్తుంటే ఆ పిల్ల లావనిపించదు. ఆ అమ్మాయి తల ఎత్తి చూసింది, ఆమెచూస్తున్నది తననని చప్పున గ్రహించలేక పోయాడు సత్యం. ఆమె కన్ను ఒకటి మాత్రమే అతని వేపున్నది. రెండోది వంటింటి వేపు చూస్తూంది. ఆ పిల్లే పెళ్లికూతురై ఉండవచ్చునని సత్యానికి నింపాదిగా అర్థమయింది.

"మా దూర[illegible]ధువులే...కూచోవోయ్, ఈ పిల్ల సీతారత్నమని, ఎదురింటి [illegible] రమ్మాయి," అన్నది సోమిదేవి తన నాటకం ప్రారంభిస్తూ.

సత్యం సీతారత్నాన్ని సరిగా చూడటానికి సిగ్గుపడ్డాడు. కాబోయే భార్య అన్నాక ఆపాటి సిగ్గుండదా ఏవిటి, మరీనూ? అయినా అప్పుడోసారీ, అప్పుడోసారీ చూడసాగాడు. సత్యానికి లావుపాటి మనుషులంటే ఇష్టం కూడానూ.

సత్యం కోసమని సోమిదేవమ్మ ఆ పిల్లని మాటల్లో పెట్టింది.

"అయితే వీణ మా[illegible]రొస్తున్నారా?"

"చెప్పానుగా? స[illegible]డు. ఇంకో మేస్టార్ని పెట్టమని శత పోరినా నరసన్నయ్య వినిపి[illegible]డు. అతనికి ఎంతసేపూ అతని గొడవలేగాని మరోటి పట్టద[illegible]

"ఈ మధ్య సినిమ[illegible] చూశావా?"

"రాను బాబూ, అంటూంటే వినకుండా వాళ్ల విశాల ఇంగిలీషు సినిమాకు తీసికెళ్లింది. అదేం సినిమా అండీ, అస్తమానం కావలించుకోవటమే, ముద్దుపెట్టుకోవటమే. ఇంకోసారి ఆడది పడు కుందీ, మగపీనుగ పక్కన కూచునీ—ఛీ, చెప్పడానిక్కూడా అసయ్యం. చచ్చే సిగ్గేసిందంటే నమ్మండి," అంది సీతారత్నం, ఓ కంటితో సోమిదేవమ్మనూ, రెండో కంటితో సత్యాన్నీ చూస్తూ.

"పెళ్ళి కాబోయే దానివి అలా సిగ్గు పడితే ఎలాగా?" అన్నది సోమిదేవమ్మ, "నాటకం బాగా ఆడుతున్నానా?" అన్నట్టు మెప్పు కోసం తమ్ముడికేసి చూస్తూ.

"ఎక్కడ చూసినా ఇదే గొడవ, [illegible]కలు చూసినా ఇంతే, ప్రేమా, ముద్దులూ! ఈ రాసే వాళ్ళకి [illegible]టా లేదు మరీనూ! సెక్సు పత్రికలుట. మామ్మూలు కథ ఉంట[illegible]కేమో అని చూస్తాను. ఉఁహుఁ! ఎన్నివందల కథలు చదివినా [illegible] అదేం ప్రేమో!"

"మా తమ్ముడి సంబంధంగా[illegible]వన్నా చూస్తున్నారా మీవాళ్లు?"

"అడక్కండి. మొన్నొహళ్లు [illegible] మూడోపెళ్లిట. ముచ్చటగా!" అంది సీతారత్నం.

"సరేగాని, చూడు, సీతా! [illegible]బ్బాయి ఎలావున్నాడు నీకు?" అంది సోమిదేవమ్మ.

ఆ పిల్ల సత్యాన్ని ముందు [illegible]మకంటితోనూ, తరువాత కుడి కంటితోనూ చూసింది. సత[illegible] దడట్టి ఉక్కిరిబిక్కిరి అయాడు.

"వెర్రిపిల్లా, వీడే మా తమ్ము[illegible]త్యం. నిన్ను చూసిపోదా మని వచ్చాడు. ఇప్పుడే సరిగా చూ[illegible]ళ్లి! ఆ మూడు ముళ్ళూ పడ్డాక ఏమనుకునీ లాభంలేదు."

కూడ బలుక్కున్నట్టుగా వధూవరులు ఒకరినొకరు చూడటం మానేశారు.

సోమిదేవమ్మ లేచి, "మీరు కబుర్లు చెప్పుకుంటూండండి. ఆ ఒక్క చీరే ఉతికి ఆరేసి ఇప్పుడే పదినిమిషాల్లో వస్తా!" అంటూ అవతలికి వెళ్ళిపోయింది.

మొదట సత్యం చాలా భయపడ్డాడు. ఆ అమ్మాయి ఏమంటుందో, ఏంచేస్తుందో! పరాయి ఆడదానిదగ్గిర తనను ఒంటరిగా విడిచి సోమిదేవక్క వెళ్ళిపోవటం ఏమీ బాగాలేదనుకున్నాడు. అదృష్ట వశాత్తూ ఆ అమ్మాయి ఏమీ అనలేదు, ఏమీ చెయ్యలేదు. సత్యం మనస్సు స్తిమితపడసా...ని. సందర్భంలేకుండా అతనికి మూర్తి ఇంటో గోడను తగి...న నగ్నస్త్రీ ఫోటో జ్ఞాపకం వచ్చింది. తరవాత పైన తాను ...సిన అభావచేష్ట జ్ఞాపకం వచ్చింది. "వాళ్ల కెంతసాహసమో! సో...క్క యీాడుమనిషి గదా! ఛీ, ఛీ!" అనుకున్నాడు సత్యం.

"మీకు వీణ ఇష్ట...

సత్యానికి షాక్ ...యింది. ఆ మాట్లాడింది ఆ అమ్మాయే ననీ, అడిగింది తననేననీ ...కు నమ్మలేకపోయాడు.

"నాకా"? అన్నా...డు సత్యం, కొత్తగా స్టేజి ఎక్కి, పోర్షన్ మరచిపోయినవాడల్లే. ఆ పిల్ల వంటింటి వాకిలికేసి చూస్తున్నదని ...పించి తను కూడా అటే చ...శాడు.

"మీ అక్క ఇప్పుడ...ే రారు!" అన్నది సీతారత్నం.

"ఎంతసేపూ? ఆ ...ట్టా పిండేసి, క్షణంలో వచ్చేస్తుంది," అన్నాడు సత్యం, ఆ పిల్లకి ...త్యం చెబుతున్నవాడల్లే. బట్ట ఉతికే ...అయిపోయింది," అన్నాడు. కాని

వప్పు డాగిపోయింది. "...యింది.

"మరీ చోద్యంగా చెబుతారు! వెళ్ళి అరనిమిషం కాలేదు, అప్పుడే అవుతుందా ఏమిటి?" అన్నది సీతారత్నం.

ఒక నిమిషంసేపు ఇద్దరూ మౌనంగా ఉన్నారు.

"మీరు ఇంగిలీషు సినిమాలు చూస్తారా?" అన్నది సీతారత్నం.

"నే నసలు సినిమా చూడను. తెలుగు సినిమాలకూ, హిందీ సినిమాలకూ మా ఆఫీసుకు పాసు లొస్తాయి. కాని అవి ఎన్నడూ నాకు అందవు."

"తెలుగు సినిమాలకన్నా ఇంగిలీషు సినిమాలు బాగుంటాయి. అందులో ఆడవాళ్ళు మహధయిర్యంగా ఉ ారు. మన తెలుగుతారల్లే అస్తమానూ ఏడవరు."

"అసలు ఇంగిలీషువాళ్లు ఏడవరు!" ్నాడు సత్యం, తనకా విషయం నమ్మకంగా తెలిసినట్టు.

"వోణీ వేసుకోకపోతే వాళ్ళ దు."

"వాళ్ళు గౌను వేసుకుంటారు

"అవును, నీళ్ళలోకి దిగేప్పు ా జానెడే జానెడు లంగోటీ కట్టుకుంటారు. వాళ్ళకు సిగ్గుం ా?"

"దొరసాన్లు సిగ్గుపడరు!"

మళ్ళీ సంభాషణ ఆగిపోయింది.

"మీకు అభిసారిక ఇష్టమేనా?"

"అదేమిటో నాకు తెలీదు."

"అదోపత్రిక. సెక్సు విజ్ఞానప మా నరుసన్నయ్య నెల నెలా తెస్తాడు."

మళ్ళీ సంభాషణ ఆగిపోయింది. పతిసారి ఆ అమ్మాయే పలకరిస్తోంది. ఒకసారి తాను పలక మనుకున్నాడు సత్యం.

కాని పలకరించటానికి ఏమీలేదు. సోమిదేవక్కయ్య దబ్బున వచ్చినా బాగుణ్ణు. ఆ చాకిరేవు ఎంతకీ తెమిలేలాగ లేదు.

"మీకోసం సమ్మంధాలు చాలా వచ్చాయా? వచ్చే వుంటాయి!"

"నాకేమీ తెలీదు. మా నాన్నకి తెలుస్తుంది."

"పట్నంలో చాలామంది అందమైనవాళ్లుంటారు. మీరు చాలామందిని ప్రేమించి ఉండాలి."

"నేను ఎవర్నీ ప్రేమించలేదు. అసలా మాటంటేనే నాకు ఏదోగా ఉంటుంది."

"ఈకాలపు కు[illegible] ళ్లు అలా ఉండేవుండరు. ఆడది దారే పో భయం. ఏదో చప్ప[illegible] చేస్తారు, పశులల్లే కూస్తారు, చండాలపు మాటలన్నీ అంటారు."

"ని న్నెవరనా[illegible] చేశారా?" అని అడుగుదామని సత్యం నోటిదాకా వచ్చింది [illegible] టుందేమోనని గుండె గుభేలుమని, మానేశాడు.

"మా చిన్నబా[illegible] రౌడీ!" అన్నది సీతారత్నం, భయ పెడుతున్నట్టుగా.

"అలాగా?" అ[illegible] డు సత్యం, ఏమనాలో తెలీక.

"పాపం, మీ అక[illegible] య్యను చూస్తే జాలేస్తుంది. మీ బావగా రసలు పలకరించరు. ఆవి[illegible] మహాఇల్లాలు గనక ఉండిపోయిందిగాని, అభిసారిక కథల్లోలాటి మ[illegible] తే, ఏ చాకలాడితోనో లేచిపోను."

సత్యం మొహం [illegible] ంది.

"సోమిదేవక్క అ[illegible] మనిషికాదు. మహా పతివ్రత!"

"అదే నేనూ అం[illegible]!"

అకస్మాత్తుగా సత[illegible] ట్లాడేందుకు విషయం దొరికింది.

"మా శేషు పెళ్ళిచేసుకోబోతున్నాడు. ఆ అమ్మాయి కూడా వీణ వాయిస్తుంది. పెళ్ళికాక మునుపే ఇద్దరూ కలిసి తిరుగుతారు!"

"పెళ్ళి స్థిరమైతే తిరగొచ్చు, తప్పులేదు," అంటూ సీతారత్నం తన మెడలో ఉన్న చైను ఊడదీసింది. శీల పరీక్షించి, "ఇది ఎక్కడ జారిపోతుందో అని భయపడి చస్తున్నాను," అంటూ, మళ్ళా చైను పెట్టుకోవటానికి యత్నించింది. కాని శీల పెట్టుకోటం చాతయినట్టులేదు. లేచి అద్దందగ్గిరికి వెళ్ళి, "కాస్త సాయం చెయ్యరూ!" అన్నది.

సత్యానికి కాళ్ళు వొణికాయి. ను లేచి నిలబడి ఆమె దగ్గిరికి వెళ్ళాడు. ఆమె అద్దంలో చూసుకు గా చైనుకొసలు వెనకవేపుగా అతనికి అందించింది. వొణుకుతు చేతులతో సత్యం శీల బిగించాడు. అది ఎంతసేపటికి అతనికి కుద . ఈ లోపుగా సీతారత్నం తన బరువంతా అతని మీద వేసి నుంచుంది.

సత్యం శరీరంలో రక్తానికి బదు ప్రవహిస్తున్నట్టయింది.

"చైను బాగుంది కదూ?" ఆ తారత్నం గిరుక్కున తిరిగి అతనికి ఎదురుగా నిలబడింది. ఆ మ్ము అతని రొమ్ముకు రాచుకున్నది.

సత్యం కంగారుగా ఒక అడుగు వె క వేశాడు.

సీతారత్నం నిట్టూర్చి రొమ్ముమీద మిటె సరిచేసుకున్నది.

ఆ ఒక్కఅడుగూ మళ్ళీ ముందు వెయ్యాలని సత్యానికి తహతహ పుట్టింది. కాని ఆ పని యటం మానవమాత్రుడికి సాధ్యమా? ఎన్ని వేల ఏనుగుల బలం ఉ !

"అయిపోయింది! ఇంక బట్టల రెయ్యటమే తరవాయి. రెండు నిమిషాల్లో మీ అక్కయ్య వచ్చే ు. మనం దగ్గిరగా నిలబడ్డామని ఆవిడకి చెప్పకండి!" అన రత్నం.

చెప్ప నన్నట్టు సత్యం తల ఆడించాడు.

"చేతిలో చెయ్యి వెయ్యండి !"

అనుమానిస్తూ సత్యం చెయ్యి ఇచ్చాడు. సీతారత్నం చేతిని గట్టిగా నొక్కి, "మీరు నిజంగా చాలా మంచివారు !" అన్నది. ఆ పిల్ల అతని చెయ్యిపట్టి లాగుతూ అద్దం ముందరకు లాక్కుపోయింది.

"పక్కపక్కే నిలబడితే మనం ఈడూజోడుగా లేమూ? మీరు నాకంటె ఎంత ఎత్తో!" అంటూ ఆ పిల్ల అతని భుజాలమీద చేతులు పెట్టి అతన్ని ఆనుకుని నిలబడింది.

దాటరాని పరిస్థి[illegible] ప్రోద్బలంచేత సత్యం ఆమెను బుగ్గమీద-అంతకుపూర్వం భద్రా[illegible] పార్వతిని ముద్దు పెట్టుకున్నట్టే—ముద్దు పెట్టుకున్నాడు.

"చాల్లెండి, [illegible]ఱ వేషం!...అదుగో మీ అక్కయ్య వస్తున్నారు!"

సత్యం ఎడంగా [illegible]. అతనికి చెప్పరాని నీరసం పట్టు కుంది. వొళ్లంతా చెమ[illegible]స్తున్నది. కాళ్లు తేలితేలి పోతున్నాయి.

"ఏవర్రా? చా[illegible]్యం చేసినట్టున్నానే?" అన్నది సోమి దేవమ్మ వంటింటోకి [illegible]

"మీరెప్పుడు వస[illegible] అని కాచుకు నున్నాం," అన్నది సీతారత్నం.

ఆ పిల్ల ధైర్యానికి [illegible]త్యం అబ్బుర పడ్డాడు. అందులో తనకు శతాంశం ఉండ కూడదూ[illegible]

సత్యంలో ఆ పిల్ల[illegible]షా కలిగించింది, భయమూ పుట్టించింది. ఈ పిల్ల మూలంగ[illegible]నూ ఒక మగవాడయాడన్న గర్వం కలిగింది, ఆ పిల్ల సాహస[illegible]కాడబోతేనేమో గుండె దడదడలాడింది. అతని కళ్ళకి సీతారత్నం[illegible]రిగా కనపడలేదు. దానికి కారణం

అతనికి అందచందాలు తెలీవు. తన కిష్టమైన వారందరి మొహాలూ అందంగానే కనబడేవి. నిజంగా అందంగా ఉండేవాళ్ళంతా అతనికి అయిష్టం కలిగించేవాళ్లు. అందుచేత అవి అతనికి పాపిష్టి మొహాలల్లే ఉండేవి - సినిమాతారల మొహాలు మరీనూ. అనాకారివాళ్ళంతా నీతిమంతులే ననే నమ్మకం అతనిలో ఏనాడో పాతుకుపోయింది.

సీతారత్నం అనాకారివాళ్ళలో జమే చాలామంది అనాకారి స్త్రీల లాగే ఆమెకు ఇతరులను ఆకర్షించాలనే బులపాటం హెచ్చు. అనాకారి అనిపించుకున్నవాళ్ళకి అటువం మనస్తత్వం ఉంటుందని సత్యానికి తెలీదు. అయినా ఆమెను త ందుకూ, ముద్దుపెట్టుకున్నందుకూ అతను చాలా పశ్చాత్తాప పడ్డ . ఇంతా ఆయినాక ఆమెను పెళ్లిచేసుకోకుండా ఉండటం ఘోర పాపం! కాని తన తండ్రీ, తల్లీ ఇంకా ఈ సంబంధం గు ర్ణయించవలసి ఉంది. ఇంతలోనే తాను తొందర పడిపోయ

తొందరపడిపోయింది తను పిల్లే తనని తొందర పెట్టిందనీ, ఇందులో తన అక్క ప కా ఉందనీ సత్యానికి తట్టనే లేదు.

"ఏమర్రా, మాట్లాడ వలిసిం దం మాట్లాడేసుకున్నారా? ఏదన్నా ఒక నిర్ణయానికి వచ్చారా?" అ ది సోమిదేవమ్మ ఇవతలికి వస్తూ.

"అన్ని నిర్ణయాలూ చెయ్యటా పెద్దలు మీరంతా లేరా ఏమిటి?" అన్నది సీతారత్నం.

"ఆc, ఏవిటో! మీ వెర్రిగాని, నౌనంటే ఒకరు కాదనబోయారా? పెద్దదాన్ని నా చెవిని వే కాదూ? ఏం, సీతా! నీ అభిప్రాయం చెప్పు! సిగ్గుపడి లాభం

సీతారత్నం అక్కా తమ్ముళ్లకేసి ఒక్కసారే చూసి, సిగ్గుపడే దానిలాగా తల వంచుకుని, "పోనిస్తురూ, మీరొకరూ!" అన్నది.

"అలా తోసిపుస్తే పని కాదు! చెప్పాలి!"

"నే చెప్పను! నాకు సిగ్గు!"

"మరేం చెప్పనే చెప్పావూ! మరి నువురా, అబ్బీ?"

"నా దేముంది? మీ రంతా సరేనంటే నేను సరే!"

"నీదంతా చోద్యంరోరీ! మేం చెపితేనే రేపు కాపురం చేస్తావు లాగుందే! ఏమయినా, సరేననే మాట నీ నోటినుంచి వచ్చింది గనుక, మరి విచారం తే ...!"

ఆవిధంగా పెళ్లి ... రమయింది. ఆ సాయంకాలం సత్యం సీతాపతిగారింటికి వెళ్ళా... వాళ్ళంతా పెళ్లికొడుకును చూసి సంతోషించారు.

ఒకవేళ సత్యా... ...ినా సంకోచాలుంటే అవన్నీ నరుసును చూడగానే పోయా... ...సుకు పందొమ్మిదేళ్ళకంటె ఉండవు. అతను సత్యాన్ని, "... ...స్టర్ బ్రైడ్‌గ్రూమ్!" అని సంబోధించాడు. తరవాత ... ...ళ మనస్తత్వం గురించీ, వాళ్ళను ఎట్లా వశపరచుకోవాలో, ఆ... ...క ప్రేమ, అంటే ఏమిటో, మేరేజి, అనగా పెళ్లి, ఎందుకు ఫేల్ ... ...వుతుందో; డైవోర్స్, అనగా విడాకులు, ఎందుకు అవసరమో గ... ...కు పైగా లెక్చరిచ్చాడు. ఆ తరువాత లిటరేచర్, లేక సాహి... ...ం, గురించి చాలాసేపు మాట్లాడాడు. "మామ్", "ఆస్కా... ...ల్డ్", "మొపాసా" లను గురించి మాట్లాడాడు. మొపాసా... ...రాయక విడిచేసిం దంతా "మామ్" రాసేశా డన్నాడు. ఆ ... ...ాత సినిమాలను గురించి మాట్లాడాడు. నటు లందర్నీ గురించీ తీ... ...ి, ఎవరెవరికి ఏయే లోపాలున్నాయో చెప్పాడు. తరవాత ... ...కు వచ్చాడు. అసలు ఇండియా

మొత్తంమీద జర్నలిజం తెలిసినవాడు లేనేలేడు పొమ్మన్నాడు. "పత్రికలు ఎట్లా నడపాలో నేను భారతీయులకు చెప్పి చూపిస్తాను. చదవటం రానివాడు కూడా కొంటేనే పత్రిక. జర్నలిజం అంటే అలా కొనిపించాలి."

సత్యం నోరు తెరచుకుని నరుసు చెప్పే కబుర్లు విన్నాడు. నరుసులాటి సర్వజ్ఞుడు ఆంధ్ర దేశంలోనే ఉన్నాడని సత్యం కలలో కూడా ఊహించలేదు. నరుసు తన తెలివితేటలను. కొంచెమైనా దాచుకోలేదు. నిష్పక్షపాతంగా తాను ఎంత జీనియస్ అయినదీ బయట పెట్టేశాడు.

మర్నాడుదయం సీతారత్నం మళ్ళీ సోమిదేవమ్మను చూడ వచ్చింది. సోమిదేవమ్మ, వాళ్ళు "ఏకాంత మాట్లాడటానికి మళ్ళీ అవకాశం ఇచ్చింది. ఐతే నిన్నటి అనుభవ సత్యం కాస్త శృంగార పురుషుడైనాడు. సీతారత్నం అద్దం ... బడగానే తాను వెనక నుంచి వెళ్లి ఆమెను వాటేసుకున్నాడ... లో తమ ప్రతిబింబాలు చూసుకుని ఇద్దరూ నవ్వుకున్నారు. త... ఇంగ్లీషు" సినిమాలలో లాగా తనను నోటిమీద ముద్దు ... ఇచ్చింది సీతారత్నం. రెండు మూడు ముద్దులయాక సత్యానికి ... ంచరాని నిషా వచ్చింది.

అతను ఆకస్మికంగా తననుచూసి త... గర్వపడ్డాడు. శేషుగాడి ఎక్కువేమిటి? తన భార్యను తానైవ... చేవాడు శేషు ఒక్కడే కాదు, మరేం భయంలేదు! ఇతరులకూ... డా కాస్త ఆపాటి చేత నవును! వీణ నేర్చిన మనిషి లలిత ఒక్క... కాదు, ఇంకా ఉన్నారు; దేశం గొడ్డుపోలేదు.

ఒక్క ఆడదాన్నే ఎరిగినవాడికి ... ఆడది దేవతలాగా కని పిస్తుంది. ఇంటికి తిరిగి వచ్చాక కూడా... నికి సీతారత్నం జ్ఞాపకం వస్తూనేఉంది.

"ఏరా? ఏం చేసుకొచ్చావు? పిల్ల నచ్చిందా? వాళ్ళేమన్నారు? సోమిదేవి రాసిన ఉత్తరం బట్టి వాళ్లకి మన సమ్మంధం నచ్చినట్టే ఉంది! అసలు పిల్ల నచ్చటాలూ, పిల్లాడు నచ్చటాలూ ఈ కాలంలోగాని వెనకటి కాలంలో లేవు. వాళ్ల వంశ మర్యాద ఎలాటిది? మనది ఎలాటిది? అంతే చూడవలిసింది. అవన్నీ ఫస్టుగా ఉన్నాయి మరి. వైశాఖంలో పెళ్ళి అయితేనే బాగుండునని తోస్తుంది. అదికాదు గాని, ఒరే, నేనొహాటే చెబుతా వినూ! రాసిపెట్టి ఉండందీ పెళ్ళి జరగదు. పీటలమీ ర పెళ్ళిళ్లెందుకు తప్పిపోతా యంటావు? రాసిపెట్టి ఉండకనేరా, ప్చవాడా! అదే మనకు దాఖలా అనుకో!"

"అవును, నా !" అన్నాడు సత్యం. తానొక భయంకరమైన సత్యాన్ని తండ్ర చి దాస్తున్నందుకు సత్యానికి కష్టం వేసింది. కాని పెళ్ళి కాకముం పిల్లను ఇంగ్లీషు సినిమాల్లోలాగా ఒకసారి కాదు—చాలా సార్లు కున్నానని ఎలా తండ్రితో చెప్పటం?

సత్యం వెనకడి తిగారి ఉత్తరం వచ్చింది.

"ఇదుగో, ఉత్తరం వచ్చిందే! మనం సరిగా ఎంతైతే అనుకున్నా తా రాసేశారు!" అన్నాడు సీతప్ప.

"ఎవరండీ? వా నా?"

"అదేగా చెబుత టా? 'వధూవరులిద్దరూ ఒకరి కొకరు నచ్చినారు గనుక ఆలస్య చేయకుండా పెద్దలచేత ముహూర్తము పెట్టించి నాకు తెలుపవలె చిరంజీవి సౌభాగ్యవతిది మకరలగ్నము' అని రాశారు".

"హమ్మయ్య! ! శిరోమణిగారికీ, శాస్త్రిగారికీ చెప్పి మాంచి లగ్నం పెట్టించ మరి!" అన్నది రావమ్మగారు. అంతలోనే ఆవిడకి సోమిదే బడుచు లాంచనాల మాట జ్ఞాపకం వచ్చింది. "అన్నట్టు, ఏ మర్రి ఆడబడుచు లాంచనాల మాటే

మిటి? మనం తాత్సారం చేశామంటే వారు సున్నా చుట్టేగల్రు! ఏవిటిదారి?" అన్న దావిడ.

"ఆ సంగతి నువు మరిచిపోతే మటుకు నే మరిచిపోతానా ఏవిటి? ఆ సంగతి నే ఫైసలు చేస్తాగా? నువు కంగారు పడకు! ఎలాగూ వైశాఖ మాసంలోనే పెళ్ళి. సంవత్సరాదికి బోనసులు రావచ్చు. పెళ్లి ఖర్చులు వెళ్లమారి పోతాయి."

"మీరు మరిచిపోగల్రని గ్యాపకం చేశా నంతే."

వైశాఖ బహుళ విదియకు లగ్నం ఏర్పాటయింది. ఈ సంగతి వినగానే సోమీదేవమ్మ చాలా సంతోషించి ది. ఈ సంగతి చెప్పటానికీ, మాట్లాడటానికీ ఆ సాయంకాలం నా సన్నర వేళ ఎదరింటికి బయలుదేరింది. ముందు వాకిలితోస్తే లో గడియ వేసి ఉంది. అంతా దొడ్లో ఉన్నారేమో ననుకుని చుట్టు గి పోవటానికి బయలు దేరి దక్షిణపువేపు కిటికీ దగ్గిరికి వచ్చేసరికి, సలు వినిపించాయి.

పట్టపగలు కిటికీ రెక్కలు ఎం ఉన్నాయి? ఆ గుస గుసలాడేది ఎవరు? సోమిదేవమ్మ ఆ . అది ఎవరైనాగానీ, వాళ్ళు కిటికీ అవతల మంచం మీదే . ఆలోచించిన కొద్దీ సోమిదేవమ్మకు ఆశ్చర్యం హెచ్చింది. తం ఆ ఇంటో ఉన్న ఒక్క జంటా సీతాపతిగారిదే. నరుసుకు కాలేదు, సీతకు కాలేదు గదా? ఇంకెవరన్నా వచ్చారా?

మంచం మీది నుంచి ఎవరో దిగి గా పెద్ద చప్పుడయింది. తరవాత దొడ్డి వాకిలి తెరిచిన చప్పుడయ్ది. సోమిదేవమ్మ దొడ్డివేపు వెళ్ళింది, సీతారత్నం కనిపించింది.

"మీరేనా తలుపు తట్టిందీ?" ది సీతారత్నం.

"లేదే! తలుపు తోసిచూస్తే వేసి ది. అంతా దొడ్లో ఉన్నారేమోగదా అని తిరిగివస్తున్నా."

"ఇంటో ఎవరూ లేరు. నాకు నిద్ర పట్టి పోయింది. మొహం కడుక్కుని ఇప్పుడే వచ్చేస్తా నుండండి," అంటూ సీతారత్నం స్నానాల గదిలోకి వెళ్ళి తలుపు వేసుకున్నది.

ఒక్క క్షణం ఆలోచించి సోమిదేవమ్మ మునివేళ్ళమీద నడుస్తూ, వంటిల్లు దాటి నట్టింటోకెళ్ళి పడక గదిలోకి తొంగిచూసింది. కిటికీ పక్కనున్న మంచంమీద సీతాపతిగారి రెండో అల్లుడు నిద్రపోతున్నట్టుగా పడుకు నున్నాడు! వచ్చాడు గావును!

బెదిరిపోయిన గుండెతో సోమిదేవమ్మ మళ్ళీ దొడ్లోకి వచ్చేసింది. ఇంకా సీతారత్నం స్నా ల గదినుంచి బయటికి రాలేదు. ఆమె బయటికి వచ్చాక ఇద్దరూ సులసికోట దగ్గిర నీడలో కూచుని కాస్సేపు మాట్లాడుకున్నారు. త ాత సోమిదేవమ్మ, "పిల్లడొచ్చే వేళయింది. నే వెళతానమ్మా!" వచ్చిన దారినే తిరిగి వెళ్ళింది. కిటికీ తలుపులు తెరచి ఉనా మంచం మీద ఆ అబ్బి లేడు.

ఇంకొకరెవరై సమ్మంధం మన కొద్దు!" అని పుట్టింటి వారికి రాసి ఉందురు. వమ్మ రాయలేదు.

కారణం ఆవిడ ాలి.

ఏడు

నిజానికి సీతారత్నం పెద్ద ఘోరం ఏమీ చెయ్యలేదు. చేసే మనిషికూడా కాదు. కాకపోతే ఆ పిల్లకు శరీరాభిమానం చాలా తక్కువ. ఇద్దరు బావగార్లు ఆ పిల్లను వరస లాడారు. మోటు సరసాలు చేశారు. ముట్టుకున్నారు. దానికి తగ్గట్టు ఆ అమ్మాయికి లభించిన ప్రపంచ జ్ఞానమంతా పత్రికలనుంచి పురుషులనుంచి కాదు. అమలులోవున్న నీతి ప్రకారం ఏయే పన చెయ్యటం తప్పో, అవన్నీ శరీరానికి చాలా స్వాభావికమై పత్రికలు ఉద్ఘోషించాయి. ఆ అమ్మాయి శరీరాభిమానం డా పెరగడానికి అదే ముఖ్యమైన కారణం.

దీనికితోడు ఇంట్లోవాళ్లు ఒక న నాగరికత అవలంబించారు. ఆ నాగరికత ప్రకారం చిన ను "రక్షించటం" చాలా అనాగరికమైన పని. ఇవాళ ్యాన్నం బండికి రెండో అల్లుడు దిగాడు, అన్నం తిన్నాడు, మధ్య వడిలో మంచం వేసుకు పడుకుని నిద్రపోయాడు. రెండున్నరకు వాళ్ళ అమ్మ బయటికి వెడుతూ, "నేనట్లా పిన్నిగారింటికి వెళ్లొ ను, బావ లేచిందాకా ఇంట్లోనే వుంటావుగా?" అని నరుసుతో న్నది. ఉంటానన్న వాడు, నరుసు, ఆకలేసి కాఫీ హొటలుకు పోయి మని బయలుదేరాడు.

ఆ క్షణానో మరుక్షణానో రెండో ల్లుడు లేచాడు. ఇంట్లో ఎవరూ లేరు. పడకగదిలో కిటికీ పక్క ంమీద సీతారత్నం నిద్ర

పోతూ కనిపించింది. అతను బయటి వాకిలి గడియవేసి వచ్చి, కిటికీ తలుపులు మూసి, స్వతంత్రగా సీతపక్కన పడుకుని మీద చెయ్యి వేసాడు.

సీత ఉలిక్కిపడి లేచింది.

" ఊరుకో! ఏమిటిది? ఇంకా నయం!" అంటూ ఆ అమ్మాయి లేవబోయింది. కాని అతడు లేవనివ్వ లేదు. ఆ సమయానికే బయట తలుపు ఎవరో తోసిన చప్పు డయింది.

అక్కణ్ణుంచీ రహస్యంగా మాట్లాడుకున్నారు.

" ఎవరో వచ్చినట్టుంది."

" ఎవరూ లేదులే!"

" తలువు చప ంది."

" నాకు వినవ లే?"

" నేను స్పష్టం న్నాను."

" వాళ్ళే పోతా దలక పడుకో!"

" అదుగో ఎవర వస్తున్నారు."

" పనిమనిషే వై

" పనిమనిషి స్నీపుండిగాని రాదు. తలుపులు నువే వేశావా? పై మెంతా

" ఏమో! గడిఁ ర తీసి వొంకెన షర్టుజేబులో పెట్టాను. నాలుగున్నరో, అయిదో యుంటుంది."

" నే చెప్పలా! రో కిటికీపక్కగా వెళ్లారు. పనిమనిషే మో! నన్ను పోనీ!" అంటూ తారత్నం అతన్ని దాటుకుంటూ మంచం దిగి వెళ్ళి దొడ్డివాకిలి ంది. దొడ్లో ఎవరూ లేరు. ఇంతలోనే సోమిదేవమ్మ కనిపించిం సీతారత్నానికి భయం కలగటానికి బదులు ధైర్యం వచ్చింది.

సోమిదేవమ్మ సీతారత్నం గురించి ఏమీ రాయక పోవటానికి రెండు మూడు కారణాల్లో ఏదైనా కావచ్చు. ఒకటి, తననుచూసి సీతారత్నం భయపడలేదు; కూడనిపని చేసిన మనిషైతే ఎందుకు భయపడదా అని ఆమెకు సందేహం కలిగి ఉండవచ్చు. రెండు, సీతప్ప కుండే బెదురు పిల్లలక్కూడా ఉంది. ఒకరికి రంకు కట్టటమంటే కొంత సాహసం ఉండాలి. తన తమ్ముడేగదా, నీతిమాలినదాన్ని పెళ్ళాడ తాడు అన్న అభిమానం ఉంటే ఆ సాహసం సోమిదేవమ్మకు దానంతట అదే వచ్చి ఉండేది, కాని ఆమె హృదయంలో తమ్ముడన్న అభిమానం లోతుగా పాతుకుని లేదు. ఆ మాటకువస్తే సీతప్పకు తన కన్నపిల్లల మీదనే అటువంటి అభిమానం లేదు. ఉన్నవాడైతే తన అల్లుడు రెండోపెళ్ళాడిన తరవాత, "ఓర్పు, ఓర్పు!" అని కూతురికి బోధించి ఉండడు. ఆ బ్రాహ్మడు తనకూతురి సమస్య తనమెడ కెక్కడ చుట్టు కుంటుందో అని భయపడ్డాడు తప్ప, మరిదేనికీ భయపడ లేదు.

జీవితంచూసి బెదిరినవాళ్ళకి మానమూ అభిమానమూ ఎందు కుంటాయి? అవి రెండూలేని సోమిదేవమ్మ, సీతారత్నం శీలాన్ని శంకించికూడా నోరు మూసుకోవటం అస్వాభావికం కాదు.

ఆవిడ నోరెత్తక పోవడానికి మూడోకారణం—బహుశా మిగి లినవాటికన్న ప్రబలమైనది ఒకటుంది. ఆవేళే వచ్చిన ఉత్తరంలో సోమిదేవమ్మకు పెళ్ళిలో ముట్టవలసిన ఆడబిడ్డ లాంఛనాలను గురించి గట్టిగా రాసిఉంది. "దాని విషయం నేను వియ్యంకుడితో మాట్లాడే ముందు, ఆడవాళ్ళతో నువు కూడా మాట్లాడి చూడు!" అని తండ్రి రాశాడు. న్యాయంగా ఇది సోమిదేవమ్మ చూసుకోవలసిన విషయ మని ఆయన మనస్ఫూర్తిగా నమ్మాడు. ఇక సోమిదేవమ్మ మనస్థితి ఎట్లా ఉందంటే—

తమ్ముడి పెళ్ళికి తనకు లాంఛనాలు ముడుతాయన్న ఆలోచనే ఆవిడ మనస్సులో లేదు. పుట్టి బుద్ధెరిగి ఆ ఇల్లాలు, పాపం, ఏవిధమైన హక్కులూ ఎన్నడూ అనుభవించ లేదు. ఆఖరుకు భర్తతో కాపరంచేసే హక్కుకూడా ఆమెకు కాకుండా పోయింది. అందుచేత అమె కీ ఆడబిడ్డ లాంఛనాలనేవి చకోర పక్షికి వెన్నెలలాగా తటస్థపడ్డాయి. వీటి మీద ఆవిడ గంపెడు ఆశ పెట్టుకుంది. ఈ పెళ్లి తన చేతిమీదుగా తప్పించేస్తే మళ్ళీ ఇంకో సంబంధం కుదిరి, తనకు లాంఛనాలు వచ్చును, రాకపోను; ఇంతెదర ఉంటూ రోజూచూసే మొహాలు తన లాంఛనలకు ఎగనామం పెట్టక పోవచ్చు, పై వాళ్ళు పెట్టవచ్చు— ఈవిధంగా ఆవిడ భావించి ఉండవచ్చు.

మార్నాటికల్లా సోమిదేవమ్మ మనస్సులో సీతారత్నం గురించి ఏ బెంగాలేదు. ఆవిడ సీత తల్లిని కలుసుకుని, "అత్తయ్యగారూ, మా నాన్నారు ఉత్తరం రాశారు. మీక్కూడా రాసే ఉంటారు. వైశాఖ బహుళ విదియకు ముహూర్తం పెట్టారుట!" అన్నది.

"అవునమ్మా! నిన్ననే మాకు వచ్చింది ఉత్తరం."

"అత్తగారి లాంఛనాలూ, ఆడబిడ్డ లాంఛనాలూ గురించి మాట్లాడుకోలేదుట. మామయ్య గారితో మాట్లాడి నాకు తెలియజేస్తేరా, నేను మావాళ్ళకు రాసేస్తాను. వాళ్లూ పెద్దవాళ్లయ్యారు. వాళ్లు పంచేసినా, చెందినా మా తమ్ముడి పెళ్ళి ఒక్కటే! ఆడబిడ్డనా, నేనొక్కత్తెనే! అందుచేత ఈ మర్యాదలకు లోపం రాకూడదని ఆ ముసలావిడ తాపత్రయం. ఇలాటివి మగవాళ్లకన్న ఆడవాళ్లకే బాగా అర్థమవుతాయి. కాస్త కనుక్కుంటారు గదూ?"

కనుక్కుంటానంది సీతారత్నం తల్లి. కాని ఫలితం లేకపోయింది. సీతాపతిగారు ససేమిరా కట్నాలూ, లాంఛనాలూ ఇవ్వ నన్నాడు. కావలిస్తే ఈ సమ్మంధం మ[illegible] నన్నాడు. నరుసు తండ్రిని బలపరి

చాడు. "ఈ సమ్మంధమే జరగాలీ అంటే లాంఛనాల ప్రమేయం మానుకోవటం మంచిది," అని సోమిదేవమ్మ పుట్టింటివాళ్ళకి రాసింది.

"ఇదిగో, నువ్వేం భయపడకు! అమ్మడి కివ్వవలసిందేదో నే నిప్పిస్తాను. ఆ పెద్దమనిషి ప్రిన్సిపుల్ అంటున్నాక మనం అశే వొత్తిడి చేయటం భావ్యంకాదు. మనిషన్న తరవాత ప్రిన్సిపుల్ ఉండటం, అబ్బో, చాలా గొప్ప సంగతి! అదేం మాటలా? అమ్మయ్యో! ఒక్కొ రలాగేనూ! గిరిగీసినట్టు ఇది ఇలా జరగవల సిందే అనుకుంటారు. ప్రాణం పోయినా, పీక తెగి పోయినా, అలా జరిపిస్తారుగానీ పట్టు విడవరు, అంతే!" అన్నాడు సీతప్ప, వొణు కుతూ భార్యతో.

ఆవిడ చెమ్మగిల్లిన కళ్ళు తుడుచుకుంటూ, "పోనివ్వండి, ఏం చేస్తాం? దాని గీత ఒకందులో బాగా అహోరించింది గనకనా? అన్నింటిలో ఎలా ఉందో ఇందులోనూ అలాగే ఉంది!" అన్నది.

"అదే పొరపాటు! దానికేం వచ్చిందీ? నిక్షేపంలా ఇల్లూ వాకిలీ, మొగుడూ, ఎదిగొచ్చే కొడుకూ—మనకన్న బాగానే ఉంది. దానికే వంకెట్టావూ? పోతే, సవితేగద? కృష్ణుడంటివాడికి రుక్మిణీ సత్యభామ లున్నారు. నీ కూతురు సాక్షాత్తూ ఆ రుక్మిణీదేవే అనుకో! అసలు మనం అనడం దేనికి? లోకమంతా కోడై కూస్తుంటేనూ?" అన్నాడు సీతప్ప తనను తాను గుడ్డిగా నమ్మేస్తూ.

అయినా ఆయన మనస్సు కుదుటపడలేదు. తన ఇంటివాళ్ళ విషయంలో ఆయన ఎన్నడూ అపజయం ఎరగడు. వాళ్ళలో ఎప్పుడు ఏమాత్రం తిరుగుబాటు లక్షణం కనిపించినా సరే, తనదగ్గిర పీపాల కొద్దీ ఉన్న పిరికిమందు వాళ్ళకు గరాటీతో మరీ పోసి, వాళ్ళను కూడా బెదురుగొడ్లలాగా తయారు చేసేవాడు. వాళ్ళ గృహ

రంగంలో చీలిక అన్నది ఇంతవరకూ లేదు. ఇప్పుడు మొదటిసారిగా ఏర్పడింది. రావమ్మకు లాంఛనాల బెంగ వదలనే లేదు.

ఆఫీసులోకూడా సీతప్పకు అపజయంలాంటిది ఎదురయినట్టు కనబడింది. అది శేషు విషయంలోనే. ఇంతకాలమూ సీతప్ప తన ఆఫీసులో ఒక రకంగా జయించుకొస్తున్నాడు. యజమానిని భట్రాజు లాగా పొగడటం, ఆఫీసు పని విషయంలో కుక్కను మించిన విశ్వాసం కనబరచటం, తనవల్ల తప్పు లేకుండా చూసుకుంటూండటం, తనవల్ల ఏదైనా తప్పు జరిగినా దాన్ని యుక్తిగా ఇతరులమీదికి తోసెయ్యటం, ఏదైనా మంచి దొరికితే అది తనమీదే వేసేసు కోవటం—ఈ పద్ధతులు ఇంతవరకూ మంచి ఫలితాలనే ఇస్తూ వచ్చాయి.

కాని శేషు వచ్చినప్పటినుంచీ ఆఫీసులో ఏదో అయింది. అసలు వాడికి ఉద్యోగం అయిన పద్ధతే సీతప్పకు అర్థం కాలేదు. తనతో మాట్లాడక పూర్వమే యజమాని శేషును అరవై రూపాయలమీద వేసుకున్నాడు. ఈ సంగతి తరవాత సీతప్పకు నమ్మకంగా తెలియ వచ్చింది. రెండో నెలలోనే శేషు జీతం 75 చేశారు. ఇదిగాక శేషు యజమాని పిల్లలిద్దరికీ ఉదయంపూట ట్యూషన్ చెబుతున్నాట్ట. దానికి వేరే ఇరవై అయి దిస్తున్నారు.

శేషువెంట తిరిగే పిల్ల వచ్చి యజమాని కోడలికి వీణ చెప్ప టానికి కుదిరిందిట. ఆ పిల్లకో పాతిక ఇస్తారుట! ఈ విషయం సత్యం ద్వారా సీతప్పకు తెలిసింది.

ఇదంతా చూసి శేషుమీద సీతప్ప అసూయ పడ్డాడనటం అతి శయోక్తి అవుతుంది, కాని ఆయనకు అనుమానం కలిగినమాట నిజం. ఆ అనుమానం స్పష్టమైనది కాదు—శేషు పైకి రావటానికీ, తనకు

ఆఫీసులో పరపతి తగ్గటానికీ ఏదో సంబంధం ఉంది. ఇన్నేళ్ళుగా రాంబాణంలా పనిచేసిన పంచాతురీకి ప్రభావం లేకుండా పోతున్నది. యజమాని సీతప్పను ఏవేవో లోతుప్రశ్నలు వేస్తున్నాడు. సీతప్ప తన మామూలు తత్తర బిత్తర ధోరణిలో సమాధానా లిస్తే వెనకటి లాగా వినకపోగా, "అడిగింది తప్ప అన్నీ చెబుతారే!" అని విసుక్కుంటాడు. వెనక తను చెప్పిందానికి రుజువడిగే వాడు కాదు, ఇప్పు డడుగుతున్నాడు.

చిత్ర మేమిటంటే, శేషుది చాల చిన్న ఉద్యోగం. వాడికి ఏ అధికారమూ లేదు. వాడికి యజమానితో మాట్లాడటంకూడా చాత కాదు. ఏ సత్యంతోనో మాట్లాడినట్టు మాట్లాడతాడు. వాడు యజమానికి ఒక విధమైన పర్సనల్ సెక్రెటరీ.

శేషు కృత్రిమంగా మాట్లాడడు గనకనే యజమానికి వాడి మాటలో నమ్మకం కుదరటం జరిగింది. ఆ సంగతి సీతప్పకు తట్టనే లేదు. "మన ఆఫీసునిండా ముసలి నసగాళ్ళు జాస్తి అయ్యారు. భట్రాజులల్లే వీళ్ళు పని తక్కువచేసి, కబుర్లు ఎక్కువ చెబుతారు," అని తనకు తోచిన వ్యాఖ్యానాలన్నీ చేసేవాడు. యజమాని శేషు అనే మాటలన్నీ ఆలకించేవాడు.

ఒక గుమాస్తా చాలాకాలంగా ఆఫీసుకు సంబంధించిన స్టోర్సు బిల్లు లన్నీ దిద్ది సొమ్ము కాజేస్తూ వచ్చాడు. సీతప్ప కుండే శిష్య వర్గంలో ఇతను కూడా ఒకడు. "రామకోటి ఎంతదాకా వచ్చింది? మీదండీ ఎవరూ ఎత్తుకుపోలేని ఫిక్సెడ్ డిపాజిట్!" అని వైరు కొడుతూండేవాడు. ఎంతకాలంగానో సీతప్ప పట్టుకోలేకపోయిన ఈ దొంగతనం శేషు పట్టాడు. అతనికి రెండు మూడు బిల్లులు చూసి అనుమానం వచ్చి, అవి ఇచ్చిన కంపెనీలకి టెలిఫోన్ చేశాడు. రెండు రూపాయల చిల్లర బిల్లు ఇరవై రెండు రూపాయల చిల్లర అయింది.

రూపాయి చిల్లర బిల్లు పదకొండు రూపాయల చిల్లర అయింది. మొదటి బిల్లులో సేల్స్‌టాక్స్ అయిటం లేదు, రెండోదానిలో సేల్స్ టాక్సు అణా మాత్రమే ఉంది! యజమానికి చెప్పేముందు పాతబిల్లు లన్నీ శేషు తిరగవేశాడు. దొంగ దొరికిపోయాడు. ఆరోజే అతన్ని పనిలోనుంచి తీసివేశారు.

ఇది శేషు చేసిన పనేనని వెంటనే సీతప్పకు తెలియలేదు. ఆయన యజమానిని పరామర్శించబోయి, వెళ్ళిపోయిన గుమాస్తా గురించి మాట్లాడుతూ, "ఎంత నమ్మకంగా పనిచేశాడండీ! చివరికి ఈ దుర్బుద్ధి పుట్టిందిగానీ! అది వేళావిశేషంలెండి! ఇప్పటికీ నేను అతన్ని అనుమానించలేకుండా ఉన్నాను," అన్నాడు.

"అతని తప్పు పూర్తిగా రుజువైనాకనే పంపించాను. మీరు బెంగ పడకండి!" అన్నాడు యజమాని.

"చిత్తం, చిత్తం! అతని తప్పు అలా ప్రత్యక్షంగా అగుపిస్తూంటే చెయ్యలేదని ఎలా అనగలం? జాగ్రత్తగా వెతికితే మేక తోలు కప్పుకున్న పులులు ఇంకా దొరక్కపోరండీ!" అన్నాడు సీతప్ప.

"ఇంకెవరిమీదనన్నా అనుమానం ఉంటే చెప్పండి," అన్నాడు యజమాని.

"ఇంకెవరో అయితే నాకు విచారమే లేకపోనండి. మావాడు శేషు పచ్చి కమ్యూనిస్టులాగా కనిపిస్తాడు. అసలు అందుకే వాణ్ణి గురించి మీతో ఘట్టిగా చెప్పానుకాను. తరవాత ఏమనుకున్నా ఏం లాభం ఉండదు, కాస్త వాణ్ణి ఓ కంట కనిపెట్టి ఉండండి."

"అతని విషయం నే చూసుకుంటాగా?" అన్నాడు యజమాని. తరవాత శేషు తన గదిలోకి వచ్చినపుడు ఆయన, "ఏమోయ్ నువు కమ్యూనిస్టువటగా? నాకు చెప్పలేదేం?" అన్నాడు.

" ఈరోజుల్లో ఎడంకాలు ముందు పెట్టేవాడల్లా కమ్యూనిస్టే. మీరు కూడా కమ్యూనిస్టయి ఉంటారనుకుని చెప్పలేదు," అన్నాడు శేషు.

" నేనా కమ్యూనిస్టుని ? నేను బ్లడీ కాపిటలిస్టునికానూ ? "

" మీరు కాపిటలిస్టేమిటండీ ! మిమ్మల్ని అప్పడం తిన్నట్టు తినేవాళ్ళు అవతల ఉన్నారు. వాళ్ళే ఇప్పుడు సోషలిజం అని అరుస్తున్నారు ! " అన్నాడు శేషు.

శేషు వాగ్ధోరణి యజమానికి చిరా కెత్తించలేదు. అతను ఉన్న మాట కుండ పగలేసి చెబుతాడని మొదటినుంచీ ఆయనకు గురి పడిపోయింది. చాలా కాలంగా అబద్ధాలు వినిఉన్న చెవులకి శేషు మాటలు చాలా సుఖంగా వినపడ్డాయి.

" ప్రస్తుతం నీకూ నాకూ మధ్య క్లాస్‌వార్ లేదంటావు ? " అన్నాడు యజమాని.

" ఉంటేకూడా ఏదోవిధంగా రాజీకి రాగలం ! " అన్నాడు శేషు.

" బతికించావు ! అసలే ఈ వ్యాపారం అంతంతమాత్రంగా ఉంది. "

" అది మీ తప్పే ! ఇది సరిగా నడిస్తే అందరికీ రెట్టింపుజీతాలు ముట్టును. ఏదో ఇన్‌కమ్‌టాక్సు తప్పించుకోటానికి ఒక బోనస్ పారేస్తున్నారేమోకాని, మన ఆఫీసులో జీతాలు జీతాలా ? "

" ఊఁ ! ముందు పని చూడు ! బిజినెస్ సంగతి తాపీగా ఆలోచింతాం ! " అన్నాడు యజమాని, సంభాషణ శ్రుతిమించేలాగు కనబడి.

కాని శేషు అన్నమాట వృథాగా పోలేదు. ఒక ఆదివారం శేషూ, లలితా కలిసి ట్యూషన్ చెప్పటానికి వచ్చినప్పుడు యజమాని ఈ సంగతే ఎత్తాడు.

"మనకింకా లాభాలు వచ్చే అవకాశం ఉందన్నావు జ్ఞాపకం ఉందా? ఏంచేస్తే లాభాలు పెరుగుతాయని నీ వుద్దేశం?" అన్నాడు ఆయన.

"నేను అవకాశం దొరికినప్పుడల్లా అందరు మాట్లాడేదీ వింటూంటాను. న్యాయంగా నాకు వ్యాపారం ఏమీ తెలీదనుకోండి. కాని కొందరు కొందరికి కొన్ని ఉద్దేశాలు ఉన్నాయి. ఈ వ్యాపారం కేవలం మీదేననీ, మీరు చేసిందే అభివృద్ధి అనీ అనుకోకుండా, ఇందులో అందరికీ బాధ్యత ఉన్నదనుకున్నట్టయితే ఒక్కొక్కర్నీ పిలిచి సలహాలడగండి. బోకు కబుర్లు చెప్పేవాళ్ళు చెబుతారు. కాని పనికివచ్చే సూచనలుకూడా వస్తాయని నా నమ్మకం," అన్నాడు శేషు.

"మొత్తంమీద నన్ను కమ్యూనిస్టును చేసేటట్టే ఉన్నావు!" అన్నాడు యజమాని.

"కష్టపడి డబ్బు సంపాదించడంలో ఉండే ఆనందం తెలిసినప్పు డందరూ కమ్యూనిస్టులే అవుతారు. తేరసొమ్ముమీద రుచి ఉండేవాళ్ళకి కమ్యూనిజం బొత్తిగా పడదు. మా బాబాయికి కమ్యూనిజమంటే చాలా కోపం. తనకు ముట్టే జీతం తను చేసిన శ్రమ ఫలితంగా వస్తున్నదని ఆయనకు నమ్మకం లేదు. అది చాలా చెడ్డ లక్షణం."

"నువు కమ్యూనిస్టువని నన్ను భయపెట్టింది మీ బాబాయే!" అన్నాడు యజమాని. శేషు కళ్ళు పెద్దవి చేశాడు, కాని ఏమీ అనలేదు.

శేషుకూ యజమానికీ చెడినట్టు లేకపోవటం చూసి సీతప్ప ఆశ్చర్యపడ్డాడు. అది కూడా తన అపజయమేననీ, భయపడవలసిన విషయమనీ సీతప్పకు తోచింది.

తెలుగు సంవత్సరాదినాడు శేషుకూ, లలితకూ పెళ్ళి అయింది. మూర్తి ఇంటికి ముఖ్యమైనవాళ్ళు ఆహ్వానించబడ్డారు. రిజిస్ట్రారు వచ్చి పెళ్ళి చేశాడు. పెళ్ళికి వెళ్ళిన సత్యానికి అది పెళ్ళి లాగే లేదు. ఇద్దరూ పూలదండలు వేసుకున్నారు. ఆహ్వానితులలో యజమానికూడా ఉన్నాడు. ఆయన పెళ్ళికూతురు చేతిలో రెండు వందల రూపాయలు పెట్టి, "మీఆయన కొనిపెట్టలేని దేదైనా కావాలంటే కొనుక్కో," అన్నాడు. తరవాత ఆయన శేషును అవతలికి తీసుకుపోయి, "హనీమూన్ వెళ్ళాలంటే కూనూరు వెళ్ళచ్చు. అక్కడ మన ఇలాకాన బంగళా ఉంది. వారం రోజులు సెలవు తీసుకుని వెళ్ళిరండి!" అన్నాడు.

"థాంక్స్! మేం ఎక్కడికీ వెళ్ళటం లేదు," అన్నాడు శేషు. రిజిస్ట్రారు వెళ్ళాక పెళ్ళికూతురు అతిథులకు వీణ వాయించి వినిపించింది. కొందరు మాట్లాడారు. చాలామంది వధూవరులకు పుస్తకాలూ, వస్తువులూ బహుమతు లిచ్చారు. సత్యం ఏమీ తీసుకురాకుండా వచ్చినందుకు చింతపడి, రాకుండవున్నా బాగుండిపోయ్యే దనుకున్నాడు. రిజిస్టరీ పెళ్ళికి రానని సీతప్ప ముందే చెప్పేశాడు.

భోజనాలకి కూచునేదాకా అక్కడ జరిగిన ప్రతి విషయమూ సత్యానికి నాటకంలాగా కృత్రిమంగానే కనబడింది. రిజిస్ట్రేషన్ అయి పోగానే శకుంతల తన చెల్లెల్ని చెంపమీద ముద్దు పెట్టుకున్నది. లలిత అక్కను గట్టిగా కావలించుకున్నది.

భోజనానికి కూర్చున్నవారంతా కలిసి ఇరవైమంది దాటరు. భోజనంమాత్రం చాలా దివ్యంగా ఉంది. మూర్తి ఎవరికో కంట్రాక్టివ్వక, వంటవాళ్ళను పెట్టి చేయించాడు. మిఠాయిసరుకు మాత్రం మంచి దుకాణం నుంచి కొనుక్కువచ్చారు.

ఈ పెళ్ళి అయిన నెలా పదిహేను రోజులకే సత్యం పెళ్ళి. అనుకున్న ప్రకారం సీతప్పకూ, సత్యానికీ కూడా బోనసులు ముట్టాయి. పెళ్ళికి వాళ్ళ కుటుంబం ముగ్గురే బయలుదేరారు. శేషును రమ్మంటే అయిదారు బొమ్మలు వేయవలసి ఉందనీ, అర్జంటనీ అన్నాడు.

"అటునుంచి వచ్చాక గృహప్రవేశానికి వస్తాంగా?" అన్నాడు.

పెళ్ళి అంతా బాగానే జరిగింది. కాని రావమ్మా, సోమిదేవమ్మా కంట తడి పెట్టుకున్నారు. వాళ్ళిద్దరికీ సాదా చీరెలేవో పెట్టారు. అంతే. అప్పగింతలప్పుడు పెళ్ళికూతురు తల్లీ, అక్కలూ బావురుమని ఏడ్చారు. పెళ్ళికూతుర్నెవరూ ముద్దు పెట్టుకోలేదు! పెళ్ళికూతురు ఎవర్నీ కావలించుకోలేదు—కాని వొంగి కాళ్ళకు నమస్కారం చేసింది. ఎంతమందికి చేసిందో సత్యం లెక్కపెట్టుకోలేకపోయాడు.

లగ్నమప్పుడు కాసేపు కూచుని నలుగురితోపాటు వధూవరుల పైన అక్షింతలు వేసి భద్రాచలం మాయమయ్యాడు. భోజనాలదగ్గిర కూడా ఆయన కనిపించలేదు. అనసూయ కొడుకు చాలా మకురుతనం నేర్చాడు. పెళ్ళికి వచ్చిన పిల్లలందర్నీ కొట్టాడు. శుభమా అని పెళ్ళి పందిట్లో లబోమని ఒకటే పిల్లల శోకాలు! సోమిదేవమ్మ తన కొడుకును కానట్టుగా చూస్తూ ఊరుకుంది.

పెళ్ళిలో పెళ్ళికూతురి పెద్ద అన్న భార్య మెడలో జిగినీనాను పోయింది. ఆడపెళ్ళివారి పెట్టెలన్నీ వెతికారు. కొంచెం పోట్లాటలు జరిగాయి. ఇటువంటివన్నీ సత్యానికి మంచి శకునాలుగా తోచలేదు.

గృహప్రవేశానికి సత్యంతోబాటు పనిచేసే సహోద్యోగులంతా వచ్చారు. శేషూ, లలితా, మూర్తీ, శకుంతలా వచ్చారు. నలుగురూ

నాలుగు బహుమానా లిచ్చారు. వాటిలో శేషు ఇచ్చినది ఒక పెయింటింగు—రెండు గువ్వలు. వాటిని శేషు ఏమని ఇచ్చాడో, ఎందుకిచ్చాడో సత్యానికి అర్థంకాలేదు. అంతకన్న ఏ క్యాలెండరు బొమ్మయినా లక్షరెట్లు బాగుంటుందని సత్యం భావించాడు. కళల విషయంలో ఎవరి భావన వారిదీ!

గృహప్రవేశోత్సవం రక్తికట్టటానికి ఒకటే మార్గం కనిపించింది సత్యానికి. అతను శేషుతో, "ఏరా, మీ వీణ ఒక్కసారి తెప్పిస్తావా? పెళ్ళికూతురుకు వాయించటం వచ్చు!" అన్నాడు.

"తప్పకుండా తెప్పిస్తాను!" అన్నాడు శేషు. అప్పటికప్పుడు అతనే వెళ్ళి వీణను ఆటోరిక్షాలో తీసుకొచ్చాడు.

పెళ్ళికూతురు వీణనిచూసి పరమానందభరితురాలయినట్టు కనబడింది. కాని వాయించమనేసరికి జంకింది.

"ఫరవాలేదు, వాయించు!" అన్నాడు సత్యం రహస్యంగా.

పెళ్ళికూతురు వీణ శ్రుతిచేసి వాయించసాగింది. ఆమెకు చెప్పుకోదగిన వాయింపు రాదు. ప్రతిభా, ఆసక్తీకూడాలేని మనిషిని బలవంతాన రాచి నేర్పితే ఎటువంటి విద్య అబ్బుతుందో పెళ్ళికూతురి వీణవాయింపు అటువంటిదే. అంతకుమించి ఏమీ లేదు.

ఏదోవిధంగా సత్యం ఒక ఇంటివాడూ, ఒక ఆలి మొగుడూ అయాడు.



ఎనిమిది

పుణ్యదంపతులు, సీతప్పగాని రావమ్మగాని తమ కోడలు అనాకారిదని అనుకోనేలేదు. ఈ పెళ్లితో తమ "పిల్లడు" ఒక మెట్టు పైకెక్కాడనీ, మేరుపర్వతంలాటి మావగారు దొరికాడు, వాడి అదృష్టమనీ అనుకున్నారు.

ఇక సత్యంసంగతి చెప్పనే అక్కర్లేదు. అతను భార్యానువర్తి కావటానికి అవసరమైన పరిస్థితులన్నీ అదివరకే ఏర్పడి ఉన్నాయి. చిన్నతనంలో పిప్పరమింటు దగ్గిరనుంచి పెద్దయాక సినిమాలదాకా, డబ్బుతో సాధించదగిన సుఖాలన్నిటిమీదా కోరికలు అణుచుకున్నాడు. అదే అతనికి సీతప్ప యిచ్చిన శిక్షణలో ప్రధానమైన అంశం. ఆ విధంగా అన్ని సుఖాలనూ అణిచేసుకున్నవాడికి ఈ స్త్రీసుఖం అందుబాటులోకి వచ్చేసరికి దానిమీద వెర్రికాంక్ష పుట్టుకొచ్చింది. డబ్బూ, ఏగానీ ఖర్చు లేదేమో, ఈ సుఖంపైన తన కోరికలకు పూర్తిగా కళ్ళాలు వదిలేశాడు. అవి అతన్ని ఎక్కడికో ఎత్తుకు చక్కాపోయాయి,

"ఇదే స్వర్గం!" అనుకున్నాడు సత్యం. దానితోబాటు సహజంగా సీతారత్నం ఒక దేవత అయింది.

మూడునిద్రలూ అయాక సీతాపతిగారు పిల్లను తీసుకుపోయి కొద్దిరోజు లుంచుకుంటామని పట్టుబట్టారు.

"నన్ను విడిచి ఉండలేరు. మీ సంగతి నాకు తెలీదా ఏమిటి? శలవుపెట్టి మీరుకూడా వచ్చెయ్యండి!" అన్నది సీతారత్నం.

సత్యం కరిగి జావ అయిపోయాడు.

"నన్నుకూడా రమ్మంటున్నారు, నాన్నా. ఇంకా మూడు వారాలు శలవుందిగదా! తీసేసుకుని వెళతాను. చక్కా రోజూ అక్కను చూడొచ్చు!" అన్నా డతను తండ్రితో.

"భేషుగ్గా వెళ్ళిరారా, నాయనా! తప్పేం? కొత్త పెళ్ళికొడుకు వాయిరీ! దేవుణ్ణి చూసినట్టు చూసుకుంటారు. ముద్దొచ్చినప్పుడే చంకెక్క మన్నారు. ఇంకో ఏడాది గడిచేక ఈ బులపాటం రమ్మంటే మటుకు వస్తుందా? వేసవిలో మామిడిపళ్ళు తింటాం చూడూ, ప్రతీదీ అలాగే తరుణంలోనే అనుభవించాలి. రోగంరొష్టూ వస్తే తరవాత చూసుకోవచ్చు!" అంటూ సీతప్ప కంగారులో పడ్డాడు.

ఈ కంగారుకు కారణం మరేమీ లేదు. సీతాపతిగారు అల్లుణ్ణి తీసుకు పోతానని తనతో అనలేదు. తనతో అనకుండా సత్యంతో అనటం ఆయనకు విడ్డూరంగా కనిపించింది. ఇది సత్యానికి భార్య చెప్పిన ఆలోచన అని సీతప్ప మాత్రం ఏమెరుగునూ?

సత్యం ఆఫీసుకు కూడా వెళ్ళలేదు. తన శలవు మరి మూడు వారాలు పొడిగిస్తూ ఉత్తరం రాసేశాడు. ఆ తరవాత భార్యతో బాటు తానుకూడా పెట్టే బేడా సర్దుకుని ప్రయాణమైనాడు.

అల్లుడుకూడా వస్తున్నట్టు ఆఖరుక్షుణందాకా సీతాపతిగారికి గాని మిగిలినవాళ్ళకుగాని తెలీదు. నరుసుమాత్రం, "బ్రేవో! అదీ స్పిరిట్!" అని అభినందించాడు. తరవాత అతను తన చెల్లెలికి మేరీ అనీ, సత్యానికి మేకపిల్ల అనీ పేరు పెట్టాడు. వాళ్ళకుటుంబంలో అతనే హాస్యగాడు.

సత్యం తన చిన్ననాటి అలవాట్లను తప్ప లేదు. అతను జేబులో ఒక్కకానీ వేసుకోకుండా భార్యవెంట బయలుదేరాడు. రైలుస్టేషన్‌లో దిగుతూనే సీతారత్నం చాక్లెట్ అడిగింది.

"చూశావా? నా పర్సు మరిచొచ్చాను!" అన్నాడు సత్యం, ఆ సంగతి అప్పుడే తెలుసుకున్న వాడల్లే. ఆమె నమ్మిందని సత్యం అనుకున్నాడు. ఈ జబ్బు సీతప్పకూ వున్నది. పిల్లికళ్లుమూసుకు పాలు తాగినట్టు ఆ తండ్రీ కొడుకులు కళ్లుమూసుకుని అబద్ధా లాడేస్తారు.

సత్యం రైలెక్కి వెళ్ళిన మర్నాడు సాయంకాలం ఏడింటికి సైకిల్ మీద ఎవరో వచ్చి ఒక కవరిచ్చి వెళ్ళారు. దానిపైన సత్యం పేరున్నది. అది సత్యం పనిచేసే ఆఫీసువాళ్లు పంపిన కవరు. ఏమైనా అర్జంటు విషయమేమోనని సీతప్పగారు కవరు చించి చూశాడు. లోపల నూటపాతిక రూపాయలకు చెక్కున్నది. అది చూడగానే ఆయనకు ప్రపంచంలో ఉన్న అన్ని పరిశ్రమలమీదా, వాటిని నడిపే వారిమీదా, కృతజ్ఞతాభావం పొంగివచ్చింది. కాని చెక్కుకు పిన్ చేసిన ఉత్తరంలో "యువర్ సర్వీసెస్ ఆర్ డిస్పెన్స్డ్ విత్" అని చదవగానే సీతప్ప గుండె జారిపోయింది. దడ ఆరంభమయింది.

"ఏమేవ్, నువ్వేమీ కంగారుపడకు! మరేం ఫరవాలేదు! నేచెబుతాగా?" అంటూ భార్యదగ్గిరికి వెళ్ళాడు.

"ఏమిటండీ? ఏంజరిగిందండీ?" అన్నది రావమ్మ, భర్త చాలా పెద్ద గాభరాలో ఉండటం గమనించి.

"ఏం జరిగిందీ, ఎందుకు జరిగిందీ అప్పుడే చెప్పటానికి వీల్లేదు. రేపు నేను వెళ్ళి విచారిస్తాగా! అందులో ఆ మేనేజరుకు మన అబ్బిని చూస్తే చాలా గొప్ప అభిప్రాయం ఉంది కూడానూ! ఇంకెవరో చేసి ఉంటారు. ఉద్యోగంలో కాస్త మెరుగు తేల్తూంటే సరి, అందరూ కళ్ళలో నిప్పులు పోసుకుంటారు. ఒకచోట నేవిటి? ఇది సర్వత్రా ఉన్నదే!"

"అసలేం జరిగింది?"

"చెబుతూంటినిగాదుటే? అబ్బిని ఉద్యోగంనుంచి తీసేశారు!"

"అబ్బినే? అయ్యో, అయ్యో! శుభవాని పెళ్ళి కావట వేవిటి? పారాణి చెరక్క ముందే ఉద్యోగం పోవటవేవిటి? ఏవిటండీ ఇదంతానూ?"

రావమ్మ ఏడుపు లంకించుకుంది. సీతప్పకు తెలిసిన మామూలు మంత్రాలు ఏవీ పారలేదు. "ఏం భయంలేదు! నే చూస్తాగా! నే చెబుతాగా!" అని చాలాసార్లు అనిచూశాడు. కాని ప్రయోజనం లేకపోయింది.

మర్నాడు విచారించగా సత్యం తన శలవు పూర్తికాగానే ఆఫీసుకు రాకుండా, ఊళ్ళోఉండే శలవును ఉత్తరం ద్వారా పొడిగించి నందుకు అతన్ని తీసేసినట్టు తెలిసింది. సీతప్ప తన కొడుకు చెక్కుని బాంకులో అతని ఎకౌంటులో పడేసి కొడుక్కు ఉత్తరం రాశాడు.

"ఉద్యోగం పోయిందని విచారించకు. ఉద్యోగాలు కొల్లలు! మూడువారాల గడువు పోయిందిగనక హాయిగా నీ యిష్టం వచ్చి నంత కాలం అక్కడే ఉండి, నీ భార్యతో సహా చక్కారా," అని కొడుక్కి సీతప్ప ఉత్తరంద్వారా సలహా ఇచ్చాడు.

తన మొగుడికి ఉద్యోగం పోయిందని నిజంగా సంతోషించిన మనిషి సీతారత్నం. ఆమెకు తన అత్తవారిల్లు నచ్చలేదు, అత్తగారూ మామగారూ నచ్చలేదు. వాళ్లు మాట్లాడితే ఆపరు, పైగా ఏం మాట్లాడుతున్నారో చచ్చినా అర్థంకాదు. రాటంకదురు నుంచి దారం వచ్చినట్టుగా మాటలు ఎడతెరిపి లేకుండా వస్తుంటాయి.

"పీడా పోయింది! మీరు ఇక్కడే ఉండి పొండి-హాయిగా!" అన్నదామె.

సత్యం అనుమానంగా తల ఊగించాడు.

సత్యం ఉద్యోగం పోవటం గురించి నరుసుకూడా నిర్లక్ష్యం ప్రకటించాడు.

"అసలు మగజన్మ ఎత్తినవాడు ఉద్యోగం చెయ్యటమేమిటి? స్వతంత్రంగా బతకాలి! నేను డిటెక్టివ్‌లు రాసి పబ్లిష్ చెయ్యబోతున్నాను. పుస్తకం పన్నెండువేలు అమ్ముతుంది. అందులో మనకు పదిహేను వందలు లాభం. ఎట్లాగూ నాకు అసిస్టెన్స్ ఉండాలి. ఇద్దరంకలిసి చేద్దాం. లాభం చెరిసహం. సరా?" అన్నాడు నరుసు.

దీనిక్కూడా సత్యం అనుమానంగా తల ఊపాడు. నరుసు అంచనాల్లో ఏదో లోపం ఉందని సత్యానికి తోచింది. డబ్బు సంపాయించటం అంత సులువైతే అందరూ ఎందుకు చెయ్యరూ ఈ పని?

"చూస్తూ ఉండు! నీ సంపాదన కనీసం నాలుగు రెట్లవుతుంది," అన్నాడు నరుసు.

"పుస్తకాలు ఎవరు రాస్తారూ?" అన్నాడు సత్యం.

"ఎవరేమిటి? నేను రాస్తాను. నువు రాస్తావు. సీతకూడా రాస్తుంది!"

మిగిలినవాళ్ళమాట ఏమయినా, నరుసు ఒకటి రాస్తూ ఉండిన మాట నిజం. ఈ డిటెక్టివు పుస్తకాలు ఎట్లా రాస్తున్నారో అతను వివరంగా విచారించాడు. కాస్త తెలివైనవాళ్లు రెండు మూడు పుస్తకాలు చదివి అందులోనుంచి ఒక కథ లాగుతున్నారు; చాతగానివాళ్ళు మక్కికి మక్కి ఇంగ్లీషునుంచి తర్జుమా చేసేస్తున్నారు. హత్యలు చెయ్యటానికి తుపాకులు ఉపయోగించటం అంత నమ్మకంగా ఉండనప్పుడు కత్తులు ఉపయోగిస్తున్నారు, లేకపోతే గొంతులు పిసికి చంపుతున్నారు. తప్పనిసరి అయితే మటుకు రివాల్వర్లు వాడేస్తున్నారు. అసలు కీలకమేమిటంటే, లోపల ఉండే సరుకు ముఖ్యంకాదు, అట్టమీది బొమ్మ ఆకర్షవంతంగా ఉండాలి. ఆ బొమ్మను చూడగానే ఏ ఏజెంటైనా, "ఇన్నివేలు అమ్ముతుంది," అని సులువుగా చెప్పెయ్యగలడు అని నరుసు అన్నాడు.

ఈ పనిమీద నరుసు తెగతిరుగుతున్నాడు. పుస్తకం పూర్తి అయింది. దాన్ని అచ్చువెయ్యాలంటే చాలా శ్రమపడాలి. ప్రింటింగూ, పేపరూ బోలెడంత అవుతుంది. టైటిల్‌బొమ్మ మద్రాసులోనే వేయించి అక్కడే బ్లాక్స్ చేయించి అచ్చు వేయించాలి, దానికంతా చాలా అవుతుంది. పైగా తిప్పట. ఇదంతా ఆలోచించి నరుసు తన మొదటి డిటెక్టివు నవలను స్థానిక ఏజెంటుకు నూరు రూపాయలకు అమ్మాడు. శ్రమంతా వాడే పడ్డాడు.

పది పదిహేను రోజుల్లో పుస్తకం వచ్చేసింది, అసహ్యంగా, నాలుగువేల కాపీలుట, అన్నీ ఎగిరిపోయాయి. ఏజెంటుకు నాలుగైదు వందలు మిగలినట్టు నరుసు చెప్పాడు. ఏజెంటు వచ్చాడు. "పంతులు గారూ, పుస్తకంమీద నష్టపడ్డాను. తప్పు నాదేననుకోండి. బాగాఅచ్చు వేస్తామంటే నమ్మి వెధవ ప్రెస్సులో ఇచ్చాను. పుస్తకం బాగుందని అందరూ అంటున్నారు. ఇంకొక్క పుస్తకం ఇప్పిద్దురూ! నష్టం పూడ్చుకుంటాను," అన్నాడు నరుసుతో.

"నేను నిన్ను నమ్మాను. బొమ్మ బాగుండాలని నెత్తీ నోరూ బాదుకు చెప్పాను. అదేనా వేసే బొమ్మ? అప్పీలు లేందే?" అన్నాడు నరుసు.

"మనవి చేశాగా? మంచి ఆర్టిస్టుకు తీరిక లేకపోయింది. రోజుకు పది రూపాయలు హోటలుకిస్తూ నేను పట్నంలో ఎంత కాలమని కూచోను మీరే చెప్పండి? అందుకని ఖాళీగా ఉన్నవాడిచేత బొమ్మ వేయించాను. బ్లాక్ మేకింగుకూ అదే పేచీ వచ్చింది. ఎవరి నడిగినా వారమూ, రెండు వారాలూ కావాలనే వాళ్ళే. మర్నాటి కల్లా యిల్లో ఇస్తానంటే ప్రైవేటు బ్లాక్‌మేకర్ కిచ్చాను. వాడు తగలేశాడు. ఇదంతా ఎందుకులెండి? నావల్ల తొందరైపోయింది. ఈసారి తాపీగా చేయిస్తా. అసలు ప్రింటింగంతా మద్రాసులోనే

చేయిస్తా! మీరు తలుచుకుంటే ఎంత సేపు, ఇంకొక్కటి రాసిపెట్టండి. నాకు లాభాలుకూడా వద్దు. పోయిన డబ్బు వస్తే చాలు," అన్నాడు ఏజెంటు.

"రెండోది సిద్ధంగా ఉంది. రెండు వందలిస్తే ఈ క్షణం ఇచ్చేస్తాను," అన్నాడు నరుసు.

"నష్టపడి ఉన్నాను."

"కనీసం నాలుగువందలు లాభం తిన్నావు. ఒక్క కాపీ మిగలకుండా పుస్తకాలు ఎగిరి పోయాయి. నాదగ్గిర చెప్పకు."

"ఎంతొట్టు పడితే అంతొట్టు. వేసిందే మూడు వేలు. అందులో ఆరొందలు దిగబడ్డాయి. కావలిస్తే ఇంటికొచ్చి చూడండి, కట్టచూపి స్తాను!" అన్నాడు ఏజెంటు.

"ఇవన్నీ నాదగ్గిర చెప్పకు మరి. రెండు వందలు! ఇష్టమైతే సొమ్మిచ్చి పుస్తకం పట్టుకు పో! 'చిత్రకారుడి హత్య' ఇంకా మంచి మిస్టరీ! నేనే వేసుకుందా మనుకున్నాను. నువ్వొచ్చి అడిగావని సరే నన్నా నన్నమాట!"

"వెనకటి లెక్కనే పుచ్చుకోండి ఈసారికి!"

"దానికీ దీనికీ పోలికే లేదు. పది వేలు వేసుకో, కాపీలు మిగిలితే నేను డబ్బిచ్చి కొంటాను, సరా?"

ఏజెంటు బుర్ర గోక్కున్నాడు. ఇంటికిపోయి రెండు వందలు తెచ్చి నరుసుకిచ్చి 'చిత్రకారుడి హత్య' పట్టుకు పోయాడు.

చూస్తుండగానే నరుసు నెల లోపల మూడు వందలు చేసుకున్నాడు. అందులో న్యాయంగా తనకు సగంవంతు రావాలని సత్యానికి తోచింది. భార్యతో అన్నాడు.

"మీదంతా విడ్డూరమండీ! సొంతాన చేసుకుంటే వెయ్యి రూపాయలు రావలసిన దానికి వంద తీసుకుని ఇచ్చేశాడు. నరుసన్న

చాలా నష్టపడ్డాడు నన్నడిగితే. మీరు ఏమీ చెయ్యకుండానే వాటా అడిగితే ఎలాగా ?" అన్నది సీతారత్నం.

"ఇలా అమ్మేస్తూనే ఉంటాడు. నేనేమో ఉద్యోగం పోయి, చేతిలో దమ్మిడీ లేకుండా ఇక్కడ ఇరుక్కుపోయాను! ఏవిటి దారి ?" అన్నాడు సత్యం. పాపం, అతను చెప్పిందాన్లో కూడా కొంత సబబు లేకపోలేదు. అతని భార్య అర్థం చేసుకోలేక పోయిందంతే.

"అవును, చేతిలో దమ్మిడీ లేకుండా మీకేవిటీ అగచాట్లు ? మీ బాంకులో ఎకౌంటుందిగా ? ఇక్కడికి మార్పించుకోండీ !" అన్న దామె.

సత్యం గుండె గుభేలు మన్నది. తండ్రికి తెలిస్తే ఏమంటాడో ? చెప్పకుండా చేస్తే తరవాతైనా తెలుస్తుంది. తండ్రికి తెలియకుండానే సత్యం తన ఎకౌంటు ట్రాన్స్ఫర్ చేయించేశాడు. ఆ డబ్బు తన చేతికి అందిందనగానే అతనికి ఎక్కడలేని ఉత్సాహమూ వచ్చింది.

ఒకనాడు సత్యం నరుసుతో తన నిరుద్యోగం గురించి ప్రస్తావించాడు.

"నాకు తెలుసు. నీకన్నకూడా నేను బాధ పడుతున్నాను. ఆ ఏజెంటు చూశావు గదా, రెండో పుస్తకం కూడా మొదటిదానిలాగే తగలేసేశాడు. తగలెయ్యటమంటే తెలీక తగలెయ్యటం కాదు, కావాలనే చచ్చు ప్రెస్సునూ, ఆర్టిస్టునూ, బ్లాక్ మేకర్నూ పట్టాడు. అందులోనే వాడు బోలెడంత ఆదా చేస్తున్నాడు! అంత చచ్చుగా వేసినా మన పేరుమీద అయిదు వేల కాపీలూ ఎగిరి చక్కాపోయాయి. నే చూస్తూండగా వాడు రెండు పుస్తకాలమీదా వెయ్యి భోంచేసేశాడు. నాకేం దక్కిందీ ?" అన్నాడు నరుసు.

"తెలిసి వాడి కెందు కిచ్చావూ ?" అని సత్యం అడిగాడు.

" పారిపోయింది ! ఆయనే ఉంటే మంగలాణ్ణి తేవడానికి వాళ్ల కాళ్లూ వీళ్ల కాళ్లూ పట్టుకోవాలా ? మనకు పెట్టుబడి లేదే ! కనీసం కాగితాని కుంటే, ప్రెస్సు కెలాగో అప్పు పెట్టి అమ్మకా లయాక తీర్చుకోవచ్చు."

" కాగితానిక్కావలసిన డబ్బు కూడా లేదంటావా ఏమిటి ? నీదంతా చోద్యం."

" లేదన్నదానికి అర్థమేమిటి ? మీ పెళ్ళికి నాన్నారికి అంతులేని ఖర్చయింది. అప్పుకూడా చేశారు. ఆ తరవాత వ్యాజ్యంకాస్తా పోయింది. ఆయ్యన దగ్గిర డబ్బుమాట ఎత్తటానికే భయంగా ఉంది."

సత్యం కొంత ఆలోచించి, " కాగితాని కెంతవుతుందీ ?" అన్నాడు.

" ఎంతో కాకేం ? ఆరుఫారాలు—పన్నెండు వేలు—పోనీ, పదివేలే వేసుకో ! అక్కడికే తొమ్మిదొందల యింది ! ఇంకా ఆర్టు పేపరూ, ఆర్టిస్టూ, బ్లాకులూ...ఎంత లేదన్నా పదిహే నొందలు. నాదగ్గిర మూడొందలున్నా యనుకో, ఏమూల ?"

" నా దగ్గిర గట్టిగా నాలుగొందలు లేవు."

నరుసు ఆలోచించాడు. " మీ భద్రాచలం బావగా ర్నడిగితే ఎలా ఉంటుందంటావు ?"

" ఏమో ! మా అక్కతో మాట్లాడితేగాని తెలీదు."

" ఆయన్ని అడిగే పక్షంలో అయిదొందలూ, వెయ్యీ అడ గటమేమిటి ? ఏకంగా ప్రెస్సు పెట్టమన్నా పెట్టగలవాడుగదా ?" అన్నాడు నరుసు.

" ఉట్టి కెక్కలేనమ్మ స్వర్గాని కెగిరిందట."

" అయితే ముందు ఓ వెయ్యి రూపాయలకు గాలాం వెయ్యి !"

ఇంగితజ్ఞానం ఉన్నవాడయితే సత్యం తన అక్కను ఈ విషయం సలహా అడిగి ఉండడు. ఇంగితజ్ఞానం ఉంటే ఆవిడ తన భర్తతో మాట్లాడమని సలహా ఇచ్చి ఉండదు. సత్యం భద్రాచలాన్ని ఓ వెయ్యి చేబదు లడిగాడు. భద్రాచలం ఇచ్చాడు!

నరుసు మూడో "డిటెక్టివ్" రాశాడు. ఇది సొంతాన అచ్చు కాబోతున్నదని తెలిసి సీతారత్నం చాలా సంతోషించి, "హమ్మయ్య! మూడోది ముడిబడింది ఎలాగైతేనేం! ఇప్పుడు మీకూకూడా భాగం ఉంటుంది చచ్చినట్లు! ఇప్పుడు మీరు లాభంలో వొంతడిగినా అది సబువుగా ఉంటుంది!" అన్నది.

"గెటప్ బాగుండాలి. ఖర్చయితే అయింది. మంచి ప్రెస్సులోనే ఇద్దాం," అన్నాడు నరుసు.

"బైటిల్ మద్రాసులోనే తయారుచేయించి, అచ్చేయించి పట్రావాలి. ఈ రాత్రి మెయిలుకే బయలుతేరి వెళతాను. ఆలస్యం దేనికీ, మళ్ళా వారం పదిరోజుల్లో వచ్చేస్తాను."

సత్యానికి అమ్మా, నాన్నా జ్ఞాపకం వచ్చారు. ఏడుపు వచ్చినంతయింది.

"నీబదులు నేనే వెళ్ళగూడదూ?" అన్నాడు సత్యం.

"వారం పదిరోజులు నన్ను విడిచి వెళ్ళిపోదామనే? చచ్చినా వీల్లేదు," అన్నది సీతారత్నం.

"చూశావా? నీ భార్యారత్నం వెళ్ళనివ్వదు. వెళ్ళనిచ్చినా నీవల్ల పనికాదు. నేనుకూడా ఉండితీరాలి. నా వెంట నువు వస్తే, నీ వెంట ఆవిడ వస్తుంది. తన వెంటన్ నిర్, లచ్చివెంట నవరోధ అవుతుంది! అందుకని నే నొక్కణ్ణే పోతాను. అన్నట్టు, బేరం కుదిరితే పేపరుకూడా అక్కడే కొనొచ్చు," అన్నాడు నరుసు.

చచ్చినవాళ్ళకి అశ్రువులు, బతికున్నవాళ్ళకోసం నిట్టూర్పులు; సత్యం తన తలిదండ్రులకోసం ఒక్క నిట్టూర్పు వదిలాడు. అసలే బెంగమనిషి, ఎందుకో అతనికి వాళ్ళని మళ్ళా చూడననిపించింది.

"మద్రాసులో దిగగానే మా ఇంటికే వెళ్ళు, నేను కులాసా యేనని చెప్పు మా అమ్మతో, నాన్నతో! ఉట్టినే హోటలుకు డబ్బు పోయక!" అన్నాడు సత్యం, నరుసు బయలుదేరేప్పుడు.

నరుసు సరేనన్నాడు. తన కిప్పుడు మద్రాసులో కొత్త బంధువు లున్నారనే విషయం జ్ఞాపకం వచ్చి షాక్ తగిలినట్టయింది. కాని అతనికి సీతప్పగారింటికి వెళ్ళే ఉద్దేశం ఏమాత్రమూ లేదు. దివ్యమైన హోటళ్ళుంటూండగా వారింటికీ వీరింటికీ వెళ్ళటం దేనికి?

నరుసుకు పట్నం అంతబాగా తెలీదు. అదివరకు రెండుసార్లే వెళ్ళాడు. ఒకసారి స్కూలు విద్యార్థులవెంట ఎక్స్‌కర్షన్‌లో వెళ్ళాడు. అప్పుడు సినిమా స్టూడియోలూ, షూటింగూ చూశాడు. ఇంటికి వచ్చాడు. ఒక వర్ధమాన తారకు ఉత్తరం రాశాడుకూడా—తనకు రెండు లక్షల ఆస్తి ఉందనీ, పదిహేడేళ్ళ వయస్సనీ, ఒప్పుకుంటే పెళ్ళి చేసుకుంటాననీ రాశాడు. జవాబుమటుకు రాలేదు.

రెండోసారి వెళ్ళింది తన తండ్రివెంట—సీతారత్నం పెళ్ళికి ముందు.

ఇది అతని మూడో ప్రయాణం సెంట్రలులో దిగుతూనే నేరుగా టాక్సీమీద న్యూవుడ్‌లాండ్స్‌కు వెళ్ళాడు. గది తీసుకున్నాడు. కార్యక్రమం ఎట్లా ప్రారంభించాలో తెలియలేదు. వాళ్ళ ఊళ్ళో ఉండి ఆలోచిస్తే మద్రాసులో డిటెక్టివ్ పుస్తకాలు వేసేవాళ్ళూ, వాటికి బొమ్మలు వేసేవాళ్ళూ తప్ప ఇంకెవరూ లేరన్నంత సులువని పించింది పని. కాని తీరా వస్తే ఎవరేమూల ఉన్నారో కనుక్కోవ టానికే చాలా రోజులు పట్టేట్టు కనిపించింది.

నరుసు షేవ్‌చేసి, స్నానంచేసి, కాఫీ పూర్తిచేసి బట్టలు మార్చి గదిలోనుంచి కారిడార్‌లోకి వచ్చి ఆలోచిస్తూ నిలబడ్డాడు. అతని కొక ఉపాయం తోచింది. ఆఖరుకు ఏ బుక్‌స్టాల్‌లో అయినా నాలు గైదు "డిటెక్టివ్"లు కొని, అవి అచ్చేసినవా రందరిదగ్గిరికీ పోదా మనుకున్నాడు. అతను ఇలా అనుకుంటూండగా కారిడార్ వెంబడి ఒక యువకుడూ, యువతీ చేతులు పట్టుకుని సినిమాలోలాగ నడుచు కుంటూ వచ్చారు. యువకుడి చంకలో ఏదో పాక్ చేసిన అట్టలాంటి దున్నది. ఆ పిల్ల మొహం చాలాసార్లు చూసిన మొహమే! ఎవరు? ఎక్కడ చూశాడు?

"హల్లో!...సీతారత్నం బ్రదరుకాదూ?" అన్నదాపిల్ల, ఆగి.

"ఓ, మీరా? మీ పేరు మరిచిపోయాను!" అన్నాడు నరుసు విషాదంగా.

"నా పేరు లలిత. ఈయన నా భర్త శేషు. అన్నట్టు మీకిప్పు డీయన చాలా దగ్గిరబంధువు. మీ బావమరది సత్యంగారు ఈయనకు కజిన్!"

"అలా చెప్పండి!" అన్నాడు నరుసు. "నా పేరు నరుసు. లోపలికి రండి. కాస్త కాఫీ తాగి వెళుదురుగాని!"

"ఏడీ? మా సత్యం రాలేదా?" అన్నాడు శేషు.

"రమ్మంటే రానన్నాడు!" అని నరుసు బొంకేశాడు.

"ఇక్కడ పన్నెండో నంబరు గదిలో ఇది ఇచ్చేసి వస్తాం!" అన్నాడు శేషు.

"ఏమిటది?" అని నరుసు అడిగాడు.

"ఏదో పెయింటింగు."

"ఏదీ, ఏదీ? ఓ మారు చూడనివ్వండి!" అని నరుసు ఆదుర్దాగా అడిగాడు.

"అంత గొప్పగా ఏంలేదులెండి! ఒక్కొక్కరి అభిరుచి! ఫినిష్ చెయ్యకముందే డబ్బిచ్చేశారు. రాత్రి మేలుకుని కూచుని ఫినిష్ చేశాను!" అంటూ పైన కప్పిన కాగితం తీసి శేషు బొమ్మను నరుసుకు చూపించాడు.

"బ్యూటిఫుల్!" అన్నాడు నరుసు. అది నీలాటిరేవునుంచి బిందెతో నీళ్లు భుజాన పెట్టుకుని తీసుకొచ్చే స్త్రీ బొమ్మ. స్త్రీలో ఆకర్షణ ఉంది. రంగులు నదరుగా నరుసుకు నచ్చినట్టున్నాయి.

"ఈ బొమ్మకు ఏం తీసుకున్నారు?" అని అతను శేషు నడిగాడు.

"వందిచ్చారు," అన్నాడు శేషు.

"సరే మీరు పని ముగించుకు రండి. నేనీ గదిలోనే ఉన్నాను. మీకు నేనుకూడా కాస్త పని ఇవ్వగలనేమో!"

లలితా, శేషూ వెళ్ళి ఒక పావుగంటలో తిరిగి వచ్చారు. వాళ్ళను కూచోమన్నాడు నరుసు.

"నేను మళ్ళీ పదిన్నరకు ఆఫీసులో ఉండాలి. ఆట్టే కూచునే వ్యవధి లేదు. ఇంకో టైము చెపితే నే వస్తాను. తాపీగా మాట్లాడుకుందాం. ఇల్లు చేరడానికే అరగంట పడుతుంది—పాపిష్టి బస్సులు," అన్నాడు శేషు.

"మిమ్మల్ని అయిదు నిమిషాల్లో చేరుస్తాను. మిగిలిన టైము నా కిచ్చేద్దురుగాని!" అంటూ నరుసు వాళ్ళ వెంట బయలుదేరి గేటుదగ్గిర టాక్సీ మాట్లాడాడు. ముగ్గురూ ఎక్కి కూచున్నారు. శేషు టాక్సీవాడికి దారిచెప్పాడు.

దారిలో నరుసు తను వచ్చిన పని చెబుతూ, పుస్తకం వెయ్యటానికి అయే ఖర్చంతా సత్యం భరిస్తున్నాడనీ, అందుకని టైటిలు బొమ్మ మరింత శ్రద్ధగా వెయ్యాలనీ శేషును కోరాడు.

"డిటెక్టివు పుస్తకాలమీది బొమ్మల్లాటివి నేను వెయ్యలేను, నాకు చాతకాదు," అన్నాడు శేషు.

"దాన్లో పెద్ద బ్రహ్మావిద్య ఏమిటుందండీ? ఒక మంచి అమ్మాయి మొహం వేసి, ఒక్క శవం వెయ్యటమేగా?" అన్నాడు నరుసు.

"నాకు చాతకాదు!" అన్నాడు శేషు మొండిగా.

తన ఖర్చుతో టాక్సీ ఎక్కి శేషు అలా మాట్లాడటం నరుసుకు భావ్యంగా తోచలేదు, అందులో ఆశ్చర్యం లేదు. నరుసు పెట్టుబడి దారులాగా ఆలోచించాడు. టాక్సీ కిచ్చే మూడు పావులాలూ పెట్టు బడి కాదని ఎవరన్నారూ? అయితే ఆర్టిస్టుకూ, కూలి చేసుకునేవాడికీ తేడా ఉంది. ఆర్టిస్టుచేత వాడి అనుమతి లేకుండా పని చేయించలేం!

నరుసు తీవ్రంగా ఆలోచించాడు. ఈ శేషు దగ్గిర ఇంకేవైనా బొమ్మ లుండవచ్చు. ఒకటి కొనేస్తే సరి!

టాక్సీ మూర్తిగారింటి ముందు ఆగింది. టాక్సీని ఉండమని నరుసు కూడా లోనికి వెళ్ళాడు.

"మీరు వేసిన బొమ్మలుంటే చూడవచ్చా? నాకు ఆర్టంటే చెడ్డ సరదా!" అన్నా డతను.

శేషు తన ఆల్బం తెచ్చి ముందు పెట్టాడు. నగ్నచిత్రం చూడ గానే నరుసుకు ప్రాణం లేచి వచ్చింది. అదే కవరుమీద ఉంటే ఇరవై వేలు అమ్ముతుంది! ఏమీ సందేహం లేదు. ఒక్క శవం తరవాయి! శవం ఎవరిచేత వేయించినా వేయించవచ్చు. ఈ శేషు కట్టైనా, కంపనా కాలేలా కనపడదు.

"ఇది నాకు అమ్మెయ్యండి," అన్నాడు నరుసు.

"తీసుకోండి," అన్నాడు శేషు. అతని గొంతులో ఉత్సాహం ఏమీ కనిపించ లేదు.

"ఏ వియ్యమన్నారు ?"

"మీ యిష్టవొచ్చినం తివ్వండి. ఈ బొమ్మలకు మార్కెటు ధర లేవిటి? మీకు బొమ్మలు ఇష్ట వన్నారు గదా, దాని విలవ తెలీకుండా ఉంటుందా ?"

"కొండంత దేవుడికి కొండంత పత్రి ఇవ్వగలంవా? ఏదో చెప్పండి."

"ఇంకోరిదగ్గిర వందకి తక్కువ తీసుకోను. మీ యిష్ట వొచ్చి నంతివ్వండి."

"య్యాభై ఇద్దునా ?" అంటూ నరుసు జేబులో చెయ్యి పెట్ట బోయి మళ్ళా వెనక్కు తీశాడు.

"ఇవ్వండి !" అన్నాడు శేషు చెయ్యి చాస్తూ.

"డబ్బు కొంచెం తక్కువగా ఉన్నట్టుంది. ఇంటికెళ్ళి పంపి స్తాను," అన్నాడు నరుసు. శేషు సరే నన్నాడు. బొమ్మ తీసుకుని నరుసు టాక్సీలో వచ్చి పడ్డాడు. మధ్య దారిలో ఒక సిగిరెట్టు దుకాణంలో "డిటెక్టివు"లు పెట్టి ఉన్నాయి. నరుసు దిగి రెండు మూడు కొన్నాడు. పబ్లిషర్ల ఎడ్రసులుచూసి, టాక్సీని ఒక ఎడ్రసుకు నడిపించాడు. అదృష్టవశాత్తూ ఆర్టిస్టుకూడా అక్కడే దొరికాడు. అతని పని అయేదాకా ఉండి, అతన్ని టాక్సీలో ఎక్కించుకుని వాళ్ళింటికి వెళ్ళాడు.

"ఇదిగో ఈ బొమ్మ చూడండి. దీన్ని డిటెక్టివు కవరుకు ఉపయోగ పడేట్టు చేయగలరా ?" అన్నాడు నరుసు.

"ఓ, నిరభ్యంతరంగా! మీ కథ చెప్పండి," అన్నాడు ఆర్టిస్టు.

"కథ దేవిటి లెండి? మీరు బొమ్మవేస్తే దాన్ని బట్టి కథలో మార్పులు చేస్తాను."

ఆర్టిస్టు తల ఒక పక్కకి ఒరగేసి, "మంచి ఆర్టిస్టే, కాని కమర్షియల్ వాల్యూస్ తెలిసిన వాడు కాదు. శేషు—తెలిసిన పేరు కాదు. బొమ్మకి హైలైట్స్ పెట్టాలి. బాక్‌గ్రౌండ్ పూర్తిగా మార్చేసి, లైట్ చెయ్యాలి. బొమ్మ చూస్తే ఆర్టిస్ట్స మోడల్ లాగుంది. ఆవిడ మీదుగా ఒక నల్లటిచెయ్యీ, అందులో నీలంరంగు బాకూ వెయ్యనా ? చేతికీ, బాకుకూ, మోడల్‌కూ నీడ వేస్తాను. నీడను మాత్రం బాకు మెడలో దిగబడినట్టూ, మెడవాలి పోయినట్టూ వేసేస్తాం! ఏవంటారూ ?" అన్నాడు.

"వండర్‌ఫుల్ ! ఎప్పటి కిస్తారు ?" అన్నాడు నరుసు.

"మీరలా కూచోండి. క్షణంలో అయిపోతుంది," అన్నాడు ఆర్టిస్టు.

అతను శేషు బొమ్మలో నగ్నస్త్రీని కటౌట్ చేసి డ్రాయింగు పేపరుమీద అంటి చాడు. దానిమీద బరువు పెట్టి ఇంకేదో బొమ్మ, సగం తయారైనది తీసి దాన్ని పూర్తి చెయ్యసాగాడు.

పది నిమిషాలాగి నరుసు, "ఏమండీ, చాలా ఆలస్య మవుతుందా ?" అన్నాడు.

"లేదు. ఒక్క నిమిషం ! అది బాగా కరుచుకోవాలి !"

ఇంకో పావుగంట గడిచాక ఆర్టిస్టు బొమ్మను పైకి తీసి, పుస్తకం సైజు అడిగి, బొమ్మ సైజు మార్కు చేసుకుని పని ప్రారంభించాడు. బయట టాక్సీ మీటరు నడుస్తూండటంవల్లా, ఆర్టిస్టుల పని గురించి ఏమీ తెలియని కారణంచేతా, నరుసుకు ఈ ఆర్టిస్టు గోరుతో అయేదానికి గొడ్డళ్లు ఉపయోగిస్తున్నా డనిపించింది, అతను కాస్త పనిని సాధ్యమైనంత ఆలస్యంగా చెయ్యటానికి యత్నిస్తున్నట్టు కనిపించాడు.

ఎలాగైతేనేం బొమ్మ అయిపోయింది. అక్కడికే చచ్చి చెడి చాయంగల విన్నపా లయింది.

"పేరేం పెడతారు? అది కూడా రాసేస్తాను," అన్నాడు ఆర్టిస్టు.

"నాకేం పాలుబోవటం లేదు. 'చీకిపోయిన శవం' అని పెడదామనుకున్నాను."

"నామాట విని 'మోడల్ హత్య' అని పెట్టండి. రెండర్థాలు వస్తాయి," అన్నాడు ఆర్టిస్టు.

రెండర్థా లేమిటో నరుసుకు స్ఫురించలేదు. "అలాగే రాయండి!" అన్నాడతను, ఈ పీడ ఎంత పెందరాళే విరగడైతే అంత మంచి దన్నట్టుగా.

బొమ్మ పూర్తి అయేటప్పటికి పదకొండున్నర అయింది!

"చాలా కష్టపడి వేశాను, సార్. క్లీన్ అండ్ పెరల్‌కి తప్ప ఇవ్వొద్దు. బ్లాక్ మేకర్ పాడుచేస్తే ప్రాణం ఉసూరు మంటుంది," అన్నాడు ఆర్టిస్టు, బొమ్మమీద తన సంతకం పెడుతూ.

శేషు ప్రాణం ఎంత ఉసూరు మంటుందో ఎవరూ ఆలోచించ లేదు. ఆర్టిస్టుతో బేరంచేసి పాతిక రూపాయలిచ్చాడు నరుసు.

ఆర్టిస్టు నవ్వుతూ, "మిమ్మల్ని కూచోబెట్టి మీ ఎదటే చేశాను గనక, ఇంత చిన్న మొత్తం ఇచ్చారు. ఇదే వారం రోజులు తీసుకుని మీరు చూడనప్పుడు చేస్తే యాభైకి తక్కువివ్వరు. ఇటువంటి లైటిల్ బొమ్మ మళ్ళీ దొరుకుతుందా, సార్?" అన్నాడు ఆర్టిస్టు.

"అవతల ఆ శేషుకు యాభై ఇచ్చాను మరి!" అంటూ నరుసు ఆర్టిస్టు దగ్గిర సెలవు తీసుకున్నాడు. "ఈ సారి నా దగ్గిరకే రండి. ఇంతకన్న మంచి బొమ్మ వేసిస్తాను. ఈ పుస్తకం ఇరవై వేలు అమ్మకపోతే అప్పు డడగండ," అన్నాడు ఆర్టిస్టు.

"క్లీన్ అండ్ పెరల్‌కు పో!" అన్నాడు నరుసు టాక్సీ ఎక్కుతూ.

తొమ్మిది

ఇల్లు బయలుదేరిన మూడు వారాలకు నరుసు తిరిగి వచ్చాడు. అతని పని మొదటి రోజు ఎంత చురుకుగా అయిందో తరవాత అంత నానుడులో పడింది. వారం రోజులదాకా బ్లాకులు రాలేదు. తరవాత ప్రెస్సువాళ్లు వెంటనే ప్రింటు చెయ్యలేదు. బొమ్మ ఎంతమంది చూస్తే అంతమందీ చాలా బాగుందన్నారు. నరుసుకు ఆశపుట్టు కొచ్చింది. పదివేల లైటిల్సు వేద్దామనుకున్నవాడు పన్నెండింటికి ఆర్డరిచ్చాడు. చాలా డబ్బు ఖర్చయిపోయింది. పన్నెండువేల లైటిల్‌లూ కట్టలు కట్టించుకుని రైల్వే పార్శిల్ చేయించి తాను బయలుదేరి వచ్చాడు.

బొమ్మను చూడగానే సత్యమూ, సీతారత్నమూ "ఛీ, ఛీ!" అన్నారు. ఆ తరవాత సత్యం, "ఇటువంటి బొమ్మ అదివర కెక్కడో చూశాను!" అన్నాడు.

"మీ బంధువుటగా? శేషు దగ్గిర కొన్నాను," అన్నాడు నరుసు.

శేషు పేరు వినగానే సత్యానికి ప్రాణం లేచివచ్చినట్టయింది. "మా యింటికి వెళ్ళావా? మా అమ్మా, నాన్నా ఏమన్నారు?" అని అడిగాడు.

"నాకు క్షణం తీరితేనా? అస్తమానం బ్లాక్ మేకర్సు చుట్టూ తిరిగి, ప్రెస్‌చుట్టూ తిరిగి సరిపోయింది!" అన్నాడు నరుసు, చాలా హైరాన పడ్డవాడి మొహం పెట్టి.

“అంతా బాగానే ఉందిగాని ఈ దిక్కుమాలిన బూతుబొమ్మే మిటి? మగవాళ్లుకూడా సిగ్గు పడేట్టూ!” అన్నది సీతారత్నం. సత్యం చిన్నబుచ్చుకోవటం ఎవరూ గమనించలేదు. ఎంత పని ఉంటే మటుకు నరుసు తన తండ్రినీ, తల్లినీ చూడకుండా ఎట్లా వచ్చాడో అతనికి అర్థంకాలేదు.

“అందరు మగాళ్ళూ మీ ఆయనలా ఉంటారనుకున్నావా? పన్నెండువేల కాపీలూ ధూపానికి చాలవు, చూసుకో!” అన్నాడు నరుసు.

“పన్నెండువేలా?” అన్నాడు సత్యం, ఉలిక్కిపడి.

“డబ్బు చాలదని ఊరుకున్నాను, ఇరవై వేలు వెయ్యమని అందరూ సలహా ఇచ్చారు!” అన్నాడు నరుసు. నీ దేహం కాకపోతే కాశీదాకా దేకమన్నట్టుగా తన డబ్బును నరుసు అలాములూ పలాములూ చేస్తున్నాడని సత్యానికి తోచింది. కాని చేసేదేమీ లేదు. తల రోట్లో దూర్చి రోకటిపోటుకు వెరిచి ఏంలాభం? డబ్బు తనపూచీ మీద తెచ్చినా దీక్షాకంకణం నరుసుదే. అతను సీరియస్‌గా కూచుని, రాసిన నవలను అట్టపై బొమ్మకు సరిపడేలాగ తిరగరాయ సాగాడు.

ఏరోజు రాసినదారోజు కంపోజింగుకు వెళ్ళింది. గేలీ ప్రూఫులూ, తరవాత పేజీ ప్రూఫులూ, ఆ తరవాత మెషీను ప్రూఫులూ వచ్చి పడ్డాయి. సత్యానికి ఈ ప్రూఫులు దిద్దే పని పడింది.

పుస్తకం బైండింగులో ఉండగా ఏజెంటు వచ్చాడు.

“మీరేం శ్రమ పడతారు! మూడోవంతు కమీషన్ ఇచ్చెయ్యండి. మీకే శ్రమా లేకుండా అందరికీ నేనే పంపించి అమ్మిస్తాను,” అన్నాడు ఏజెంటు.

“పన్నెండు వేలు మొత్తంగా తీసుకుని డబ్బిచ్చెయ్యి, మూడో వంతు కమీష నిస్తాను,” అన్నాడు నరుసు.

"పన్నెండు వేలు నే నెక్కడ అమ్మేది? డిటెక్టివులకు గిరాకీ తగ్గుతున్నది. పబ్లిషర్లు చాలా జాస్తి అయినారు. అయిదు వేల కయితే నాదీ పూచీ! ఆపైన నాకు శక్తి చాలదు," అన్నాడు ఏజెంటు.

"మూడో వంతు కమీషనుకు నీకు అయిదువే లివ్వటమూ, నాలుగోవంతు కమీషనుకు మేం ఏడువేలు అమ్ముకోవటమూ ఒకటే!" అన్నాడు నరుసు.

"మంచిది బాబూ! మీరే అమ్ముకోండి!" అని ఏజెంటు వెళ్ళిపోయాడు.

నరుసు మద్రాసునుంచి కొందరు పెద్ద ఏజంట్ల జాబితా తెచ్చాడు. దాదాపు అరవై ఏజంట్లకు శాంపిల్ కాపీలు పోస్టు చేశారు—పుస్తకానికి అణా తగలేసి. మరో వారం రోజులలోపల మూడువేల అయిదువందల కాపీలకు ఆర్డర్లు వచ్చాయి.

ఏంచెయ్యాలో నరుసుకు పాలుపోలేదు. ఈ మూడువేల అయిదువందల కాపీలమీద వచ్చే డబ్బు ప్రెస్సుబాకీ తీర్చటానికి చాలదు. అయినా చేసేది లేదు. వచ్చిన డబ్బంతా ప్రెస్సులో కట్టి ఆరు వేల కాపీలు విడిపించుకుని తెచ్చాడు. అందులో సగానికి పైగా పార్సెల్సు కట్టి పంపేశారు. అందుకైన ఖర్చులు చేతినుంచి పెట్టుకో వలసి వచ్చింది!

నరుసు ఏజెంటుని చూడబోయాడు. ఏజెంటు కొమ్మెక్కి కూచున్నాడు. నూటికి నలభై కమీషనుమీద రెండువేలు తీసుకుంటా నన్నాడు.

"నువ్వు డబ్బివ్వక్కర్లేదు. ముందు ప్రెస్సు బాకీ ఇచ్చుకో. మిగిలినది తరువాత ఇచ్చుకుందువుగాని. 2300 కాపీలున్నాయి. మొత్తం తీసుకో!" అన్నాడు నరుసు.

"లాభం లేదు, బాబూ, మిగిలిపోతాయి. న్యాయంగా పది వేనువందలపైన తీసుకోగూడదు. ఇంకో ఎనిమిది వందలు మీద వేసుకుని అవి అమ్మలేకపోతే నాకు మిగి లేదేవిటి, బూడిద?" అన్నాడు ఏజంటు.

ఇంటిదగ్గిర మిగిలిపోయిన కాపీలు అతను తీసుకుపోయేటట్టు చెయ్యటానికి నరుసు తల ప్రాణం తోకకు వచ్చింది. కాపీలు మిగిలి పోతే నరుసు తిరిగి తీసుకునే షరతుమీద ఏజెంటు కాపీలు పట్టించుకు పోయాడు. ఆ కాపీలన్నీ అతనివద్దనుంచి త్వరలోనే వెళ్ళిపోయినట్టు తెలిసింది.

ప్రెస్సువాళ్ళకి బిల్లు ముట్టింది. మిగిలిన ఆరువేల కాపీలూ తీసుకు పొమ్మని నరుసుకు ప్రెస్సువాళ్ళు కబురు చేశారు. ఆమర్నాడు ఏజెంటు వచ్చి, నూటముప్ఫై రూపాయలు చేతికిచ్చి బాకీ తీరినట్టు లెక్క చూపించాడు.

"ఏవయ్యా, పుస్తకాలు అమ్ముడవవని అంత ఇదిగా చెబితివే," అన్నాడు నరుసు.

"అయిదు పుస్తకా లడిగినవాడిక్కూడా మూడో వంతు కమీష నిచ్చి వొదిలించుకున్నా, బాబూ. ఇందులో నేను తిన్న దేమీలేదు. ఆ మాట కొస్తే మీరు తిన్నదీ ఏమీ లేదులెండి. పన్నెండు వేలువేసి డబ్బు తగలేశారు. లేకపోతే ఒక వెయ్యి లాభం వచ్చేపనే!" అన్నాడు ఏజెంటు.

"ఇంకో రెండువేల కాపీలు తీసుకో. నువ్వమ్మగలవు నాకు తెలుసు!" అన్నాడు నరుసు లాలనగా.

"అమ్మకం కాని సరుకుంటుందా, బాబూ? సగానికి సగం కమీషనిస్తే ఇంకో రెండువేలు అమ్మకపోవు. మీ దగ్గిర నూటికి యాభై అయిదన్నా పుచ్చుకోంది. నే నవతల యాభై ఇవ్వలేను గదా?" అన్నాడు ఏజెంటు.

నరుసు కొంత ఆలోచించి, "యాభై చేసుకుని రెండు వేలు వేసుకో! రెండు వేలేమిటి? మొత్తమంతా తీసుకో. రెండు వేలు మటుకు గ్యారంటీ ఇయ్యి," అన్నాడు.

"లేదు బాబు, మీకు ఋణపడి ఉన్న కారణాన యాభై అయి దన్నాను గాని, నిజంగా ఇందులో నాకు దమ్మిడీ మిగలదు. ఆ పై అయిదూ నాకు ఖర్చులయేవే!" అన్నాడు ఏజెంటు.

ఓ గంట సేపు తర్జన భర్జన జరిగిందే తప్ప ఏజెంటు ఒక్క పిసరైనా దిగిరాలేదు. నరుసు అంగీకరించాడు.

ఆ తరవాత వ్యవహారం ఎల్లా జరిగినదీ సత్యానికి తెలియలేదు. నూటికి అరవై, డెబ్భయ్యయిదు చొప్పున కూడా కమిషనిచ్చి నరుసు ఏజెంటుచేత పుస్తకం అమ్మించాడనీ, మూడువేలు మాత్రమే అమ్ముడు పోకుండా మిగిలాయనీ సత్యానికి తెలిసింది.

ప్రెస్సుబాకీ తీరిపోయినాక నరుసు ఏజెంటు దగ్గిర అయిదారు వందలు చేసి ఉండాలని సత్యం లెక్కవేశాడు. ఆ డబ్బు ఏమైందీ అతనికి తెలీదు. తన బాంకు నిలవంతా పోయింది, భద్రాచలం దగ్గిర తెచ్చిన బాకీలో కానీ కూడా చెల్లుపడలేదు.

ఈ సంగతులు సీతారత్నంతో చెప్పుకుంటే, "మీదంతా సోద్దె వండీ! మీ పేర బాంకులో ఉంటే ఒరిగిందా ఏవిటి? మీ బావగారు మిమ్మల్ని డబ్బు కోసం వత్తిడి చేస్తున్నారు గనకనా? మా అన్నేగదా అన్నింటికీ కిందూ, మీదూ అవుతున్నాడు? పడనివ్వండి! ఇంతలో ఏం మునుగుతుంది?" అన్నది.

"మన బిజినెస్ ఇంతటితో అయిపోయి నట్టేనా?" అని అడిగాడు సత్యం నరుసును ఒకనాడు.

"ఆఁ? అదేంమాట? నా బొందిలో వూపిరుండగా నేను అపజయం ఒప్పను. ఈ బిజినెస్‌లో రహస్యం నా కర్థమయిం దిప్పుడు!" అన్నాడు నరుసు.

"ఏమిటది?" అని సత్యం ఆత్రంగా అడిగాడు.

"ఇందులో నిజంగా డబ్బు తిన్న దెవరు? నువే చెప్పు!"

"ఏమో నాకు తెలీదు."

"ప్రెస్సువాళ్లు! దాదాపు సగం కాపీల డబ్బు వాళ్ల మొహానే పోశాం!"

"పన్నెండు వేలు వెయ్యమని వాళ్ళు మనని అడిగారా?"

"అదే పొరబాటు. మన సొంత ప్రెస్సున్నట్టయితే పదిహేను వేలు అమ్మే వాళ్లం!"

"ఇప్పు డెందు కమ్మలేక పొయ్యాముా?"

"అలా అడిగితే కష్టం. ఈ వ్యాపారం వక్రంగా నడిచిందసలు. మనం మొదటనే మూడోవంతు కమిషను ఇవ్వకలిగితే మొదటి ఊపులోనే కాపీలన్నీ ఎగిరిపోయేవి. రకరకాల కమిషన్లతో మన మార్కెట్టును మనమే పాడు చేసుకున్నాం!"

"ఆ సంగతి నీకు ముందు తెలియలేదూ?"

"తెలిసి ఏం లాభం? ప్రెస్సువాడికైతే కిట్టుబాటవుతుంది. మనకు కిట్టదే! మాట వరసకా పుస్తకం మన సొంత ప్రెస్సులో వేసి ఉంటే మనం చేసిన పెట్టుబడి నాలుగైదు వేల కాపీలమీదే వచ్చేసేది. మిగిలినవి ఎప్పటి కమ్మినా మనకు బాధలేదు. ఈపాటి కింకా రెండు పుస్తకాలు అచ్చువేసి ఉండేవాళ్లం. నే చెప్పింది బోధపడింది గాదూ?"

సత్యంకి బోధపడింది.

"ప్రెస్సు పెట్టటానికి ఎంతవుతుంది?" అన్నాడు సత్యం.

నరసుకు అటువంటి ప్రశ్నలకు సమాధానా లివ్వటం చాలా సరదా. అతను సీరియస్‌గా లెక్కలన్నీ వేశాడు, ఒక రీబిల్ట్ డబుల్ క్రౌన్ మెషీన్, కేసులూ, టైపూ, మోటారూ, కట్టింగ్ మెషీనూ,

స్టేప్లింగ్ మెషీనూ, ఒక కలర్ ట్రెడిల్, ఇంకులూ, కట్టెలూ, లెడ్లూ, బ్రాస్ రూళ్లూ, క్వాడ్‌లూ, కొంచేపన్లూ, పాడూ పచ్చిబద్దలూ అంతాచేరి పాతికవేలన్నా అవుతుందని అతను లెక్క తేల్చాడు.

పాతికవేలు ఎవరిదగ్గిరుంది ? అయిదారు వేలలో అయే పద్ధతి ఉందా ?

ఉందన్నాడు నరుసు. మెషీన్ బదులు ట్రెడిల్ కొంటే సరి ! అయిదారు పుస్తకాలు వేశాక మిగిలిన వన్నీ వాటంతట అవే ఏర్పడతాయి.

సత్యానికి ఆశపుట్టింది. తన తండ్రి నడిగితే ఆయన డబ్బివ్వ వచ్చు. ఇస్తే తన పేరనే ప్రెస్సు పెట్టి నిక్కచ్చిగా తన వంతు లాభం వసూలుచేద్దా మనుకున్నాడు. తండ్రికి ఉత్తరం రాయటానికి నిశ్చ యించి తన భార్యతో చెప్పాడు కూడా.

సీతారత్నం చాలా సంతోషించింది. "ఈ పని ఇదివరకే చేసి ఉంటే ఎంత బాగుండి పోను ? ఆ ప్రెస్సువాడి కెంత డబ్బు పోశాం ! ఎంత డబ్బు ! ఎంత డబ్బు ! మీ నాన్నగారికి రేపే ఉత్తరం రాయండి !" అన్నది.

ఆ మర్నాడే సత్యానికి తండ్రి వద్దనుండి ఉత్తరం వచ్చింది.

"చాలాకాలమాయి నీనుంచి ఉత్తరము లేదు. నీవు పుస్తక ముల వ్యాపారము చేస్తున్నట్టు శేషు చెప్పినాడు. మొదటి పుస్తకము షాపులో చూచినాడట. ఇందులో చాలా లాభ ముందునని చెప్పి నాడు. ఉద్యోగము మానినందుకు నీవు వ్యాపారములో మంచి లాభ ములు తీసినట్లయిన నా కంతకంటె కావలసినది లేదు. నేనూ, మీ అమ్మా క్షేమముగా నున్నాము. సౌమిత్రిదేవినీ, దీక్షితులునూ ఆశీర్వ దించినట్లు చెప్పవలెను."

ఆ పోస్టులోనే శేషు ఉత్తరం కూడా వచ్చింది.

"సత్యం, మీ బావమరిది చాలా విచిత్రమైన వ్యక్తిలాగా ఉన్నాడు. మద్రాసులో మూడు వారాలుండి మీ ఇంటికి వెళ్ల లేదుట. నాదగ్గిర పాతిక రూపాయలకు బొమ్మ కొని డబ్బివ్వకపోగా దాన్ని ఇంకొక ఆర్టిస్టు చేత ఖరాబు చేయించి ఒక చెత్త పుస్తకం అట్టమీద వేయించాడు! ఈ పుస్తకం ప్రచురణలో నీకు కూడా భాగం ఉన్నట్టు తెలిసింది. వ్రతం చెడినా ఫలితమైనా దక్కితే సంతోషిద్దామని ఉంది. పుస్తకంమీద ఏపాటి లాభం వచ్చింది? నువ్వక్కడ కులాసాగా ఉన్నావా? ఇటు కేసి ఇప్పట్లో రావా? లలిత నీ భార్యను అడిగినట్టు చెప్పమన్నది. నేను మీ బావమరిదిని అడిగానని చెప్పు! తీరిక చూసుకుని నీ క్షేమ సమాచారాలు రాయి. సోమిదేవక్కను కూడా అడిగానని చెప్పు—శేషు."

రెండు ఉత్తరాలు రెండు విధాల సత్యాన్ని బెదరగొట్టాయి. అతను తండ్రికి అనుకున్న ప్రకారం ఉత్తరం రాయలేకపోయాడు, శేషు రాసిన ఉత్తరం గురించి నరసుతో చెప్పలేక పోయాడు.

ఆ రాత్రి భార్య, "ఏమండీ, మీ నాన్నకు ఉత్తరం రాస్తానన్నారు, రాశారా?" అని అడిగింది.

"లేదు, మరిచాను. రేపు రాస్తాను!" అన్నాడు సత్యం.

"మరిచి పోకుండా రాయండి. ఆలస్యమైన కొద్దీ మనకే నష్టం," అన్నది భార్య.

ఆమె ఈ సంగతి నరసుతో కూడా చెప్పిన ట్టున్నది, నరసు అడిగాడు.

"నువు ప్రెస్సు పెట్టదలుచుకుంటే పెట్టు. పుస్తకాలు ఎంత హీనంగా అమ్మినా ప్రెస్సుబిల్లు వస్తుందని నువ్వే చూశావుగదా! అదే లాభమనుకుంటాం! ఏమంటావు? కావలిస్తే ప్రెస్సు నీపేరే ఉంచుదాం."

సత్యం తెగించి తండ్రికి ఉత్తరం రాస్తూ, అయిదారువేలు పెట్టు బడిచేసి ప్రెస్సు పెట్టాలని తనకు ఉన్నదనీ, సొంత ప్రెస్సు లేని కారణం చేతనే పుస్తకాలు ఎంతో బాగా అమ్మినా కూడా చేతికి లాభం రాలేదనీ, ప్రెస్సు పెట్టటానికి అయే పెట్టుబడి చెయ్యటం గురించి రాయమనీ అన్నాడు.

ఈ ఉత్తరానికి సీతప్పనుంచి జవాబు రాలేదు. వారంరోజు లాగి సత్యం మళ్ళీరాశాడు. దానికి జవాబు వచ్చింది. ప్రెస్సులు ఆశే లాభసాటిగా లేవని తనతో చాలామంది అన్నారనీ, అందుచేత వేగిరం భార్యతోసహా ఇంటికి వచ్చేసి మళ్ళీ ఏదైనా ఉద్యోగం చూసుకోమనీ సీతప్ప కొడుక్కి రాశాడు.

ఆ ఉత్తరం చూసి సీతారత్నం మండి పోయింది.

"ఏం మనిషి ? కొడుకు బాగుపడతానంటే చూడలేని తండ్రి నెక్కడా చూడలేదు! మీ రసలు అక్కడికి పోనేవద్దు! మనకేం లోటు వచ్చింది ?" అన్నది. ఏంలోటు రాలేదని రుజువు చేయటానికి గాను ఆమె భర్తని గట్టిగా వాటేసుకున్నది. సత్యం జావ అయిపోయి, "అవును అంతే! మా నాన్న యిలా చేస్తాడని నేను కలలోకూడా అనుకోలేదు," అన్నాడు.

మిగిలిన మనోవ్యథలలో సత్యం రెండు విషయాలు మర చాడు—తాను భద్రాచలం దగ్గిర తెచ్చిన అప్పు సంగతీ, పుస్తకం మీద వచ్చిన డబ్బు తనకు ఏమీ అందకుండా నరుసు కైంకర్యం చేసిన సంగతీనూ! అతను నరుసుతో తండ్రి ఇలా రాశాడని చెప్పాడు.

"ఇది ఉత్తరాల ద్వారా అయేది కాదు. నువు వెళ్ళి రావటం మంచిది," అని నరుసు సలహా ఇచ్చాడు.

భార్య నడిగితే తండ్రి మొహం చూడవద్దంటుంది. బావమరిది చూడబోతే తండ్రిని చూస్తేగాని పని కాదంటాడు. ఎటూ తేల్చుకో

లేక సత్యం అక్కగారిని సలహా అడిగాడు. ఆ సందర్భంలో అతను తన అక్క మొగుడి దగ్గిర డబ్బు అప్పు తీసిన సంగతీ, తన బాంకు నిలవ ఖర్చు చేసిన సంగతీ చెప్పాడు.

"మోడల్ హత్య" చరిత్ర యావత్తూ విన్నమీదట, "నువు ఏ మొహం పెట్టుకుని నాన్నను డబ్బు అడుగుతావురా? బాకీలు తీరాక డబ్బు వచ్చిందని నువే అంటివి! వాళ్ళేమో అందులో నీకు కానీ యివ్వకపోయిరి! నువు ఖర్చు చేసినది కానీ తిరిగి రాకపోయె! మీ బావగారి బాకీలో కోలీ చెల్లుపడకపోయె! పరువున్నవాళ్ళు చేసే పనేనా? అసలు పరువే ఉంటే నీ పెళ్ళికి అత్తగారి లాంఛనాలూ, ఆడబిడ్డ లాంఛనాలు లేకుండా చేస్తారా? నువు మాట్లాడక ఊరుకో!" అన్నది సోమిదేవమ్మ.

సత్యం ఆమెతో పూర్తిగా ఏకీభవించాడు, కాని ఆ సాయంకాలం నరుసు మద్రాసుకి టిక్కెట్టు కొనుక్కొచ్చి చేతి కిచ్చి, "యివాళ రాత్రి మెయిలులో బయలుదేరుతున్నావు!" అంటే, సత్యం సరేనని ప్రయాణం కట్టాడు.

"పని సాధించుకుని మరీ రావాలి!" అని హెచ్చరించింది సీతారత్నం, ఆ కిందటి రాత్రి తండ్రి మొహం చూడవద్దన్న మనిషే!

పై ఖర్చులకు అయిదు రూపాయలు చేతిలో పెట్టుకుని టిక్కెట్టు తీసుకుని సత్యం మద్రాసు వెళ్ళాడు.

అతన్ని చూసి తల్లిదండ్రులు చాలా సంతోషించారు.

"అక్కడి నీళ్ళు పడలేదు గావునురా! అయ్యో, పిల్ల డెంత చిక్కి ఏలా నల్లబడిపోయాడో!" అన్నది రావమ్మ.

అందరి క్షేమ సమాచారాలూ, సోమిదేవిగారింటి కబుర్లూ, "చిత్తుగాడి" ముద్దులూ ముచ్చట్లూ అయిపోయాక, తండ్రి కొడుకు

లిద్దరూ కూచున్నారు. ప్రెస్సు కయే ఖర్చూ, దానిమీద నెల కొక ఆరు ఫారాల పుస్తకం ఎనిమిదివేల కాపీలు వేస్తే వచ్చే రాబడీ వగైరాలన్నీ నరుసు కాగితంమీద రాసిచ్చాడు.

కాని సీతప్ప వాటిని గురించి వినిపించుకోనే లేదసలు.

"ఒరే, నువు తొందరపడకు! నే చెబుతాగా? ఈ ప్రెస్సు పెట్టి ఏవరూ బాగుపడలేదు. నువు హాయిగా ఎప్పటిలాగే ఉద్యోగం చేసుకో! లేదూ, అత్తవారింట కూచుని మనుగుడుపులు కుడిచినా నీ కొచ్చిన నష్ట మేమీ లేదు. ప్రెస్సులో పాడో, ఆ శ్రమంతా వాళ్ళనే పడనీ, నీకు పెట్టుబడులు దేనికి. వాటాలు దేనికి? కొండంత మావగా రున్నాడు, ఏం కావాలంటే అదల్లా ఇస్తాడు. ఏవంటావు? మహా విష్ణువు వెళ్ళి పాల సముద్రంలో ఎందుకు మకాం పెట్టాడూ అంటే మావగారిల్లు సుఖం గనకా అన్నారు! నువ్వూ ఆపనే చెయ్యి. మరేదీ పట్టించుకోకు!" అన్నాడు సీతప్ప.

తండ్రి నోటమ్మట ఏ మాట వచ్చినా సత్యానికి పరమసత్యంగా తోచటం ఇది కొత్త కాదు. అందరు చెప్పిన సలహాకన్నా ఈ సలహా బాగుందనుకున్నాడు. భార్యను విడచి ఒంటరిగా పడుకోవటం అల వాటు తప్పటంచేతనో ఏమో అతని కారాత్రి నిద్ర పట్టలేదు. వెంటనే తిరిగిపోతే బాగుండదని అతను మర్నాడు సాయంత్రందాకా మద్రాసులోనే ఉండి, ఒకసారి మూర్తిగా రింటికి వెళ్లి శేషునూ, లలితనూ చూసి పలకరించి, మర్నాడు సాయంకాలం మెయి లెక్కాడు.

తిరుగు చార్జీలు సీతప్ప సంతోషంగా ఇచ్చుకున్నాడు కొడుక్కి.

పది

"వెళ్ళిన పని ఏం చేసుకొచ్చావు?" అని సత్యాన్ని నరుసు అడిగాడు.

సాధారణంగా ఊళ్ళో ఉండని సీతాపతిగారు కూడా ఊళ్ళోనూ, ఇంటోనూ ఉన్నాడు.

"ఏం పనీ? ఏదైనా పనిమీద వెళ్ళి వస్తున్నాడా ఏం?" అని సీతాపతిగా రడిగాడు.

"అతనికి ప్రెస్సు పెట్టాలనుందట. పెట్టుబడి పుట్టించుకురావటానికి వెళ్ళాడు," అన్నాడు నరుసు తండ్రితో.

"ప్రెస్సేగదా? పెట్టేస్తే సరి! ఓ యాభై వేలుంటే చాలదూ?" అన్నాడు సీతాపతి, అదొక మొత్తమే కానట్టు.

"యాభై వేలు కాదు గదా, అయిదు వేలు పుట్టలేదు!" అన్నాడు సత్యం.

మామగారుండటం సత్యానికి మేలయింది. లేకపోతే నరుసు ప్రశ్నలు వేసి చంపేసేవాడు.

"అయిదువేల భాగ్యానికే పట్నం వెళ్ళొచ్చావా? నీకెందుకుండు, నీ క్కావలసిన డబ్బు నే పుట్టిస్తాను," అన్నాడు సీతాపతి.

సత్యం లోపలికి వెళ్ళాడు.

"వెళ్ళిన పని ఏవయింది?" అని సీతారత్నం అడిగింది.

"ఏవీ కాలేదు. నాన్న దగ్గిర డబ్బు లేదుట. వచ్చినప్పుడు చూచుకోవచ్చునన్నాడు," అన్నాడు సత్యం.

"నేను వెళ్ళొద్దు అని చెప్పానా? మీ నాన్నగారు పిసినారి. ఆయన దగ్గిర డబ్బుండే లేదనేసుంటారు!" అన్నది సీతారత్నం, మద్రాసులో తండ్రి కొడుకుల మధ్య జరిగిన సంభాషణల్లా విన్న దానిలాగా.

"మీ నాన్నగారు డబ్బు పుట్టిస్తామన్నారే?" అన్నాడు సత్యం.

"ఆ, కబుర్లు చెప్పటం కాదు! ఆయన మాట ఒక్కటీ నమ్మ టానికి లేదు. ఇప్పుడు నరుసన్నయ్యకి సంబంధం వొకటి పట్టు కొచ్చారు. వాళ్ళు లక్షాధికార్లుట, పిల్ల రంభలాగుంటుందిట. ఆ పిల్లను వాళ్ళు నరుసుకు తప్ప ఇంకెవ్వరికీ ఇవ్వగూడదని పట్టుబట్టారుట! అదీ విషయం!" అన్నది సీతారత్నం వేళాకోళంగా.

సత్యం తన విషయమే ఆలోచిస్తూ, "ఇంతకీ నే చేసేదేమీ లేదని తేలిపోయింది. మనం పట్నం పోగూడదూ? హాయిగా ఉంటుంది. మళ్ళీ ఉద్యోగం ఏదన్నా సంపాయిస్తాను," అన్నాడు.

"నేనా పట్నం చచ్చినా రాను! ఉద్యోగాలు కావాలంటే ఇక్కడా చెయ్యొచ్చు. కాకపోయినా ఓవంక అన్న పెళ్ళనుకుం టూంటే మనం కచ్చగా పట్నం వెళ్ళట మేమిటీ? చాల్లెండి, ఎవ రేనా నవ్విపోగల్రు!" అన్నది సీతారత్నం, అంతకు ముందే ఆ పెళ్లి గురించి వేళాకోళంగా మాట్లాడిన సంగతి మరచిపోయి.

ఇంతకీ సీతాపతి తెచ్చిన సంబంధం ఉత్తుత్తి సంబంధం కాదు. సత్యం తిరిగి వచ్చిన రెండు రోజు లవతల నరుసూ, సీతారత్నమూ, సీతాపతీ కలిసి పెళ్ళి చూపులకి బెజవాడ బయలుదేరారు. వాళ్లు మర్నాడు తిరిగి వచ్చి పెళ్ళి కూతురు నిజంగా చాలా బాగుంటుందని చెప్పారు.

అంతకంటే గొప్ప చిత్ర మేమిటంటే వాళ్లు నరుసుకి అయిదు వేలు కట్నం ఇస్తామన్నారుట! కట్నాలు ఇచ్చుగోడాలూ, పుచ్చు

గోడాలూ ఇంటావంటా లేని సీతాపతిగారే ఎలా ఒప్పారో సత్యానికి అర్థం కాలేదు.

"బాగుందే? వాళ్ళు అల్లుడికిచ్చుకుంటాం మొర్రో అంటూంటే వద్దనడ మెలాగ?" అన్నది సీతారత్నం.

"ఆ మాట అనుకున్నవాళ్ళు, కావాలిమొర్రో అనేవాళ్ళకూ కూడా ఇవ్వవలసింది. మన పెళ్ళప్పుడు మా అమ్మకీ, అక్కకీ వేడుకకయినా ఏదీ ఇచ్చారు కారు," అన్నాడు సత్యం దెప్పుతూ.

"ఒక రివ్వలేదని ఏడవటం చాలా అసమర్థత సుమండీ! మీ అక్కగారు గాని, అమ్మగారు గాని మీరన్న మాట అనేలేదు—మీరే అంటున్నారు!"

తన పెళ్ళిలో తన తరుపు ఆడవాళ్లకి లాంఛనాలు జరక్కపోవటంకంటె కూడా తన భార్య ఈ మాట అన్నందుకు సత్యం ఎక్కువ నొచ్చుకున్నాడు. తన భార్య తన తల్లిని "మీ అమ్మ" అంటుంది గాని "అత్తగారు" అనదెంచేతా? సోమిదేవక్కను "వదినె" అనదేం? తన తల్లి దండ్రుల మధ్య అభిప్రాయ భేదమన్నది సత్యం ఎన్నడూ చూడ లేదు. వారి ఏకాభిప్రాయం అతనికి సహజంగా కనిపించింది. తన పురాకృత పాపం వల్ల తన భార్యకూ తనకూ ఇలాటి అభిప్రాయ భేదాలు వచ్చాయని అతను అనుకున్నాడు.

ఆలోచించిన కొద్దీ, పెళ్ళి అయింది లగాయతు తన జీవితం గాడి తప్పిందని సత్యానికి తోచింది; తనకు కలిగిన మానసిక బాధలకూ, అన్యాయాలకూ కారణం తన తండ్రి తన పక్కన లేక పోవటమే ననుకున్నాడు. అతనికి తండ్రి కోసం తీరని బెంగ పట్టుకున్నది. ఇటు భార్యవేపు ప్రాణం లాగుతూండ బట్టి సరిపోయింది గాని లేకపోతే ఎవరికీ చెప్పకుండా ఇంటికి రైలెక్కవలిసిన వాడే.

నరుసు పెళ్ళి ఆశ్వీజమాసంలో జరిగింది. పెళ్ళికి సోమిదేవమ్మ వచ్చితీరాలని సీతారత్నం పట్టుబట్టింది. సీతప్పకూ ఆహ్వానం పంపారు, కాని వాళ్లు రాలేదు.

ఆడ పెళ్ళివారు చాలా భాగ్యవంతులు. వాళ్ల వైభవముందు సీతాపతిగారిది ఏమీ ఎక్కరాలేదు. ఒక్క పెళ్ళికూతురేకాదు, వాళ్ల బలగంలో మగవాళ్ళూ, ఆడవాళ్ళూ కూడా చాలా అందంగా కని పించారు సత్యానికి. కాని అతనికి వాళ్ల అందచందాలేవీ పట్టలేదు. అతని చిన్న తోడల్లుడు సీతారత్నంతో ఆడే సరసాలు సత్యానికి చాలా బాధ కలిగించాయి. ఆ బావగారు పలకరించినప్పుడల్లా సీతారత్నం ముసిముసి నవ్వులు నవ్వటం అతను కొంచెంకూడా భరించలేక పోయాడు. అసూయతో అతనికి మతిపోయినట్టయింది.

ముహూర్తం కాగానే సత్యం ఎవరితోనూ మాట్లాడక విడిదికి వెళ్ళాడు, పెట్టెలున్న గదితాళంచెవి అతని దగ్గిరే ఉంది. గదిలోచేరి గడియపెట్టి పెట్టెలమధ్య చాపమీద పడుకుని ప్రపంచాన్ని ద్వేషించ సాగాడు.

“తలుపు, తలుపు!”

అతను ఉలిక్కిపడి లేచి వెళ్ళి గడియ తీశాడు. అతని చిన్న వదినెగారు లోపలకి వచ్చింది.

“ఒక్కరూ పడుకున్నారా?” అన్నదామె, తన మెడలో ఏదో తడువుకుంటూ. ఆమె పవిట కొంచెంగా జారింది. అందుచేత సత్యం తల పక్కకి తిప్పుకున్నాడు.

“దీన్నోరు బడ! గొలుసులో చిక్కుకు పోయింది!” అని ఆవిడ దేన్నో తిట్టటం విని సత్యం తలఎత్తి చూశాడు. పవిట ఇంకొంచెం జారి ఉన్నది.

“పవిటది?”

"పెట్టె బీగం. పోతుందని గొలుసులో కట్టు కున్నాను. చిక్కుకు పోయింది," అంటూ ఆవిడ తాళం చెవి తాటిని పళ్ళతో కొరకటానికి యత్నించింది. కాని అది నోటిదాకా రాలేదు. "కాస్త సాయం చెయ్యగూడదూ—అలా నిలబడి వింత చూడక పోతేనూ?" అన్నది.

అదురుతున్న గుండెతో సత్యం లేచి ఆమెను సమీపించి ఏ తేలునో అందుకున్నట్టుగా తాళంచెవిని అందుకున్నాడు. గొలుసు చాలా పొట్టిది, వదినెగారి వొళ్ళు తగలకుండా తాళంచెవి దారం ముడి ఊడదీయటం సాధ్యంకాదు.

"దారం తెంపేస్తే? దారమేగా?" అన్నాడు సత్యం, ఇద్దరి ప్రతిష్ఠకూ భంగంరాని మార్గం సూచిస్తూ.

"ఇంకా నయం! గొలుసు తెగిపోగల్దు! పెట్టెలో పనుంది, వేగిరం ముడి విప్పుదురూ!" అని ఆవిడ తొందర చేసింది.

భయపడ్డంతా అయింది. సత్యానికి ఆవిడ రొమ్ము తగలనే తగిలింది, కాని ముడిమాత్రం చలించలేదు.

"నోటితో కొరికెయ్యండి!"

విధిలేక అతను తలవంచి తాళం చెవికి కట్టిన దారాన్ని పళ్లతో అందుకున్నాడు.

"ఏవిటి చేస్తున్నారు?" అన్నది ఆవిడ కొంటెగా. ఆవిడ తన తలని వాసన చూసినట్టు కూడా అతనికి అనుమానం వేసింది. కాని తానే పొరబడ్డానను కున్నాడు.

"ఇదుగో!" అంటూ అతను తాళం చెవి తీసి ఆమె కిచ్చాడు.

"బతికించారు!" అని ఆవిడ పెట్టె తెరిచి ఏవో చీరెలు నాలు గైదు పైకి తీసింది, మళ్ళీ పెట్టె మూసింది, "కాస్త బయటికి వెళ తారా? నేను చీరె మార్చుకుంటాను," అన్నది.

సత్యం గది బయటికి వచ్చాడు.

అతనికి పెద్ద అనుమానం వచ్చింది. గొలుసులో తాళం చెవి చిక్కుకు పోతే గొలుసు ఊడదీసి తీసుకోరూ ?

"ఆవిడకి తట్టి ఉండదు!" అనుకున్నాడు సత్యం మంచిగా.

"ఇక రావచ్చు!" అన్నదావిడ లోపలినుంచి.

కాని అతను లోపలికి వెళ్లేసరికి ఇంకా చీరె సింగారం పూర్తి కాలేదు.

తన భార్యకన్న ఈవిడ నాజూగ్గా ఉంటుంది. కాని పరస్త్రీని గురించి అలా అనుకోరాదు, అనుకున్నాడు సత్యం.

"ఇంక వెడదామా ?" అన్నది.

"నేనూకూడా ఎందుకూ ?"

"ఎందుకేవిటి ? భోజనాలకి!" ఆవిడ చీరెలను ఒక సంచీలో పెట్టి, "కాస్త పట్టుకుంటా రేవిటి ? తప్పులేదు. అందులో అమ్మ చీరా, అక్కచీరతో బాటు మీ ఆవిడ చీర కూడా ఉంది," అన్నది.

గదికి తాళం పెట్టి బయలుదేరాక, తానేవీ కొంటె పని చెయ్యనందుకు సత్యం తననుతాను అభినందించు కున్నాడు. తన వదినెగారికి తన మీద గౌరవం హెచ్చి ఉంటుందనుకున్నాడు.

పెళ్లికూతురు విశాలాక్షి కొక అన్న ఉన్నాడు. అతను సత్యంకన్న ఆటే పెద్దవాడుకాడు. కాని అతన్ని చూస్తే ఏదో గౌరవమూ, గొప్పవాడన్న భావమూ కలిగాయి. అతని పేరు గోపాల కృష్ణయ్య. మనిషి తెల్లగా ఉంటాడు, బంగారు చట్రం కళ్లజోడు పెడతాడు, తెల్ల సిల్కు లాల్చీలూ, మల్లు పంచెలూ ధరిస్తాడు—మల్లె పువ్వులా ఉంటాడు. ఎమ్మే పాసయాట్ట.

భోజనాల అనంతరం అతను సత్యం దగ్గిరికి వచ్చి, "నన్ను గోపాలకృష్ణయ్యంటారండీ. నేను పెళ్లికూతురి అన్నను. లక్ష్మణ

మూర్తి మీకు బంధువేనని తెలిసింది. అతను నాకు కాలేజీలో స్నేహితుడు," అన్నాడు యెంతో మృదువుగా మాట్లాడుతూ.

"అలాగండి? మూర్తి తోడల్లుడు నాకు సయానా పెత్తండ్రి కొడుకు. వాళ్ళిద్దరూ పెత్తల్లి బిడ్డలు. అంతా బీరకాయ పీచులెండి మరి! ఎక్కడ ఏ కొత్తమనిషిని కలుసుకోండి, కాస్త ఆరా తీసేసరికి అతను ఏదోలా మనకు సన్నిహితుడే అయి కూచుంటాడు!" అంటూ సత్యం కాస్త తన తండ్రి ధోరణిలో పడ్డాడు.

"మీరూ మీ బావమరిదీ కొత్త పుస్తకాలు ప్రచురణ చేశారని విన్నాను. లాభించిందా?" అన్నాడు గోపాలకృష్ణయ్య.

"అది జరగవలిసిన తీరుగా జరగలేదు లెండి. చాలా డబ్బు వచ్చింది. అంతా ప్రెస్సు యెదాన పోశాం. అదే సొంత ప్రెస్సులో అచ్చేసి ఉంటే ఏవి లాభాలు తీసినా తీసి ఉందుం!"

"మీరు వేసిన పుస్తకంలాటిది వెయ్యటానికి ఏపాటి పెట్టుబడి అవసరం ఉంటుందంటారు?"

"ఏపాటి కాకేం? పాతిక వేలన్నా లేందే."

"పాతికవేలే గదా! ఇంకా చాలా ఎక్కువేమోనని భయపడాను."

మధ్యని ఆ పెద్దమనిషి ఎందుకు భయపడాలో సత్యానికి అర్థం కాలేదు. ఆ మాటకొస్తే సత్యానికి ఐదువే లంటేనే భయంవేసింది.

ఇంకా మాట్లాడితే ఏయే విషయాలు వచ్చేవోగాని, అతన్ని వాళ్ల వాళ్ళెవరో పిలిచారు.

నరుసు పెళ్లి అయిపోయిన కొద్ది కాలానికి సత్యానికి తన భార్య చెప్పగా తెలిసింది—గోపాలకృష్ణయ్య నలభై వేలు పెట్టి బెజవాడలో ప్రెస్సు పెడుతున్నాట్ట, నరుసు శరపరంపరగా "డిటెక్టివులు" రాసి పదేసివేలూ, ఇరవయ్యేసి వేలూ అచ్చేస్తాట్ట. నరుసు

రాసే పుస్తకాలకు బిల్లు లేదు. పుస్తకాలమ్మగా వచ్చే డబ్బు బావమరుదు లిద్దరికీ—అంటే గోపాలకృష్ణయ్యకూ, నరుసుకూ— చెరిసగం.

"చాలా బాగుంది! ఇంతకాలానికి మేం అనుకున్నట్టు అంతా అమరింది!" అన్నాడు సత్యం, అమాయికంగా తననుకూడా చేర్చుకుంటూ.

"ఇహ బోలెడంత డబ్బు!" అన్నది సీతారత్నం.

"కాదామరి?" అన్నాడు సత్యం.

అతనికీ భార్యకూ ఏకాభిప్రాయం కలగటాని కదే మొదలు. తన భార్య నోట వచ్చేది ప్రతీదీ అతనికి పచ్చి నిజంగా కనబడసాగింది.

ఇప్పుడు నరుసుకూడా పెద్ద వ్యాపారస్తుడుగా అతనికి తోచింది. కొత్త ప్రెస్సు పెట్టటమేమిటి, నరుసు కొత్తనవల పన్నెండు వేలు వెయ్యటమేమిటి, ఇరవై ఆరు రోజుల్లో కాపీ లన్నీ ఎగిరి చక్కాపోవట మేమిటి - అన్నీ చూస్తుండగానే జరిగాయి.

నిజానికి వేసిన కాపీలు ఆరువేలే. నరుసు పన్నెండు వేలు వెయ్యమంటే గోపాలకృష్ణయ్య ఆరే వేశాడు. తరవాత ఈ సంగతి నరుసుకు తెలిసింది. అందరికి ముందుగానే పన్నెండువేలని చెప్పి ఉండటంమూలానా, ఎన్ని వేలు వేసినా ఇతరులకు ఒకటే గనుకా, నరుసు ఆ సంఖ్యను మార్చలేదు.

ఒకసారి పన్నెండు వేలన్నాక రెండో పుస్తకానిక్కూడా అంతే చెప్పవలసి వచ్చింది—లేకపోతే అమ్మకాలు పడిపోతున్నాయనుకోగల్రు!

తమ వ్యాపారానికి సంబంధించినంత వరకు గోపాలకృష్ణయ్య ప్రవర్తన తనపట్ల అంత మర్యాదగా కనుపించలేదు నరుసుకు. నరుసు

పుస్తకాలను గురించి ఎన్నో సూచనలు చేసేవాడు. గోపాలకృష్ణయ్య అన్నిటినీ శ్రద్ధగా విని తను చేయదలచుకొన్నట్టే చేసేవాడు.

"ఏవిటి వీడి వెధవముండా బెట్టు? ఇలా కాదు, ఇలా చేస్తాను, అని అనగూడదూ?" అనుకునేవాడు నరుసు.

కాని డబ్బు విషయంలో అతని ప్రవర్తనని వేలు మడిచి చూపటానికి లేదు. పుస్తకం అమ్మకం పూర్తి కాగానే స్టేటుమెంట్ తైపు చేయించి సంతకం పెట్టి ఒక కాపీ నరుసుకు పంపేవాడు. మిగిలిన ఖర్చులు పోగా వచ్చిన లాభంలో సగం మొత్తానికి చెక్కు ఆ స్టేట్‌మెంటుతోనే వచ్చేసేది. ప్రెస్ నిర్వహణలో అతని తెలివి తేటలను గురించి నరుసుకు తెలీదుగాని, పుస్తకాల అమ్మకం విషయంలో మటుకు చాలా గట్టివాడు.

రెండు నెల్ల లోపల నరుసు వంతు దాదాపు వెయ్యి రూపాయలు వచ్చింది.

"చూశావా? ఇప్పుడు బండి సరిగ్గా పట్టాలమీద వెడుతోంది!" అన్నాడు సత్యం, తృప్తితో.

నరుసు ఆనందానికి మేరలేదు. అతను లేత లేత సొరకాయలు విశృంఖలంగా కోసి పారేస్తున్నాడు. "అమ్మో, ఇలాటివాడితో సమభాగస్తుణ్ణవుదా మనుకుంటినే! ఏవిటి నా సాహసం!" అన్న మనస్తత్వం సత్యానికి పట్టుకున్నది. నరుసు ఏమన్నా సరే, "అందుకు సందేహమేవిటి?" అని, వెనకటి కథలో రామచిలుకలాగే పలకటం నేర్చుకున్నాడు.

అత్తవారింట సత్యం స్థాయి బాగా పడిపోయింది. నరుసు భార్య కాపరాని కొచ్చిన దగ్గిర్నుంచీ అతని కా పడకగది పోయింది. ఇంటి బయట ఓ చిన్న పాక వేశారు. సత్యం అస్తమానం అందులోనే ఉంటాడు. అతనికి పడకకూడా అక్కడే. అతనికి వేరే పనీ,

పాటూ ఏవీ లేదు గనుక, బజారు వెళ్ళి రావటం, చాకలి పద్దులు వేయటం మొదలైన చిల్లర పనులు చూస్తూ బావమరిదికి అండగా దండగా ఉంటాడు.

ఇప్పుడు నరుసు తన నవలలు తాను రాయడు. అతను చెబుతుంటే సత్యం రాస్తాడు.

మధ్య మధ్య నరుసు, "ఎలాఉంది?" అంటాడు.

"ఓ బ్రహ్మాండంగా ఉంది. చచ్చిగిపెట్టినా హంతుకుడు ఎవడయిందీ తెలీటం లేదు!"

"హంతకుడనే ఎందు కనుకోవాలీ? హంతకురాలెందుక్కా కూడదూ?"

"అవును స్మీ! భలే పేచీ వేశావే!"

నరుసు సత్యం అమాయకత్వానికి విరగబడినవ్వి, "ఆడదే హత్యచేసిందని నే ననటం లేదు. ఆడవాళ్ళెందుకు హత్య చెయ్యగూడదూ అన్నాను! అంతే...రాయి! ఆఖరువాక్యం మళ్ళా చదువూ?"

నవల నడిచిపోతుంది.

సత్యం ఇప్పుడు బౌద్ధ సన్యాసి. సొంత డబ్బు లేదు, సొంత వస్తువులు లేవు, సొంతం అంటూ ఏఒకటీలేదు. ఏ దన్నా కావలిస్తే బావమరిది నడుగుతాడు. లేకపోతే భార్య నడుగుతాడు. ఎవరన్నా విసుక్కుంటే ఏవీ అనుకోడు. పెట్టి పోషించే వాళ్ళాపాటి విసుక్కోగూడదా ఏవిటి?

ఉన్నట్టుండి, తలవని తలంపుగా సీతప్ప దిగాడు. "అబ్బి ఏలా ఉన్నాడో, అమ్మి ఎలాఉన్నదో చూసి వద్దురూ! నాకేవీ తోచకుండా ఉందీ!" అని ఆవిడ భర్తను వేధించింది.

సీతప్ప వచ్చాడు, చూశాడు, వెళ్ళాడు.

"వాడికేవిటే, మహారాజు లాగున్నాడు! కాలుతీసి కాలు పెట్టక్కర్లేదుగదా! సమస్తమూ జరిగిపోతోంది. వాళ్ళ భావమరిదున్నాడే ప్రతీదీ మనవాడితో చెప్పిగాని చెయ్యడు. ఎంత మర్యాదా! ఏవిటి సంగతీ! వాడిజాతకం ఎంతమంది కొస్తుందంటావ్! పది వేలల్లో ఒకడికి రాదు!" అన్నాడు సీతప్ప భార్యతో.

"కోడలేవైనా—"

"తొందరపడుకు మరీ! అన్నీ అవుతాయి! ఓర్పు! అంతే! చూస్తూండు! అంతా సవ్యంగా జరిగి పోతుంది," అన్నాడు సీతప్ప, రామకోటి తీసుకుంటూ.



— సమాప్తం —



మనసు ఫౌండేషన్ పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	TPLA123B160
పుస్తకం పేరు	బెదిరిన మనుషులు
తారీఖు	29/10/24
ముందు అట్ట	NO
వెనుక అట్ట	NO
మొత్తం పేజీలు	143
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	Ashwini
పేజీలు విడదీసినది	Thasin
స్కాన్ చేసినది	Pravalika
పరీక్ష చేసినది	THASIN
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
పరిస్థితి	good.